నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

సోమవారం MONDAY 22.7.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 | సంచిక (Issue): 47 | వెల (Price) రూ.6.50

పాడ్యమి


సోమవారం, సూర్యోదయం: 5-52, సూర్యాస్తమయం: 6-53. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం గ్రీష్మ ఋతువు ఆషాఢ మాసం కృష్ణ పక్షం తిథి: పాడ్యమి పగలు 1-12 వరకు. నక్షత్రం: శ్రవణం రాత్రి 10-21 వరకు. వర్జ్యం: రాత్రి 2-01 నుండి రాత్రి 3-29 వరకు. రాహుకాలం: ఉదయం 7-30 నుండి ఉదయం 9-07 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-48 నుండి పగలు 1-48 వరకు, పునః దుర్ముహూర్తం: పగలు 3-24 నుండి సాయంత్రం 4-15 వరకు. అమృతకాలం: పగలు 12-46 నుండి పగలు 2-14 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

బైడెన్!

అమెరికా అధ్యక్ష రేసు నుంచి తప్పుకున్న జో



డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థిగా కమలాహారిస్ పేరు ప్రతిపాదన

అధ్యక్ష ఎన్నికల ముంగిట అనూహ్య పరిణామం > 7



ములుగు జిల్లా కేంద్రం సమీపంలోని బండారుపల్లి వద్ద ఆదివారం నాడు ర్యాకలవాగులో వరద ప్రవాహ ఉధృతికి కొట్టుకుపోయిన రహదారి

'ముసురు'కున్న వాన

3 రోజులు భారీ వర్షాలు

- 24 జిల్లాలకు యెల్లో అలర్ట్
- వేంపల్లిలో 18 సెం.మీ వాన
- రాష్ట్రవ్యాప్తంగా కుండపోత వాన
- పొంగుతున్న వాగులు, చెరువులు
- తెగిన రోడ్లు.. నిలిచిన రాకపోకలు
- గోదావరి, ప్రాణహితల్లో వరద ఉధృతి
- వర్షాలకు ఇద్దరి మృతి.. ఒకరి గల్లంతు

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. కుండపోత వానలకు తోడు ఎగువనుంచి వస్తున్న వరద కారణంగా వాగులు, చెరువులు పొంగిపొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. భూపాలపల్లి-పెద్దపల్లి, ములుగు- ఛత్తీస్‌గఢ్ సహా పలుమార్గాల్లో రాకపోకలు నిలిచిపోయాయి. వరదనీటి తీవ్రతకు కొన్ని చోట్ల రహదారులు కొట్టుకుపోయాయి. మరోవైపు కడెం వాగు నుంచి నీటిని వదలడంతో గోదావరి వరద ప్రవాహ ఉధృతి మరింత పెరిగింది. ప్రాణహిత లోనూ వరద పోటెత్తుతున్నది. ఎడతెగని వాన కారణంగా సింగరేణిలోని 20 ఓపెన్‌కాస్ట్ గనుల్లో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. > 5



విరిగిపడిన కొండచరియలు

గౌరీకుండ్-కేదార్‌నాథ్ మార్గంలో ప్రమాదం > 7


ముగ్గురు యాత్రికుల మృతి.. 8 మందికి గాయాలు

వర్షాలతో జాగ్రత్త.. ఉత్తరాఖండ్ సర్కార్ హెచ్చరిక

నూలుపోగే ఉరితాడు!

రాష్ట్రంలో నేతన్నల మరణ మృదంగం | **7 నెలల్లో 12 మంది ఆత్మహత్య**

- చితికిన చేనేతరంగం.. కార్మికుల హాహాకారం
- కేసీఆర్ పాలనలో నేతన్నకు పథకాల సాంత్వన
- కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆ స్కీములన్నీ రద్దు
- వర్క్ ఆర్డర్లు లేక మూతపడిన పరిశ్రమలు
- బతుకమ్మ చీరలపై ఇంతవరకు ఊసే లేదు
- పట్టని కార్మికుల గోస.. పైగా అవహేళనలు
- మూలనపడిన సాంచాలు తుక్కుగా అమ్మకం
- పదేండ్ల కిందటి చేనేత దుస్థితి పునరావృతం



బీఆర్‌ఎస్ హయాంలో..

- నేతన్నలకు వర్క్ ఆర్డర్లు ఇచ్చింది
- మరమగ్గాలు ఆధునీకరించింది
- నూలు, రంగులకు సబ్సిడీ ఇచ్చింది
- పాత రుణాలను మాఫీ చేసింది
- కొత్తగా పావలావడ్డీ రుణాలిచ్చింది
- సబ్సిడీపై విద్యుత్తు అందించింది
- వర్కర్-టు-ఓనర్ పథకం తెచ్చింది

ఇలా చేనేత రంగానికి ఇచ్చిన ప్రోత్సాహకాలతో పదేండ్లలో ఆత్మహత్యలకు అడ్డుకట్ట పడింది.

కాంగ్రెస్ పాలనలో..

- గత సంక్షేమ పథకాలను ఆపేసింది
- ప్రభుత్వ వర్క్ ఆర్డర్లను నిలిపేసింది
- రూ.2కే ఇచ్చిన యూనిట్ కరెంటును రూ.8.50కు పెంచింది
- ఆటకెక్కిన వర్కర్-టు-ఓనర్ పథకం

ఫలితంగా పనుల్లేక నేతన్నలు అప్పులపాలయ్యారు. కుటుంబ పోషణ భారమై ఏడు నెలల్లోనే 12 మంది తనువు చాలించారు.

హైదరాబాద్, జూలై 21 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చీరాగానే వర్క్ ఆర్డర్లు నిలిపివేయడం, చేనేత కార్మికులకు ఎలాంటి ప్రోత్సాహం అందించకపోవడంతో వస్త్ర పరిశ్రమ తీవ్ర సంక్షోభంలో పడింది. మరమగ్గాలు నడుపుతూ కుటుంబాన్ని పోషించుకునేవారు చేతిలో పనుల్లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడాల్సి వస్తున్నది. గత ప్రభుత్వ సంక్షేమ పథకాలను అటకెక్కించడంతో చేనేతరంగం చితికిపోయింది. రాష్ట్ర వస్త్ర శాఖ కదలిక కావడంతో సాంచాలను తుక్కుకింద అమ్మకోవాల్సిన దుస్థితి నెలకొన్నది. ఇటు పనుల్లేక.. అటు కుటుంబాలను పోషించలేక.. మరోవైపు అప్పులు తీర్చే దారిలేక ఏడు నెలల్లోనే 12మంది నేతన్నలు ఆత్మహత్య చేసుకోవడం పరిస్థితి తీవ్రతను కండ్లకు కడుతున్నది. చేనేత రంగంలో మళ్లీ పదేండ్ల నాటి దారుణ పరిస్థితులు వచ్చాయని కార్మికుల్లో ఆవేదన వ్యక్తమవుతున్నది.

నిలిచిపోయిన బతుకమ్మ చీరల ఆర్డర్లు

బీఆర్‌ఎస్ ప్రభుత్వం 2017 నుంచి 2023 వరకు ఏడేండ్లపాటు నిరంతరాయంగా బతుకమ్మ చీరల పంపిణీ పథకాన్ని అమలుచేసింది. దసరాపండుగ > 10వ పేజీలో



80 వేల కోట్లతోనే కాళేశ్వరం సాకారం

మూసీ సుందరీకరణకు 1.5 లక్షల కోట్లా?

- ప్రాజెక్టుపై అంత మమకారం ఎందుకో?
- మూడింతలు పెరిగిన ప్రాజెక్టు అంచనాలు కాంగ్రెస్ ప్రభుత్వ ధన దాహానికి సాక్ష్యాలు
- తెరవెనుక బాగోతం ప్రజలు గమనిస్తున్నరు

బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

> మూసీ ప్రాజెక్టుపై ప్రభుత్వానికి ఎందుకింత మక్కువ? దక్షిణాదిలో ఉన్న పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పక్కనపెట్టి, మూసీ సుందరీకరణపైనే ఎందుకు ఎక్కువ ఆసక్తిని చూపుతున్నది. ఢిల్లీ నదిలాగా మారుస్తామనే వ్యూహం వెనక థీమ్ ఏమిటి? -కేటీఆర్

హైదరాబాద్, జూలై 21 (నమస్తే తెలంగాణ): మూసీ ప్రాజెక్టు సుందరీకరణకు రూ. 1.5 లక్షల కోట్లా? అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. పునరుజ్జీవను విస్మరించి మూసీ సుందరీకరణపై దృష్టిసారించడం వెనుకున్న మతలబు ఏమిటని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. మూసీని అందంగా ముస్తాబు చేసేందుకు రూ. 50 వేల కోట్లు అని ఒకసారి, రూ. 70 వేల కోట్లు అని ఇంకోసారి చెప్పారని, ఇప్పుడేమో రూ. 1.5 లక్షల కోట్లు ఖర్చు చేస్తామని సీఎం చెప్పడంలో అంతర్యం ఏమిటని నిలదీశారు. తెలంగాణ రైతుల తలరాతను మార్చిన కాళేశ్వరం ప్రాజెక్టుకు 80 వేల కోట్లయితేనే గత్తి నుంచి ఢిల్లీదాకా కాంగ్రెస్ గగ్గోలు పెట్టిందని, మరి సుందరీకరణకే రూ. 1.5 లక్షల కోట్లా? అని నిప్పులు చెరిగారు. 'ఇంతకీ మూసీ ప్రాజెక్టుతో > 2వ పేజీలో



ఢిల్లీలో తెలంగాణ పరువు తీయకు


- కాళేశ్వరంపై ఉత్తమ్‌కి అవగాహన లేదు
- పునరుద్ధరణపైనా పొంతనలేని మాటలు
- విద్యుత్తు ఖర్చులపైనా స్పష్టత లేదు
- కేంద్ర సంస్థల మాదిరిగా ఎన్డీఎస్‌ఏ
- మేడిగడ్డ కుంగుబాటు దురదృష్టకరం
- దానిని పునరుద్ధరిస్తే కాంగ్రెస్‌కే పేరు
- ఉత్తమ్ వ్యాఖ్యలపై హరీశ్‌రావు ధ్వజం

హైదరాబాద్, జూలై21 (నమస్తే తెలంగాణ): మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కొంచెం సోయితెచ్చుకుని మాట్లాడాలని, ప్రాజెక్టులపై ఢిల్లీలో మాట్లాడి తెలంగాణ పరువు తీయవద్దని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు హితవు పలికారు. రాజకీయ విమర్శలు పక్కనపెట్టి కాళేశ్వరం ప్రాజెక్టును పునర్ వినియోగంలోకి తీసుకురావడంపై శ్రద్ధ పెట్టాలని సూచించారు. కరెంటు ఖర్చులపై మంత్రి వ్యాఖ్యలు ఆయన అవగాహన రాహిత్యానికి నిదర్శనమని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి జాతీయ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్‌ఏ) సమావేశం ముగిసిన అనంతరం ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై నిప్పులు > 2వ పేజీలో



రాష్ట్రం అప్పు మరో 3 వేల కోట్లు

- ఆర్బీఐ ద్వారా రేపు బాండ్ల వేలం
- వారం క్రితమే 2 వేల కోట్ల రుణం
- 8 నెలల్లో రూ.35 వేల కోట్లు అప్పు చేసిన రేవంత్ సర్కార్ > 3



విదేశీ విద్యానిధి ఎప్పుడు?

- 7 నెలల క్రితమే ముగిసిన సర్టిఫికెట్ల వెరిఫికేషన్
- ఇప్పటికీ ప్రకటించని జాబితా
- విద్యాభ్యాసం ముగుస్తున్నా అందని ఆర్థిక సాయం > 10

రుణమాఫీ పరేషాన్!

అమలులో రేషన్‌కార్డే కీలకం.. లేదు లేదంటూనే సర్కారు కోతలు

- ముఖ్యమంత్రి చెప్పిన్నా జరగని రుణమాఫీ
- కార్డులేకున్నా, సర్కారు కొలువున్నా కట్
- పీఎం కిసాన్ నిబంధనలే దీనికి అమలు
- అందుకే అర్హుల జాబితాలో భారీగా కోత
- పీఎం కిసాన్ లబ్ధిదారులు 33 లక్షలు
- రుణమాఫీ లబ్ధిదారులు 32 లక్షల మంది


హైదరాబాద్, జూలై 21(నమస్తే తెలంగాణ): రుణమాఫీ అర్హుల జాబితాలో కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలుగా కోతలు పెడుతున్నది. రేషన్‌కార్డు లేని కుటుంబాలకు, ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలకు, పెన్షన్‌దారులకు, ఆదాయపు పన్ను చెల్లించే వారికి రుణాల్ని మాఫీ చేయడం లేదు. రూ. లక్ష వరకు రుణమాఫీ చేసిన ప్రభుత్వం అందులో వీరికి మొండి చెయ్యి చూపించింది. తమ రుణం మాఫీ అయిందేమోనని ఆశగా బ్యాంకుకు వెళ్లిన వీరికి > 3వ పేజీలో



రుణమాఫీ అర్హత(రూ) Eligible loan waiver amount	రుణమాఫీ స్థితి crop Loan status
9	10
	Family Grouping to be Determined - No Ration Card.

రుణమాఫీ అర్హత(రూ) Eligible loan waiver amount	రుణమాఫీ స్థితి crop Loan status
9	10
	Government Employee in the Family.

లక్ష రుణం ఉంటే.. మాఫీ 21,453



2023 డిసెంబర్ నాటికి నాకు ఎస్‌బీఐలో రూ.లక్ష అప్పు ఉంది. కానీ బ్యాంక్ నుంచి నా ఫోన్‌కు రూ.21,453 మాత్రమే మాఫీ అయినట్టు మెసేజ్ వచ్చింది. ప్రభుత్వం రైతుభరోసా ఇచ్చివుంటే మూడెకరాలకు 22,500 వచ్చేవి. రైతుబంధుకు బదులు రుణమాఫీ చేసి నన్ను ఎటూ కాకుండా చేసిను.

-నేలూరు వెంకటేశ్వర్లు, కొమ్ములవంచ, మహబూబాబాద్ జిల్లా



తెలంగాణలో బలపడుతున్న బీఆర్‌ఎస్

- మున్ముందు మరింతగా పెరగనున్న పార్టీ ప్రభావం
- బీజేపీ మనుగడ కష్టమే.. పోరాడినా ఫలితం సున్నా
- రేవంత్‌రెడ్డి సర్కార్‌ను బీజేపీ ఇరుకున పెట్టబోదు
- ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు పీవీఎస్ శర్మ

హైదరాబాద్, జూలై 21 (నమస్తే తెలంగాణ): తెలంగాణ రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పార్టీ మళ్లీ పుంజుకుంటున్నదని ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు, ఆమ్ ఆద్మీ పార్టీ గుజరాత్ జనరల్ సెక్రటరీ పీవీఎస్ శర్మ ఎక్స్ వేదికగా స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో ఆ పార్టీ ప్రభావం చూపుతుందని తెలిపారు. ఇక ఆ రాష్ట్రంలో బీజేపీ మనుగడ కష్టమేనని, ఎంతగా పోరాడినా ఫలితం ఉండబోదని తేల్చి చెప్పారు. రాష్ట్రంలోని రేవంత్‌రెడ్డి సర్కార్‌ను బీజేపీ ఎట్టి పరిస్థితుల్లోనూ ఇరుకున పెట్టబోదని పేర్కొన్నారు. రాష్ట్ర సర్కారును బీజేపీ విమర్శించబోదని, అస్థిరపర్చాలని చూడదని శర్మ పేర్కొన్నారు. ఢిల్లీ ప్రభుత్వం స్థిరంగా ఉండాలనే బీజేపీ కోరుకుంటున్నదని తెలిపారు.



ఆదివారం సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల సందర్భంగా మంత్రి పొన్నంతో కలిసి అమ్మవారికి పట్టువస్త్రాలు తీసుకొస్తున్న సీఎం రేవంత్

18వసారి సీఎం ఢిల్లీకి

- క్యాబినెట్ విస్తరణపై అధిష్ఠానంతో చర్చలు
- పీసీసీ అధ్యక్షుడిని నియమించాలని కోరే చాన్స్
- వరంగల్ సభకు రావాలని రాహుల్‌కు ఆహ్వానం

హైదరాబాద్, జూలై 21 (నమస్తే తెలంగాణ): సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం ఢిల్లీకి వెళ్లారు. రెండు రోజుల పర్యటన తర్వాత సోమవారం రాత్రికి తిరిగి వచ్చే అవకాశం ఉన్నది. రేవంత్‌రెడ్డి సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఢిల్లీలో పర్యటించడం ఇది 18వ సారి. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శనివారం రాత్రే ఢిల్లీకి వెళ్లారు. వీరిద్దరూ రెండు రోజులపాటు కాంగ్రెస్ అధిష్ఠాన పెద్దలతో పలు అంశాలపై చర్చించనున్నారు. రుణమాఫీ నేపథ్యంలో వరంగల్‌లో నిర్వహించనున్న సభకు ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీని ఆహ్వానించనున్నారు. క్యాబినెట్ విస్తరణపైనా మరోసారి చర్చించనున్నట్టు తెలిసింది. ఆషాఢ మాసం ముగుస్తున్న నేపథ్యంలో మరోసారి క్యాబినెట్ విస్తరణపై ఒత్తిడి తేనున్నారు. కొత్తగా బీఆర్‌ఎస్ నుంచి వచ్చే ఎమ్మెల్యేలకు > 3వ పేజీలో

బాత్‌రూంలో 3 శవాలు!

- విగత జీవులుగా భార్యాభర్తలు, కుమారుడు
- సొంత ఫ్లాట్‌లోనే అనుమానాస్పద మృతి
- 6-7 గంటల తర్వాత గుర్తించిన స్థానికులు

అమీర్‌పేట్ (హైదరాబాద్), జూలై 21: దంపతులు సహా మానసిక స్థితి సరిగా లేని వారి కొడుకు ఇంటిలోని స్నానాల గదిలో విగతజీవులుగా పడి ఉన్నారు. అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్టుగా భావిస్తున్న ఈ ఘటన హైదరాబాద్ సనత్‌నగర్ పరిధిలోని జెక్‌కాలనీలో ఆదివారం సాయంత్రం > 10వ పేజీలో



వీధికుక్కల దాడుల నుంచి రక్షించాలంటూ పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ ఎదుట ప్లకార్డులు పట్టుకొని నిరసన తెలుపుతున్న కొంపల్లి మున్సిపాలిటీ నార్త్ ఎస్‌సీఎల్ కాలనీ చిన్నారులు

కుక్కల నుంచి కాపాడండి ప్లీజ్

రేవంత్ అంకుల్ రక్షణ కల్పించండి!

- వీధి కుక్కల బారిన పడి రెండేండ్లలో 75 మందికిపైగా గాయాలపాలు
- ప్లకార్డులు చేబూని చిన్నారుల నిరసన
- కొంపల్లి మున్సిపల్ కమిషనర్‌పై స్టేషన్‌లో లిఖితపూర్వక ఫిర్యాదు > 3
- పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ ఎదుట నార్త్ ఎస్‌సీఎల్ కాలనీ బాలల ప్రదర్శన

సివిల్ సర్వీసుల్లో దివ్యాంగ కోటా ఎందుకు?

శారీరకంగా, దృఢంగా లేకుంటే ఎలా న్యాయం చేస్తారు! • ఎక్స్ వేదికగా సీనియర్ ఐఏఎస్ స్మితా సబర్వాల్



హైదరాబాద్, జూలై 21 (నమస్తే తెలంగాణ): సివిల్ సర్వీస్ ఉద్యోగాల్లో దివ్యాంగ కోటా ఎందుకు? ఇతర విభాగాల్లోని టెక్నికల్, ఆర్‌అండ్‌డీ, డెస్క్ జాబ్‌లు సరిపోతాయని రాష్ట్ర ఆర్థిక సంఘం కార్యదర్శి, సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ అభిప్రాయపడ్డారు. ఆదివారం ఎక్స్ వేదికగా చేసిన పోస్టులో ఈ విషయాన్ని వెల్లడించారు. దివ్యాంగులకు సివిల్ సర్వీస్ బాధ్యతలు సక్రమంగా నిర్వహించే సామర్థ్యం లేదని తెలిపారు. దివ్యాంగులంటే తనకు అపారమైన గౌరవం ఉన్నదని చెప్పారు. ఎప్పుడైనా విమానయాన సంస్థ పైలట్‌గా దివ్యాంగులను నియమిస్తుందా? ఒక దివ్యాంగ సర్జన్ వైద్యం చేస్తారంటే మీరు నమ్ముతారా? ఏఐఎస్ (ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్) ఉద్యోగం అంటేనే క్షేత్రస్థాయి పర్యటనలు, గంటల పాటు నిలబడటం, తమ వద్దకు వచ్చే ప్రజల సమస్యలను సావధానంగా వింటూ ఉండాల్సి ఉంటుంది. ఇందుకు శారీరకంగా దృఢంగా ఉండాలి. అలాంటి ఉద్యోగాల్లో దివ్యాంగ కోటా ఎందుకు?' అని ఆమె ప్రశ్నించారు. ఆర్మీ మాదిరిగానే ఏఐఎస్‌ది కూడా 'ఫీల్డ్ జాబ్' అని పేర్కొన్నారు. ఇది తెలివికి సంబంధించిన ఉద్యోగం మాత్రమే కాదని, వివిధంగా పర్యటిస్తూ, ప్రభుత్వ పథకాలను అమలు చేస్తూ, ప్రజాసమస్యలను పరిష్కరించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ ఉద్యోగ బాధ్యతల గురించి తనకు పూర్తిగా అవగాహన ఉన్నది కాబట్టే ఈ వ్యాఖ్యలు చేస్తున్నట్టు చెప్పారు.

సివిల్ సర్వీస్ గౌరవాన్ని మంటగలిపే యత్నం

సివిల్స్ కోచింగ్ నిర్వాహకురాలు బాలలత • సబర్వాల్ వ్యాఖ్యలకు వికలాంగుల సంఘాల నాయకుల ఖండన

హైదరాబాద్, జూలై 21 (నమస్తే తెలంగాణ): సివిల్ సర్వీస్ ఉద్యోగాల్లో దివ్యాంగ కోటా ఉండొద్దన్న సీనియర్ ఐఏఎస్ స్మితా సబర్వాల్ అభిప్రాయాన్ని సివిల్స్ కోచింగ్ సెంటర్ నిర్వాహకురాలు బాలలత ఒక ప్రకటనలో ఖండించారు. ఒక వర్గం మనోభావాలను దెబ్బతీయడంతోపాటు ఆలిండియా సర్వీసెస్ పట్ల ఉన్న గౌరవాన్ని మంటగలిపే ప్రయత్నంగా పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారులకు సరైన పనిచెప్తే, ఉద్యోగ బాధ్యతల్లో బిజీగా ఉంటారని, లేనప్పుడే ఇలాంటి నిర్లక్ష్యపూరిత వ్యాఖ్యలు చేస్తారని చెప్పారు. ఇటీవల బ్యూరోక్రాట్లకు పనిలేకుండా పోయింది' అని పేర్కొన్నారు. ఈ అంశంపై సోమవారం హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశం ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. స్మితా సబర్వాల్ వ్యాఖ్యలపై దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్డీ) రాష్ట్ర కార్యదర్శి అడివయ్య, అధ్యక్షుడు వెంకట్ ఒక ప్రకటనలో మండిపడ్డారు. ఆమెపై 2016 ఆర్పీడబ్ల్యూడీ చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దివ్యాంగులను కించపరిచేలా ఎక్స్ వేదికగా అభిప్రాయాలు వ్యక్తం చేసిన ఐఏఎస్ స్మితా సబర్వాల్ వెంటనే దివ్యాంగులకు క్షమాపణ చెప్పాలని అఖిల భారత వికలాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. స్మితా సబర్వాల్ వ్యాఖ్యలు దివ్యాంగులను అవమానించడమేనని దివ్యాంగుల సలహాదారుల బోర్డు మెంబర్ వర్రా నాగేశ్వర్‌రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సివిల్ సర్వెంట్‌గా ఆమె అనర్హురాలని, ఆమెపై సుమోటోగా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.



మూసీ సుందరీకరణకు 1.5 లక్షల కోట్లా?

› మొదటిపేజీ తరువాయి...

మురిసే రైతులెందరు? నిల్వ ఉండే టీఎంసీలెన్ని? సాగులోకి వచ్చే ఎకరాలెన్ని? పెరిగే పంటల దిగుబడి ఎంత? తీర్చే పారిశ్రామిక అవసరాలెంత? కొత్తగా నిర్మించే భారీ రిజర్వాయర్లెన్ని?' అని ప్రశ్నల వర్షం కురిపించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకన్నా మూసీ ప్రాజెక్టుపైనే ఎందుకింత మక్కువ? అని ప్రశ్నించారు. చివరి దశలో ఉన్న పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పక్కనపెట్టి, మూసీ మట్టి ఎందుకింత మంత్రాంగం అని మండిపడ్డారు. లండన్‌లోని థేమ్స్ నదిలాగా మారుస్తామనే వ్యూహం వెనక థీమ్ ఏమిటని ప్రశ్నించారు.

కాంగ్రెస్ ధనదాహానికి నిదర్శనం

మూసీ సుందరీకరణకు మూడింతలు పెంచిన అంచనాలే కాంగ్రెస్ ధనదాహానికి సజీవ సాక్ష్యమని కేటీఆర్ ఉదహరించారు. మూసీ ప్రాజెక్టును చేపట్టాల్సిందే, సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. అదే సమయంలో మాటల దశలోనే ఉన్న ప్రాజెక్టులో మూటలు పంచుకునే పని షురూ చేస్తే సహించబోమని తేల్చిచెప్పారు. తట్టెడు మట్టి తీయకముందే కోట్లు తన్నుకుపోయే కుట్రలు తలపెడితే సహించేది లేదని హెచ్చరించారు. మూసీ రివర్ ఫ్రంట్ పేరిట బ్యాక్ డోర్‌లో జరుగుతున్న బాగోతాన్ని తెలంగాణ సమాజం గమనిస్తున్నదని, ఢిల్లీకి మూటలు పంపే కాంగ్రెస్‌కు కర్రు కాల్చి వాతపెడుతుందని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం దాదాపు రూ. 3,866 కోట్లతో వందశాతం సీవరేజ్ ట్రీట్‌మెంట్ పూర్తిచేసిందని గుర్తుచేశారు. మూసీనది పునరుజ్జీవం, సుందరీకరణ అభివృద్ధి ప్రణాళికను రూపొందించామని, అందుకు రూ. రూ.16,634 కోట్ల అంచనాలు రూపొందించామని (పశ్చిమవైపు (మంచిరేవుల) ఓఆర్‌ఆర్ నుంచి తూర్పువైపు (ప్రతాపసింగారం) ఓఆర్‌ఆర్ వరకు ఎక్స్‌ప్రెస్ వేతో సహా), అయితే ఆ మొత్తాన్ని సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ 10 రెట్లు పెంచాలని ఎలా నిర్ణయించుకున్నదని కేటీఆర్ ప్రశ్నించారు.

ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వాలి

- వెనుకబడిన జిల్లాలకు నిధులివ్వాలి
- కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు కర్మాగారం నిర్మించాలి
- జిల్లాకో నవోదయ స్కూల్ కావాలి
- ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తేవాలి
- మాజీ ఎంపీ బోయినపల్లి డిమాండ్



హైదరాబాద్, జూలై 21 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలోని ఇరిగేషన్ ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వాలని, కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారంలో ఉక్కు కర్మాగారం నిర్మించాలని కేంద్ర ప్రభుత్వాన్ని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. వెనుకబడిన జిల్లాలకు నిధులు కేటాయించాలని, తెలంగాణలోని ప్రతి జిల్లా కేంద్రంలో నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని, ఇందుకు రాష్ట్ర కాంగ్రెస్, బీజేపీ, ఎంఐఎం ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తేవాలని కోరారు. బీఆర్‌ఎస్ ఎంపీలుగా తాము ఉన్నప్పుడు చాలా అంశాలను పార్లమెంట్‌లో లేవనెత్తి రాష్ట్రానికి రావాల్సినవి సాధించుకున్నామని గుర్తుచేశారు. ఈ మేరకు ఆదివారం ఆయన ప్రకటన విడుదల చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు పదహారు రోజులుగా కేంద్రానికి ఎలాంటి వినతిపత్రాలు ఇవ్వలేదని మండిపడ్డారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల ప్రారంభానికి ఒక్కరోజు మాత్రమే సమయం ఉన్నందున, రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు, ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తెచ్చి నిధులు, ప్రాజెక్టులను సాధించుకోవాలని డిమాండ్ చేశారు.

విభజన సమస్యల పరిష్కారంలో మోదీ విఫలం

రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచిన అంశాలపై దృష్టి పెట్టడంలో పదేండ్లుగా మోదీ ప్రభుత్వం విఫలమైందని వినోద్‌కుమార్ విమర్శించారు. మిత్రపక్షాలపై ఆధారపడి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసిన మోదీ ఐదేండ్ల పాలనకు ఈ బడ్జెట్ పునాది వంటిదని పేర్కొన్నారు. టీడీపీపై ఆధారపడి ప్రభుత్వాన్ని నడపాల్సి వస్తున్నందున ఏపీ కోస్తాతీరంలో 60 వేల కోట్లతో పెట్రో కెమికల్ ప్రాజెక్టుకు క్లియరెన్స్ వచ్చినట్టు వార్తలు వస్తున్నాయని తెలిపారు. ఏపీ సీఎం చంద్రబాబు కొంత మేరకు నిధుల కేటాయింపు చేయించుకున్నట్టు తెలుస్తున్నదని పేర్కొన్నారు.



పెద్దపల్లి జిల్లా రామగుండంలోని 25వ డివిజన్‌లో స్థానిక మహిళలతో కలిసి బురదలో బైఠాయించి నిరసన తెలుపుతున్న కార్పొరేటర్ నగునూరి సుమలత

అవినీతిపై ప్రశ్నిస్తే.. అభివృద్ధిని అడ్డుకుంటారా?

- ఎవరికైనా మేయర్ ఆచూకీ తెలిస్తే చెప్పాలి
- రామగుండంలో బురద నీటిలో బైఠాయించి మహిళా కార్పొరేటర్ నిరసన

కోల్‌సిటీ, జూలై 21: 'ప్రజా పాలన అంటే ఇదేనా? నగర పాలక సంస్థ మేయర్ ఆచూకీ తెలిస్తే జర చెప్పండి.. కార్పొరేషన్‌లో అవినీతిని ప్రశ్నించినందుకు మా డివిజన్‌లో అభివృద్ధిని అడ్డుకుంటారా? ప్రజాప్రతినిధికే విలువలేని ఈ పాలనలో ప్రజలకు విలువ ఇస్తారా?' అంటూ పెద్దపల్లి జిల్లా రామగుండం 25వ డివిజన్ మహిళా కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు ఆగ్రహం వ్యక్తంచేశారు. మేయర్, అధికారుల తీరును నిరసిస్తూ ఆదివారం రామగుండంలో బురద నీటిలో బైఠాయించి నిరసన తెలిపారు. వర్షాన్ని సైతం లెక్కచేయక నడి రోడ్డుపై వరద నీటిలో కూర్చుని నిరసించారు. తమ డివిజన్ పరిధిలో అభివృద్ధి ఉద్దేశపూర్వకంగా నిధులు కేటాయించడం లేదని ఆరోపించారు. రెండేండ్ల క్రితం డివిజన్‌లోని పద్మావతి కాలనీలో రోడ్డు నిర్మాణం కోసం టెండర్ పిలిచారని, ఆ పనులు ప్రారంభించి మొదట్లోనే నిలిపివేశారని అన్నారు. 'ఇదేమిటని అడిగితే.. మీ డివిజన్‌లో రోడ్డు వేయొద్దని ఆదేశాలు వచ్చాయి' అని అధికారులు చెబుతున్నారని పేర్కొన్నారు. దీనితో డివిజన్‌లో గుంతల రోడ్డు వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, కార్పొరేషన్‌కు ఈ డివిజన్ నుంచే అత్యధికంగా ఎల్‌ఆర్‌ఎస్ నిధులు వస్తున్నా అధికారులు కావాలనే నిధులు ఇవ్వడం లేదని మండిపడ్డారు. తమ డివిజన్‌లో అభివృద్ధి పనులు చేపట్టకపోతే కచ్చితంగా దీక్ష చేపడతామని హెచ్చరించారు.

ఢిల్లీలో తెలంగాణ పరువు తీయకు

› మొదటిపేజీ తరువాయి...

చెరిగారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అవాకులు చెవాకులు మాట్లాడే మంత్రి తన అవగాహన రాహిత్యాన్ని మరోమారు బయటపెట్టుకున్నారని విమర్శించారు. మంత్రి వ్యాఖ్యలకు ఘాటుగా బదులిస్తూ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఒకవైపు మేడిగడ్డ పునాదిని బలపరిచేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని అంటూనే, మరోవైపు మేడిగడ్డ వద్ద మట్టి పరీక్షలు సాధ్యపడలేదని పొంతనలేని మాటలు చెప్తున్నారని ధ్వజమెత్తారు. వరదలు రాకముందే, జూలై మొదటి వారం లోపే పలు సాంకేతిక పరీక్షలు నిర్వహించాలని మే 5న ఇచ్చిన నివేదికలోనే ఎన్డీఎస్‌ఏ స్పష్టంగా తెలియజేసిందని గుర్తుచేశారు. జూన్ రెండో వారంలో కేంద్ర ప్రభుత్వ సంస్థలు సీడబ్ల్యూపీఆర్‌ఎస్, సీఎస్ఎంఆర్ఎస్‌లతో సాంకేతిక పరీక్షలు చేయించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిందని, అయితే పరీక్షలకు ఉపక్రమించే సమయానికి వరదలు రావడంతో టెస్టులు ఆపివేసినట్టు మంత్రి పేర్కొంటున్నారని, ఆ వైఫల్యానికి ప్రధానంగా ఎన్డీఎస్‌ఏ, రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.



ఎన్డీఎస్‌ఏ నిర్లక్ష్యం

బరాజ్ కుంగుబాటుకు గురికాగానే ఎన్డీఎస్‌ఏ 2023 అక్టోబర్ చివరలో హడావుడిగా ఎలాంటి పరిశీలనలు జరపకుండానే, భూభౌతిక పరీక్షల ఫలితాలు లేకుండానే, తెలంగాణ ఇంజినీర్లతో చర్చకుండానే అనేక లోపాలున్నాయని ఊహాజనిత నివేదిక ఇచ్చిందని హరీశ్‌రావు మండిపడ్డారు. రెండుసార్లు పర్యటించిన ఎన్డీఎస్‌ఏ బరాజ్ పునరుద్ధరణకు ఏమైనా సూచనలు చేస్తుందని ఇంజినీర్లు ఆశించినా నిరాశే ఎదురైందని అన్నారు. ఎన్డీఎస్‌ఏ ఏర్పాటు అయిందే డ్యాముల, బరాజ్‌ల సంరక్షణ కోసమని, ఆ సంస్థ మాత్రం అన్ని కేంద్ర సంస్థల మాదిరిగానే కేంద్ర ప్రభుత్వ పెద్దల ప్రయోజనాలను కాపాడే దిశగా పని చేస్తున్నదని, ప్రాథమిక నివేదిక ఆ తర్వాత ఆ సంస్థ నిర్లక్ష్య వైఖరే అందుకు నిదర్శనమని ఆరోపించారు. గత ప్రభుత్వంపైనా, తెలంగాణ ఇంజినీర్లపైనా బురద జల్లే ప్రయత్నమే తప్ప బరాజ్ పునరుద్ధరణకు నిర్మాణాత్మక సూచనలు చేయడంలో ఎన్డీఎస్‌ఏ విఫలమైందని ధ్వజమెత్తారు.

4 నెలల కాలం వృథా

గోదావరికి వరదలు రాకముందే బరాజ్‌కు సరైన రక్షణ చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం ఎన్డీఎస్‌ఏ నివేదిక కోసం ఎదురుచూస్తూ 4 నెలల విలువైన కాలాన్ని వృథా చేసిందని, ఇప్పుడేమో వరదల కారణంగా పరీక్షలు ఆపేశామని చెప్పడం ప్రభుత్వం బాధ్యతా రాహిత్యం కాదా? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఈ వరదల్లో బరాజ్‌కు ఏదైనా ప్రమాదం వాటిల్లితే ఆ బాధ్యత ప్రభుత్వానిదేనని మండిపడ్డారు. వానాకాలం ముగిసిన తర్వాతైనా ఎన్డీఎస్‌ఏ నుంచి శాశ్వత రక్షణ చర్యలకు సంబంధించిన నివేదికను తెప్పించడంపై ప్రభుత్వం శ్రద్ధ వహించాలని సూచించారు.

మంత్రి అవగాహన రాహిత్యం

గ్రావిటీ ద్వారా నీటిని తరలించేలా ప్రణాళికలు తయారుచేస్తున్నామని ఉత్తమ్ ప్రకటించడం ఆయన అవగాహన రాహిత్యాన్ని సూచిస్తున్నదని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. తుమ్మిడిహట్టి వద్ద బరాజ్ కట్టినా లిఫ్ట్ లేకుండా ఎల్లంపల్లికి గ్రావిటీ ద్వారా నీళ్లు రాబోవనే విషయం మంత్రికి తెలిసి ఉండదేమో వచ్చని, ప్రాజెక్టు ఇంజినీర్లను అడిగితే అక్కడ కూడా 40 మీటర్ల లిఫ్ట్ అవసరమని చెప్తారని చురకలంటించారు. తుమ్మిడిహట్టి వద్ద బరాజ్ నిర్మాణం చేయగలిగే పరిస్థితి ఉంటే, రీ ఇంజినీరింగ్ చేసే అవసరమే లేకుండా పోయేదని గుర్తుచేశారు. అక్కడ పరిష్కరించలేని సమస్య ఉన్న కారణంగానే తమ ప్రభుత్వ హయాంలోనూ 148 మీటర్ల వద్ద ఒప్పందం ఉన్నప్పటికీ బరాజ్‌ను నిర్మించలేకపోయామని, దానికి ప్రత్యామ్నాయంగా వార్ధా నదిపై బరాజ్‌ను ప్రతిపాదించామని వివరించారు. తుమ్మిడిహట్టి వద్ద బరాజ్ నిర్మించి తద్వారా ఆదిలాబాద్ జిల్లాలో 2 లక్షల ఎకరాలకు సాగునీరివ్వాలని, మిగతా జిల్లాల అవసరాలకు కాళేశ్వరం ప్రాజెక్టును రూపకల్పన చేశామని, అయితే అనేక సాంకేతిక, పర్యావరణ సమస్యల కారణంగా తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజీ సాధ్యం కాని నేపథ్యంలో వార్ధా నదిపై తుమ్మిడిహట్టికి సుమారు 2 కిలోమీటర్ల ఎగువన వీర్దండి గ్రామం వద్ద బరాజ్ నిర్మాణాన్ని ప్రతిపాదించామని తెలిపారు. ప్రభుత్వానికి ఆదిలాబాద్ జిల్లాకు సాగునీరు అందించాలన్న చిత్తశుద్ధి ఉంటే వార్ధా ప్రాజెక్టును వెంటనే చేపట్టి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

కాళేశ్వరంపై ఉత్తమ్ తప్పుడు లెక్కలు

తమ ప్రభుత్వం అధికారం కోల్పోయే నాటికి కాళేశ్వరం ప్రాజెక్టు మీద పెట్టిన వ్యయం సుమారు రూ. 94 వేల కోట్లు మాత్రమేనని, కాంగ్రెస్ ప్రభుత్వమే అసెంబ్లీలో ఈ విషయాన్ని ప్రకటించిందని, మరి లక్ష కోట్ల ప్రజాధనం అని ఉత్తమ్ ఆరోపించడంలో నైతికత ఎక్కడ ఉన్నదని మండిపడ్డారు. మేడిగడ్డ నుంచి 162.36టీఎంసీలను ఎత్తిపోశామని, చెరువులు, చెక్‌డ్యాంలు, శ్రీరాంసాగర్, నిజాంసాగర్ ప్రాజెక్టుల కింద 17 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించామని, కాళేశ్వరం ప్రాజెక్టు కింద 98 వేల కొత్త ఆయకట్టుకు సాగునీరందించామని హరీశ్‌రావు గుర్తుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయి అన్ని పంపులు పనిచేస్తే ఏడాదికి కరెంట్ చార్జీలే రూ. 10 వేల కోట్లు అవుతాయని, వడ్డీ రూ. 15 వేల కోట్లు, విద్యుత్తు చార్జీలకు రూ. 10 వేల కోట్లు ఖర్చు కానుందని ఉత్తమ్ అవగాహన రాహిత్యంతో ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎత్తిపోతల పథకాలకు కరెంటు ఖర్చు తప్పనిసరని పేర్కొన్నారు. ఎత్తిపోతలు నిర్మించకపోతే తెలంగాణ కరువు ప్రాంతంగా, వలసల ప్రాంతంగా, రైతుల ఆత్మ హత్యలకు నిలయంగా మారిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

రైతుల ప్రయోజనాలు కాపాడండి

మేడిగడ్డ బరాజ్ కుంగుబాటు దురదృష్టకరమని, ప్రభుత్వం గానీ, ఇంజినీర్లు గానీ ఎవరూ అలాంటి ఘటన జరగాలని కోరుకోరని హరీశ్‌రావు తెలిపారు. అయితే అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో ఏ లీకేజీలు లేవని పత్రికల్లో, మీడియాలో ప్రచారమైనట్టు అవి బుంగలు కావని, చిన్నపాటి సీట్ లీకేజీలేనని తెలిపారు. ఇసుక పునాదిలో అటువంటి లీకేజీలు సహజమేనని తెలిపారు. 2022లో సంభవించిన వరద గోదావరి చరిత్రలోనే అతిపెద్దదని, మేడిగడ్డ బరాజ్ వద్ద 28 లక్షల క్యూసెక్కులకు పైగా ప్రవాహం నమోదైందని గుర్తు చేశారు. బ్యారేజీ దిగువన సిమెంట్ బ్లాకులు అక్కడక్కడ చెదిరిపోయి ఉన్నందున చిన్న లీకేజీలు బుంగలుగా మారి రాఫ్ట్ కింద సొరంగం ఏర్పడేందుకు దోహదం చేసిందని పేర్కొన్నారు. బ్లాక్ 7లో రాఫ్ట్ కింద ఏర్పడిన ఆ సొరంగం 2023లో సంభవించిన భారీ వరదల అనంతరం అక్టోబర్ చివరి వారంలో మూడు పిల్లర్ల కుంగుబాటుకు కారణమైందని తెలుస్తోందని ఉన్నదని వివరించారు. అది దురదృష్టకరమేనని, భూభౌతిక పరీక్షల ద్వారా నిర్ధారణ కాకుండానే అనేక లోపాలు ఉన్నాయని ఆపాదించడం ఎన్డీఎస్‌ఏకు, మంత్రి ఉత్తమ్‌కు సమంజసం కాదని, రాజకీయాలు పక్కనపెట్టి బరాజ్‌ను పునరుద్ధరించి మళ్లీ వినియోగంలోకి తీసుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని వివరించారు. ఉత్తమ్ ఆ దిశగా శ్రద్ధ పెడితే రైతాంగానికి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మంచి జరుగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వానికే పేరు వస్తుందని హరీశ్‌రావు పేర్కొన్నారు.

ఏ ఎత్తు వద్ద తుమ్మిడిహట్టి బరాజ్ కడతారు?

తుమ్మిడిహట్టి వద్ద కొత్త ప్రాజెక్టు కడతామని మంత్రి ఉత్తమ్‌కుమార్ ప్రకటించడం సంతోషకరమని, తమ ప్రభుత్వం గతంలోనే 148 మీటర్ల ఎత్తు వద్ద బరాజ్ నిర్మాణానికి మహారాష్ట్రను ఒప్పించి, చారిత్రాత్మక ఒప్పందం చేసిందని గుర్తుచేశారు. అయితే తుమ్మిడిహట్టి వద్ద బరాజ్‌ను ఏ ఎత్తు వద్ద కడతారు? ఒప్పందం ప్రకారం 148 మీటర్ల వద్దనా? 152 మీటర్ల వద్దనా? అనేది మంత్రి ఉత్తమ్ స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. 2013లో మహారాష్ట్ర అప్పటి కాంగ్రెస్ సీఎం పృథ్వీరాజ్ చవాన్ రాసిన లేఖలోని అంశాలు మంత్రి ఉత్తమ్ మరోమారు చదువుకోవాలని, ఆ సూచనలను దృష్టిలో ఉంచుకొని తుమ్మిడిహట్టి బరాజ్‌పై నిర్ణయం తీసుకోవాలని సూచించారు.

ప్రశ్నిస్తే దాడి చేయడమే ప్రజాపాలనా?

మాజీ మంత్రి వేముల

హైదరాబాద్, జూలై 21 (నమస్తే తెలంగాణ): ప్రశ్నించినవారిపై దాడులు చేయడమే ప్రజాపాలనా? అని మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి సర్కార్‌ను ప్రశ్నించారు. వేల్పూర్ మండలం పచ్చలనడ్కుడలో కాంగ్రెస్ నేతల ఇసుక అక్రమ దందాపై ప్రశ్నించిన బీఆర్‌ఎస్ కార్యకర్తపై హత్యాయత్నానికి పాల్పడిన ఘటనను ఒక ప్రకటనలో ఖండించారు. ఇసుక అక్రమ దందాకు పాల్పడుతూ కాంగ్రెస్ నేతలు సర్కారు ఆదాయానికి గండికొడుతున్నారని ఆరోపించారు. ఇసుక అక్రమ దందా అడ్డుకుంటున్న ప్రతిపక్ష నేతలపై దాడులు, హత్యాయత్నాలకు తెగబడటం దుర్మార్గమని ధ్వజమెత్తారు. రెవెన్యూ, పోలీసు అధికారులు ఇసుక మాఫియాతో చేతులు కలిపారని ప్రజలు భావిస్తున్నారని చెప్పారు. దాడులకు పాల్పడినవారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

- శాకాంబరిగా భద్రకాళి



వరంగల్ ప్రజల కొంగు బంగారమైన భద్రకాళి అమ్మవారు శాకాంబరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. 15 రోజులపాటు కనులపండువగా జరిగిన ఉత్సవాలు ఆదివారంతో ముగిశాయి. అర్చకులు అమ్మవారిని ఐదు క్వింటాళ్ల వివిధ కూరగాయలతో అందంగా అలంకరించారు. శాకంబరి అలంకరణ, గురుపౌర్ణమి నేపథ్యంలో భద్రకాళి అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. - వరంగల్

ఫిరాయింపుల చట్టాన్ని పటిష్టం చేయాలి

- నిపుణులతో కమిటీ వేయాలి
- కోర్టులకు వెళ్లకముందే చర్యలు తీసుకునేలా ఉండాలి
- అన్ని పార్టీలు, ప్రాంతాలను సమానంగా చూడాలి
- పార్లమెంట్ అఖిలపక్ష సమావేశంలో కేఆర్ సురేశ్‌రెడ్డి



హైదరాబాద్, జూలై 21 (నమస్తే తెలంగాణ): ఫిరాయింపులపై సంబంధిత పార్టీలు, సభ్యులు కోర్టుల మెట్లు ఎక్కకముందే నిర్ణయాలు తీసుకునేలా పటిష్ట వ్యవస్థను పార్లమెంట్ రూపొందించాలని బీఆర్‌ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కేఆర్ సురేశ్‌రెడ్డి కోరారు. ఇందుకోసం ఉభయ సభల్లో రాజ్యాంగం, చట్టాలు, ప్రజాస్వామ్య, పార్లమెంటరీ ప్రాతినిధ్య వ్యవస్థలపై అవగాహన, అనుభవం, నైపుణ్యం కలిగిన సభ్యులతో కమిటీ వేయాలని చెప్పారు. కమిటీ సూచనలు, ప్రతిపాదనలపై సమగ్రంగా చర్చించి ఫిరాయింపుల నిషేధ చట్టానికి సవరణలు చేసేలా ఈ సమావేశాల్లో నిర్ణయం తీసుకోవాలని కోరారు. అలా చేస్తే డైమండ్ జూబ్లీ గణతంత్రానికి నిజమైన విలువ ఇచ్చినట్టు అవుతుందని పేర్కొన్నారు. సోమవారం నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో ఆదివారం ఢిల్లీలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో కేఆర్ సురేశ్‌రెడ్డి పలు అంశాలు లేవనెత్తారు. దేశంలో రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75వ వసంతాలు పూర్తయి సంబురాలు జరుపుకొంటున్న నేపథ్యంలో ఆ పవిత్రత విలువ ఇవ్వాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. రాజ్యాంగ ప్రతులు పట్టుకొని కొత్త ఎంపీలు ప్రమాణ స్వీకారం చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేస్తూ ప్రధాన రాజకీయ పార్టీలు తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఫిరాయింపుల నిషేధ చట్టంపై సవరణ తెస్తామని చెప్పి ఆ రాజ్యాంగానికే తూట్లు పొడుస్తున్నాయని ఉదహరించారు. వాజ్‌పేయి హయాంలో రాజ్యాంగ మార్పుపై వేసిన కమిటీ చేసిన ప్రధాన సూచన, 10వ షెడ్యూల్‌ను మార్చాలన్న అంశాన్ని ఆయన గుర్తుచేశారు. విలువల హననాన్ని అడ్డుకోవాల్సిన బాధ్యత పార్లమెంట్‌పై ఉందని చెప్పారు. మణిపూర్ పార్టీ ఫిరాయింపుల విషయంలో సుప్రీం కోర్టు తీర్పు మన పార్లమెంటరీ వ్యవస్థకు చెంపపెట్టులాంటిదని ఉదహరించారు.

వ్యవసాయంపై ప్రత్యేక చర్చ అవసరం

దేశంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వ్యవసాయ రంగంపై పార్లమెంట్ ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరముందని సురేశ్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. కనీస మద్దతు ధర, ఎరువులు, విత్తనాలు, పంట దిగుబడులు, ప్రాంతాలవారీగా నెలకొన్న అసమతుల్య వైరుధ్యాలపై సమగ్రంగా చర్చ జరగాల్సిన అవసరముందని సూచించారు. చిన్న, మధ్య తరహా పారిశ్రామిక (ఎంఎస్ఎంఈ) విధానంపైనా చర్చించాలని చెప్పారు.

విభజన సమస్యల పరిష్కారం ఎప్పుడు?

రాష్ట్ర విభజన సమస్యల పరిష్కారానికి కేంద్రం ఇంకా ఎంతకాలం తీసుకుంటుందని సురేశ్‌రెడ్డి ప్రశ్నించారు. 'ప్రాంతాలుగా విడిపోదాం. అన్నదమ్ములుగా పురోగమిద్దాం' అని ఉద్యమ సమయంలో కేసీఆర్ స్పష్టంగా చెప్పినట్టే రెండు ప్రాంతాల ప్రజల మధ్య సఖ్యతలో ఇబ్బంది లేదని, సమస్యల పరిష్కారంపైనే కేంద్రం నిర్లక్ష్యం వహిస్తున్నదనే అభిప్రాయం నెలకొన్నదని చెప్పారు. తక్షణమే చర్చకు అవకాశం ఇవ్వాలని, లేదంటే ఆ కాలయాపన డైరెక్షన్ ఇచ్చినా మంచిదేనని చెప్పారు. పార్లమెంట్ సమావేశాల్లో పార్టీ సభ్యుల సంఖ్యను బట్టి కాకుండా అంశం తీవ్రతను బట్టి అవకాశం కల్పించాలని, వీలుగాని పక్షంలో కనీసం వారానికి రెండుసార్లు సభాపతి దగ్గర ఫ్లోర్ లీడర్లతో సమావేశం నిర్వహించి తాము లేవనెత్తే అంశాలకు పరిష్కార మార్గాలు చూపాలని కోరారు.

ఊర్కొండపేటలో సబ్ స్టేషన్ ఏర్పాటు చేస్తాం

- ప్రకటించిన ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి
- 'నమస్తే' కథనానికి స్పందన

ఊర్కొండ, జూలై 21 : నాగర్‌కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలంలోని ఊర్కొండపేటలో నెలకొన్న విద్యుత్తు సమస్యను పరిష్కరించేందుకు కొత్తగా సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయనున్నట్టు స్థానిక ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నన్ని రోజులు తమకు ఏనాడూ విద్యుత్తు సమస్యలు లేవని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సమస్యలు తలెత్తుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలంలోని ఊర్కొండపేట గ్రామస్థులు, రైతులు ఈనెల 18న జడ్చర్ల వద్ద సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా చేశారు. 'సబ్‌స్టేషన్ ఎదుట అందోళన' పేరిట ఈ నెల 19న 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో కథనం ప్రచురితమైంది. విషయం తెలుసుకున్న జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఊర్కొండపేట గ్రామంలో విద్యుత్తు సమస్యను పరిష్కరించేందుకు సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయనున్నట్టు గ్రామస్థులకు హామీ ఇచ్చారు. తమ గ్రామ సమస్యను వెలుగులోకి తీసుకొచ్చి, పరిష్కారానికి కృషి చేసిన 'నమస్తే తెలంగాణ' దినపత్రికకు గ్రామస్థులు ధన్యవాదాలు తెలిపారు.



నర్సింహ శేఖర్ మెమోరియల్ అవార్డు అందజేస్తున్న కే శ్రీనివాస్‌రెడ్డి

కార్టూనిస్టులను కాపాడుకోవాలి

- అంతరించిపోయే దశలో కార్టూన్ వృత్తి
- తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

ఖైరతాబాద్, జూలై 21: కార్టూనిస్టు వేసే వృత్తి అంతరించిపోయే దశలో ఉందని, ఆ వ్యవస్థను బతికించుకోవాలని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కార్టూనిస్టు శేఖర్ మెమోరియల్ అవార్డు ప్రదానోత్సవ సభ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఓయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్ రఘు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీనివాస్‌రెడ్డి తెలంగాణ టుడే ఎడిటోరియల్ కార్టూనిస్టు టీ నర్సింహ కార్టూనిస్టు శేఖర్ మెమోరియల్ అవార్డును అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి పత్రికలో స్టాఫ్ కార్టూనిస్టు వ్యవస్థ ఉండేదని, ఆ తరం అంతరించిపోయిందని, రిపోర్టర్లు, సబ్‌ఎడిటర్లే నేడు ఆ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో 3వేల మంది జర్నలిస్టులకు ఇంటిస్థలాలు ఇచ్చే యోచనలో ఉన్నట్టు తెలిపారు. నవతెలంగాణ పూర్వసంపాదకుడు ఎస్ వీరయ్య మాట్లాడుతూ సామాజిక స్పృహ కలిగిన కార్టూనిస్టు శేఖర్ అని, కార్టూనిస్టు నర్సింహ కూడా అదే కోవకు చెందినవాడని కొనియాడారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే, జర్నలిస్టు ప్రెస్, అరుణోదయ విమలక్క, హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యులు చలకాని వెంకట్‌యాదవ్, సాక్షి కార్టూనిస్టు శంకర్, చిత్రకారుడు కూరెళ్ల శ్రీనివాస్, చంద్రకళ శేఖర్ పాల్గొన్నారు.

అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించాలి

- విద్యుత్తు సంస్థల్లో బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి
- తెలంగాణ రాష్ట్ర పవర్ ఇంజినీర్స్ అసోసియేషన్

హైదరాబాద్, జూలై 21 (నమస్తే తెలంగాణ): అసోసియేషన్ ఎన్నికలు జరపాలని, విద్యుత్తు సంస్థల్లో బదిలీలు, ప్రమోషన్లు కల్పించడంతోపాటు ఖాళీల నియామకం చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర పవర్ ఇంజినీర్స్ అసోసియేషన్ (టీఎస్‌పీఈఏ) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. టీఎస్‌పీఈఏ జనరల్ బాడీ సమావేశం ఆదివారం హైదరాబాద్‌లోని టీజీ జెన్‌కో ఆడిటోరియంలో నిర్వహించారు. రామగుండం ప్లాంట్ 62.5 మెగావాట్ల స్థానంలో 8 మెగావాట్ల కొత్త ప్లాంట్‌ను టీజీ జెన్‌కో ఆధ్వర్యంలోనే నిర్వహించాలని నిర్ణయించారు. సమావేశంలో టీఎస్‌పీఈఏ అధ్యక్షుడు రత్నాకర్‌రావు, అసోసియేట్ ప్రెసిడెంట్ వెంకటనారాయణరెడ్డి, సెక్రటరీ జనరల్ సదానందం, అడిషనల్ సెక్రటరీ జనరల్ అంజయ్య, డిప్యూటీ సెక్రటరీ జనరల్ శివశంకర్, అడ్వైజర్ మంగీలాల్, ఎస్‌పీడీసీఎల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనాథ్‌రెడ్డి, టీజీఎన్‌పీడీసీఎల్ సెక్రటరీ జనరల్ జనార్దన్, సెక్రటరీ సామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

18వ సారి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీకి

> మొదటిపేజీ తరువాయి...

మంత్రి పదవులు ఇవ్వటంపై స్పష్టత కోరే అవకాశం ఉన్నది. కాంగ్రెస్ బీ ఫారంపై గెలిచిన వారికే మంత్రి పదవులు ఇస్తామని సీఎం చెప్పినా.. జంపింగ్ నేతలకు అవకాశం ఇవ్వాలని అధిష్ఠానం భావిస్తున్నట్టు తెలుస్తున్నది. దీంతో ఎవరెవరు వస్తారు? ఇంకా ఎవరెవరు లైన్‌లో ఉన్నారు? మంత్రి పదవుల హామీ ఎవరెవరికి? ఏ ప్రాతిపదికన పదవులు కట్టబెట్టాలి? వంటి అంశాలపై కసరత్తు చేయనున్నట్టు సమాచారం. దీంతోపాటు పీసీసీ అధ్యక్షుడి ఎంపికను సస్పెన్స్‌ను తెరదించాలని సీఎం, డిప్యూటీ సీఎం అధిష్ఠానాన్ని కోరనున్నట్టు తెలిసింది. పార్టీ అధ్యక్షుడిని ప్రకటించేందుకు ఇంత సమయం తీసుకోవటంపై పార్టీలో, ప్రజల్లో అసంతృప్తి పెరుగుతున్న విషయాన్ని పెద్దల దృష్టికి తీసుకెళ్లనున్నట్టు సమాచారం. రాబోయే స్థానిక ఎన్నికలకు పార్టీని సన్నద్ధం చేయాలంటే అత్యవసరంగా అధ్యక్షుడిని ప్రకటించాలని విజ్ఞప్తి చేయనున్నట్టు తెలిసింది. వీటితోపాటు రాష్ట్ర బడ్జెట్ సమావేశాలపైనా చర్చించనున్నట్టు తెలిసింది. సమావేశాల నిర్వహణ సందర్భంగా ఎమ్మెల్యేల చేరికను సమర్థించుకోవడం, ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టడంపై చర్చించనున్నట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

ఢిల్లీలో మేడిగడ్డపై ముఖ్యమంత్రి సమీక్ష

హైదరాబాద్, జూలై 21 (నమస్తే తెలంగాణ): మేడిగడ్డ బరాజ్ మరమ్మతులు, పరీక్షలు, కమిషన్ విచారణ తదితర అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్షించారు. ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, నీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్‌దాస్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం సమావేశమయ్యారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) అధికారులతో శనివారం నాటి భేటీలో చర్చించిన అంశాలను సీఎం దృష్టికి మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, అధికారులు తీసుకెళ్లారు. ఆయా అంశాలపై సీఎం తన అభిప్రాయాలను వారికి తెలియజేశారు. నేడు మరోసారి ఎన్‌డీఎస్‌ఏ అధికారులతో భేటీకానున్న నేపథ్యంలో చర్చించాల్సిన అంశాలపై అధికారులు, ఇంజినీర్లకు ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు.

ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్‌గా విజయ్‌బాబు

తెలంగాణ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన మువ్వ విజయ్‌బాబు బంజారాహిల్స్‌లోని సంస్థ కార్యాలయంలో ఆదివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేతలు హాజరై చైర్మన్ విజయ్ బాబును సత్కరించారు.

పోరాటయోధుడు దాశరథి : సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, జూలై 21 (నమస్తే తెలంగాణ) : నా తెలంగాణ కోటి రతనాల వీణ అంటూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట జ్వాలలు రగిల్చిన యోధుడు దాశరథి కృష్ణమాచార్యులు అని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. సోమవారం దాశరథి కృష్ణమాచార్య శతజయంతి సందర్భంగా సీఎం ఆయన సేవలను స్మరించుకున్నారు. తెలుగు, ఉర్దూ, సంస్కృతం, ఇంగ్లిష్ భాషల్లో పండితుడైన దాశరథి తన కలం నుంచి ఓ వైపు విప్లవాగ్నిని రగుల్చుతూనే, మరోవైపు అనువాద, ప్రణయ కవిత్వాలు, సినీ గీతాలను వెలువరించిన సవ్యసాచి అని పేర్కొన్నారు. దాశరథి పోరాటపటిమ మలిదశ తెలంగాణ ఉద్యమపోరాటానికి స్ఫూర్తిగా నిలిచిందని చెప్పారు.

డిమోటెడ్ ఉద్యోగులకు న్యాయం చేయాలి

- డిప్యూటీ సీఎంకు కూనంనేని లేఖ

హైదరాబాద్, జూలై 21 (నమస్తే తెలంగాణ) : టీజీ జెన్‌కో, ట్రాన్స్‌కోలో రివెర్షన్, డిమోటెడ్ పొందిన విద్యుత్ ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరుతూ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సోమవారం డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్కకు లేఖ రాశారు. జెన్‌కో, ట్రాన్స్‌కోలో కొంత మంది ఉద్యోగులను అన్యాయంగా డిమోట్, రివెర్షన్ చేశారని, ఆ విషయాన్ని పరిశీలించి తిరిగి యథాస్థానంలో నియమించాలని విజ్ఞప్తి చేశారు.

రైతుబీమా దరఖాస్తులకు ఆగస్టు 5 గడువు

హైదరాబాద్, జూలై 21(నమస్తే తెలంగాణ) : రైతుబీమా పథకానికి అర్హులైన కొత్త రైతుల నుంచి వ్యవసాయ శాఖ దరఖాస్తులు స్వీకరిస్తున్నది. ఆగస్టు 5 వరకు దరఖాస్తులకు అవకాశం కల్పించింది. ఇందులో భాగంగా ఇప్పటి వరకు రైతుబీమాకు దరఖాస్తు చేసుకోని 18 నుంచి 59 ఏండ్ల వయసు గల రైతులు ఏఈవోకు దరఖాస్తులు ఇవ్వాలని సూచించింది. ఈ నెల 28 వరకు పట్టాదారు పాస్‌బుక్ వచ్చిన రైతులు కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది. అర్హులైన రైతులు పట్టాదార్ పాస్‌బుక్ లేదా డిజిటల్ సంతకం చేసిన డీఎస్ పేపర్, ఆధార్‌కార్డు, నామినీ ఆధార్‌కార్డు దరఖాస్తుకు జత చేయాల్సి ఉంటుంది.

రేపు మరో 3 వేల కోట్ల అప్పు

- ఆర్బీఐ ద్వారా బాండ్ల వేలం
- వారం క్రితమే 2 వేల కోట్ల రుణం తెచ్చిన రేవంత్ ప్రభుత్వం
- 8 నెలల్లో రూ.35 వేల కోట్లు

హైదరాబాద్, జూలై 21 (నమస్తే తెలంగాణ): రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మారుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. మరో రూ.3 వేల కోట్ల అప్పు తీసుకోవడానికి సిద్ధమైంది. రూ.1,000 కోట్ల విలువైన మూడు బాండ్లను ఆర్బీఐ వద్ద వేలానికి పెట్టింది. 13 ఏండ్లు, 16 ఏండ్లు, 18 ఏండ్ల కాలపరిమితితో రాష్ట్ర ఆర్థికశాఖ ఈ బాండ్లను జారీచేసింది. వీటిని ఈ నెల 23న వేలం వేయనున్నట్టు ఆర్బీఐ వెల్లడించింది. అనంతరం ఆ మొత్తం రాష్ట్ర ఖజానాకు చేరనున్నది. దీంతో ఈ నెలలో రేవంత్‌రెడ్డి సర్కారు చేసిన అప్పు రూ.7 వేల కోట్లకు, గత 8 నెలల్లో తెచ్చిన అప్పు రూ.35 వేల కోట్లకు చేరనున్నది. ఈ నెలలో టీజీఐఐసీ ద్వారా రూ.2 వేల కోట్లు, 16న మరో రూ.2 వేల కోట్ల రుణం తీసుకున్న రేవంత్ ప్రభుత్వం.. ప్రతి నెలా ఆర్బీఐ నుంచి రూ.5 నుంచి 6 వేల కోట్ల అప్పులు తీసుకుంటున్నది. జూలై, ఆగస్టు నెలల్లో బాండ్ల విక్రయించడం ద్వారా రూ.15 వేల కోట్ల నుంచి రూ.18 వేల కోట్ల వరకు రుణాలు తీసుకునే అవకాశాలు ఉన్నట్టు తెలుస్తున్నది. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇన్ని అప్పులు చేసినా రాష్ట్రంలో కనీసం ఒక్క బార్ ప్రాజెక్టునుగానీ, ప్రజల జీవితాలను మార్చే కొత్త పథకాన్నిగానీ అమలు చేయకపోవడం గమనార్హం.

రుణమాఫీ పరేషాన్!

> మొదటిపేజీ తరువాయి...

జాబితాలో వారి పేరు లేకపోవడంతో నిరాశే ఎదురవుతున్నది. తమకు రుణమాఫీ కాకపోవడానికి గల కారణాలను తెలుసుకునేందుకు ఏఈవోల వద్దకు క్యూ కడుతున్నారు. రుణమాఫీ వెబ్‌సైట్‌లో ఫిర్యాదుదారుల ఆధార్‌కార్డు నంబర్ ఎంట్రీ చేస్తే కొందరికేమో 'రేషన్‌కార్డు లేదని', మరికొందరికేమో 'కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగి ఉన్నారు' అని చూపిస్తున్నది. అందుకనే వారికి రుణమాఫీ వర్తించడం లేదని చెప్తున్నారు. దీంతో పాటు ఆదాయపన్ను చెల్లిస్తున్న వారికి కూడా తొలి జాబితాలో అర్హత ఉన్నా రుణ మాఫీ కాలేదని తెలిసింది. కోతల్లో భాగంగా వీళ్లకు కూడా ప్రభుత్వం మొండి చెయ్యి చూపిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీనినిబట్టే రుణమాఫీలో కోతలు ఉండబోవని ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలు ఉత్తవేనని స్పష్టమైంది.



భూపాలపల్లిలోని ఎస్‌బీఐ ఎదుట అంటించిన రుణమాఫీ జాబితాల్లో పేర్లను పరిశీలించుకుంటున్న రైతులు(ఫైల్)

మోదీ పైసలు పక్కోళ్లకే రుణమాఫీ

రేషన్‌కార్డు ప్రామాణికంగా కుటుంబాన్ని గుర్తిస్తామని, పీఎం కిసాన్ నిబంధనల్లో అమలుకు అవకాశం ఉన్నంత వరకు పరిగణనలోకి తీసుకుంటామని ప్రభుత్వం రుణమాఫీ నిబంధనల్లో పేర్కొన్నది. ఈ నిబంధన వల్ల పెద్ద సంఖ్యలో రైతులు రుణమాఫీకి అనర్హులవుతారన్న విమర్శలు వచ్చాయి. దీంతో సన్నాహాల చర్యల్లో భాగంగా రుణమాఫీకి రేషన్ కార్డు ప్రామాణికం కాదని, పట్టాదార్ పాస్ పుస్తకం ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి గొప్పగా చెప్పారు. తీరా అమలులో మాత్రం ప్రభుత్వం అన్యంత పని చేసింది. పీఎం కిసాన్ నిబంధనలను అన్నింటిని రుణమాఫీలో అమలు చేస్తున్నది. అందుకే రేషన్‌కార్డు లేని వారికి, ప్రభుత్వ ఉద్యోగులకు, ఆదాయపు పన్ను చెల్లించేవారికి, రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్నవారికి రుణమాఫీ కావడం లేదు. ఒక విధంగా చెప్పాలంటే పీఎం కిసాన్ పెట్టుబడి సాయం అందుతున్న వారికి మాత్రమే రుణమాఫీ అవుతున్నది. పీఎం కిసాన్ అందుతున్న వారిలోనూ ప్రభుత్వం కోతలు పెట్టడం గమనార్హం. రేషన్‌కార్డును కచ్చితం చేయడంతో పీఎం కిసాన్ సాయం అందుతున్నప్పటికీ రేషన్‌కార్డు లేకపోతే వాళ్లకు కూడా రుణమాఫీ కావడం లేదు. పీఎం కిసాన్ లబ్ధిదారుల సంఖ్యకు కొద్ది అటు ఇటుగా రుణమాఫీ లబ్ధిదారుల సంఖ్యను ప్రభుత్వం గుర్తించడం అనుమానాలకు పటాపంచలు చేస్తున్నది. రాష్ట్రంలో పీఎం కిసాన్ పెట్టుబడి సాయం సుమారు 33 లక్షల మంది రైతులకు అందుతున్నది. ఇప్పుడు రుణమాఫీకి కూడా ప్రభుత్వం సుమారు 32.5 లక్షల మంది రైతులను మాత్రమే అర్హులుగా తేల్చింది.

మొత్తం కుటుంబానికే కోత

రుణమాఫీలో కేవలం ప్రభుత్వ ఉద్యోగులకే కాదు, వారి కుటుంబం మొత్తానికి కోత పెడుతున్నట్టు తెలిసింది. ఆధార్ నంబర్ ఆధారంగా కుటుంబ సభ్యులను గ్రూపింగ్ చేసి వారిలో ఒక్కరు ప్రభుత్వ ఉద్యోగి ఉన్నా మొత్తం కుటుంబ సభ్యులకు రుణమాఫీ చేయడం లేదని తెలిసింది. వారు వేర్వేరుగా ఉంటున్నప్పటికీ అందరినీ రుణమాఫీకి దూరం చేస్తున్నారు. ఒకవేళ తల్లిదండ్రుల్లో వస్తే ఉద్యోగిని మినహాయించాలి గానీ కుటుంబం మొత్తాన్ని మినహాయించడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలతో భారీ సంఖ్యలో రైతులు రుణమాఫీకి నోచుకోవడం లేదు. రూ. లక్ష రుణమాఫీకే ఇలా ఉంటే ఆ పైన రుణాల మాఫీల ఇంకెలా ఉంటుందోనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

రుణమాఫీ కాని రైతు వివరాల సేకరణ

- 'కేసీఆర్ మాఫీ చేసిండు.. ఇప్పుడు కాలే'కు స్పందన
- 'నమస్తే తెలంగాణ' కథనంతో కదిలిన అధికారులు

మరికల్, జూలై 21: నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రానికి చెందిన రైతు గొల్ల రాములు 2015లో పాస్‌బుక్కు ఆధారంగా రూ.45 వేల రుణం తీసుకున్నాడు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం రూ.లక్ష లోపు రుణమాఫీ చేసినట్టు ప్రకటించిన జాబితాలో రాములు పేరు లేదు. దీంతో ఈ నెల 19న 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో 'కేసీఆర్ మాఫీ చేసిండు.. ఇప్పుడు కాలే' శీర్షికన రాములు అభిప్రాయం ప్రచురితమైంది. ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ మరికల్ ఏఈవో వరకు రాంకు ఫోన్ చేసి గొల్ల రాములు వివరాలు పంపాలని ఆదేశించారు. ఏఈవో పరశురాం బ్యాంక్ అధికారుల నుంచి రైతు వివరాలు సేకరించారు. పాస్‌బుక్కు లేకపోవడంతోనే రుణమాఫీ జాబితాలో పేరు రాలేదని బ్యాంక్ అధికారులు స్టేటస్ ఇచ్చినట్టు పరశురాం తెలిపారు. రైతు రాములు మాట్లాడుతూ.. తన పేరు మీద భూమి, పాస్‌బుక్కు లేకపోతే అప్పు ఎలా ఇచ్చారంటూ అధికారులను తీరును ప్రశ్నించాడు. తాను తీసుకున్న రుణం రూ.45 వేలను మాఫీ చేయాలని డిమాండ్ చేశాడు.



సాగుకు మళ్లీ రుణం తీసుకోవచ్చనుకున్నా..

కాంగ్రెస్ సర్కార్ రుణమాఫీ చేస్తే వర్షాకాలం సాగుకు పెట్టుబడికి ఉపయోగపడుతుందని ఆశించా. రుణమాఫీ ప్రకటన కోసం ఎదురు చూశా. కానీ తొలివిడత జాబితాలో నా పేరు లేదు. నా ఆశలన్నీ ఆవిరయ్యాయి. ఇగ సాగుకు ప్రైవేటుగా అప్పు చేయడమే గతి. దొడ్డు ధాన్యాన్ని సైతం ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందన్న నమ్మకం పోయింది. ఇగ మా కష్టాలు ఇలా కొనసాగాల్సిందే.

-మల్లవరపు భాస్కర్‌రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



సగం కూడా మాఫీ కాలే

నేను కొడకండ్ల మండల కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంకులో రూ.98,800 పంట రుణం తీసుకున్న. అందులో రూ.31,800 మాత్రమే మాఫీ అయినట్టు నా ఫోన్‌కు మెసేజ్ వచ్చింది. బ్యాంక్‌కు వెళ్లి తెలుసుకుందామంటే ఎవుసం పనులు చేస్తున్నం. మొత్తం రుణం మాఫీ అయింద్రో... లేదో తెల్వుతలేదు. కాకుంటే ఏం చేయాలో అర్థం కావడం లేదు.

-గుగులోత్ రవి, మద్దుల తండా, పెద్దవంగర మండలం, మహబూబాబాద్ జిల్లా



రూ.23 వేలకు 13వేలే అయ్యింది..

నేను 2022, జూలైలో తలమడుగులోని మహారాష్ట్ర బ్యాంకులో రూ.20 వేల పంట రుణం తీసుకున్నా. వడ్డీతోపాటు రూ.23 వేలు అయింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రుణమాఫీకి అర్హుడినే. బ్యాంకులో అడిగితే నా లోన్ ఖాతాలో రూ.13,433 జమ అయినట్టు అధికారులు చెప్పారు. ఇంకా రూ.10వేలపై స్పష్టత లేదు. బ్యాంకు, వ్యవసాయ అధికారులను అడిగినా మాకు తెలియదంటున్నారు.

- లింగాల దేవన్న, తలమడుగు, ఆదిలాబాద్ జిల్లా



మాఫీపై స్పష్టత ఏది?

మాది పాలకుర్తి నియోజకవర్గం దేవరుప్పుల. నేను ఇక్కడి యూనియన్ బ్యాంకులో లక్ష పంట రుణం తీసుకున్నా. మాఫీ లిస్టులో నా పేరు లేదు. బ్యాంకుకు వెళ్లి అడిగితే అధికారులు ఇచ్చిన సమాధానంలో స్పష్టత లేదు. ఏ షరతు లేకుండా మాఫీ చేస్తనే కాంగ్రెస్ ఇచ్చిన హామీ అమలు చేసినట్టవుతుంది. కాంగ్రెస్ పాలనలో రుణమాఫీ దేవుడెరుగు, రైతుబంధు కూడా బయ్యిల్లే.

-బూత్కూరు శ్రీ దేవి, దేవరుప్పుల, పాలకుర్తి నియోజకవర్గం, జనగామ జిల్లా



వడ్డీ వ్యాపారుల వద్ద అప్పు తేవాల్సిందే..

యాసంగి కాలంలో వేసిన పంట పండక పోవడంతో నష్టం వచ్చింది. వర్షాకాలం దిగుబడులను తక్కువగా పండింది బొండ్ల వడ్లే. సన్న వడ్లకే బోనస్ అని కాంగ్రెస్ ప్రభుత్వం మాట మార్చింది. రూ.లక్షలోపు రుణమాఫీ జాబితాలో నా పేరే లేదు. ఇంతవరకు వర్షాకాలం పంట పెట్టుబడికి రైతుభరోసా కూడా రాలే. మళ్లీ వడ్డీ వ్యాపారుల నుంచి అప్పు తెచ్చి పెట్టుబడి పెట్టాల్సిన కాలం వచ్చింది.

- రావి అరుణ, ముత్తినపల్లి, దమ్మపేట మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

ఉద్యోగుల బదిలీల్లో అక్రమాలు!

- నిబంధనలకు వ్యతిరేకంగా ట్రాన్స్‌ఫర్లు
- అనుమానాలు వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు
- బదిలీ ప్రక్రియ పునఃపరిశీలించాలి
- ప్రభుత్వానికి ఆర్థిక శాఖ డైరెక్టర్ వర్క్స్ అకౌంట్స్ బాధిత ఉద్యోగుల వినతి

ఉదాహరణ 1: హనుమకొండలోని మిషన్ భగీరథ కార్యాలయంలో పనిచేస్తున్న ఒక డీఏవో 8 ఏండ్ల వరకు ఒకే స్టేషన్‌లో పనిచేసినా బదిలీ జాబితాలోకి తీసుకోలేదు.



ఉదాహరణ2: పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ ములుగు కార్యాలయంలో ఉన్న క్లియర్ వేకెన్సీని వర్కింగ్ స్టేషన్ సర్వీస్ ప్రకారం సీనియర్ ఉద్యోగులకు చూపించకుండా మిషన్ భగీరథ వరంగల్ కార్యాలయంలో తక్కువ సర్వీసుతో పనిచేస్తున్న మరో డీఏవోకు కేటాయించినట్టు తెలిసింది.

హైదరాబాద్, జూలై 21 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని ఆర్థిక శాఖ డైరెక్టర్ వర్క్స్ అండ్ అకౌంట్స్ విభాగంలో జరిగిన ఉద్యోగుల బదిలీల్లో అక్రమాలు జరిగాయని పలువురు ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. ఈ విభాగంలో నిబంధనలకు వ్యతిరేకంగా బదిలీలు జరిగాయని అనుమానిస్తున్నారు. దాంతో తమకు అన్యాయం జరిగిందని వాపోతున్నారు. ఒక ప్రదేశంలో నాలుగేండ్ల సర్వీస్ పూర్తిచేసుకున్న ప్రతి ఉద్యోగిని బదిలీ చేయాలి. కానీ, డైరెక్టర్ వర్క్స్ అకౌంట్స్ కార్యాలయంలోని డివిజనల్ అకౌంట్స్ అధికారుల(డీఏవో) బదిలీల్లో సీనియారిటీని సక్రమంగా లెక్కించలేదని చర్చించుకుంటున్నారు. కొందరు ఉద్యోగులు ఒకే స్టేషన్‌లో 6-7 ఏండ్ల సర్వీసు పూర్తిచేసుకున్నా వారి వివరాలు పూర్తిగా సేకరించలేదని ఆరోపిస్తున్నారు. బదిలీ నిబంధన 40% పరిధిలోకి తీసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దాంతో ఒక ప్రదేశంలో తక్కువ కాలం పని చేసినా, తప్పనిసరి బదిలీల్లోకి వచ్చామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే, సీనియర్ ఉద్యోగులకు పూర్తి వేకెన్సీ చూపకుండా, తక్కువ కాలం పనిచేసిన జూనియర్ ఉద్యోగులకు ముందే కొన్ని వేకెన్సీలను రిజర్వ్ చేసి.. తమకు బదిలీ ఆర్డర్స్ ఇచ్చారని పేర్కొంటున్నారు.

వైద్యశాఖ బదిలీలపై సీఎం ఆరా!

- సీనియార్టీ, వేకెన్సీ జాబితాపై ఆరోపణలేంటి?
- ఒక్క వైద్యారోగ్య శాఖలోనే ఎందుకింత రచ్చ
- సమగ్ర నివేదికకు ఆదేశించినట్టు సమాచారం

హైదరాబాద్, జూలై 21 (నమస్తే తెలంగాణ): వైద్యారోగ్యశాఖలో జరుగుతున్న బదిలీల రచ్చపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరా తీసినట్టు సమాచారం. మిగతా అన్ని శాఖల్లో సజావుగా బదిలీలు జరుగుతుండగా, ఒక్క వైద్యారోగ్య శాఖలోనే ఎందుకు ఆందోళనలు జరుగుతున్నాయని ఉన్నతాధికారులను అడిగినట్టు తెలిసింది. రోడ్ల పైకి వచ్చి నిరసనలు తెలపడం, రోజుల పాటు బదిలీలు నిలిచిపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసినట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. అసలు ఏం జరుగుతున్నదో సమగ్ర వివరాలు సేకరించి, నివేదిక అందించాలని సీఎం ఆదేశించినట్టు తెలిసింది. వైద్యారోగ్య శాఖలోని ఇతర విభాగాల్లో బదిలీలు సాఫీగా సాగుతున్నాయని, డీపీహెచ్ పరిధిలో మాత్రమే రచ్చ జరుగుతున్నదని అధికారులు సీఎంకు తెలిపినట్టు సమాచారం. సీనియార్టీ జాబితాను ఇప్పటివరకు నాలుగుసార్లు రివైజ్ చేశారని, అయినా తప్పులు ఉన్నాయంటూ అనేక ఉదాహరణలు తమ దృష్టికి వచ్చాయని చెప్పినట్టు తెలిసింది. అధికారుల చేతివాటం, సంఘాల నేతల అడ్డగోలు ప్రమేయం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని సీఎంకు వివరించినట్టు సచివాలయ వర్గాలు తెలిపాయి. ఒక్క నర్సులే కాకుండా ల్యాబ్ అసిస్టెంట్ మొదలు డిప్యూటీ డైరెక్టర్ వరకు ఇదే తంతు కొనసాగిందని చెప్పినట్టు సమాచారం. దశాబ్దాలుగా హైదరాబాద్‌లో పాతుకుపోయిన వారిని బదిలీ చేయకుండా, అక్కడే రిటెయిన్ చేయడంపై దుమారం రేగిందని చెప్పారట. దీంతో తాను ఢిల్లీ నుంచి వచ్చేలోగా నివేదిక సిద్ధంగా ఉండాలని అధికారులను సీఎం ఆదేశించినట్టు సచివాలయ వర్గాలు తెలిపాయి.

చిన్నారుల వినూత్న నిరసన

- వీధికుక్కల నుంచి రక్షించండి
- రెండేండ్లుగా 75 మందికి గాయాలు
- కొంపల్లి కమిషనర్‌పై పీఎస్‌లో ఫిర్యాదు
- పేట్ బషీరాబాద్ స్టేషన్ ఎదుట నార్త్ ఎస్‌సీఎల్ కాలనీ బాలలు ప్లకార్డులతో ప్రదర్శన



పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ ఎదుట వీధికుక్కల బారుల నుంచి రక్షించండి... మహాప్రభో అంటూ ప్లకార్డులు పట్టుకొని నిరసన వ్యక్తం చేస్తున్న కొంపల్లి మున్సిపాలిటీ నార్త్ ఎస్‌సీఎల్ కాలనీ చిన్నారులు

కుత్బుల్లాపూర్, జూలై 21: 'కాలనీలో వీధి కుక్కల బెడద తీవ్రమైంది.. రోడ్డుపై వెళ్లాలంటేనే భయమేస్తుంది.. ఇప్పటికే రెండేండ్లలో ఎందరో మా తోటి బాలలు కుక్కల దాడుల్లో తీవ్ర గాయాలపాలయ్యారు.. అయినా మా కాలనీ అధికారులు పట్టించుకోవడం లేదు.. రేవంత్ అంకుల్ మీరే మమ్మల్ని కాపాడండి.' అంటూ కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని నార్త్ ఎస్‌సీఎల్ కాలనీ చిన్నారులు వేడుకుంటున్నారు. వీధి కుక్కల బెడదను తట్టుకోలేక బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్న ఆ చిన్నారులు పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ మెట్లెక్కారు. కొంపల్లి మున్సిపాలిటీ కమిషనర్ శ్రీహరిపై ఏకంగా పోలీస్‌స్టేషన్‌లో లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. సీఎం రేవంత్ అంకుల్ మీరైనా స్పందించండి.. కొంపల్లి మున్సిపాలిటీలో వీధికుక్కల స్వైరవిహారానికి అడ్డుకట్ట వేయండి.. మా ప్రాణాలకు రక్షణ కల్పించండి.. అంటూ ప్లకార్డులను చిన్నారులు ప్రదర్శిస్తూ తమ గోడు వెళ్లబోసుకున్నారు. స్థానిక అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.

పలువురు బాలలకు తీవ్రగాయాలు

కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని నార్త్ ఎస్‌సీఎల్ కాలనీలో రెండేండ్ల నుంచి సుమారు 75 మందికి పైగా బాలలు, వృద్ధులు, మహిళలు తీవ్రగాయాల పాలయ్యారని పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ ఎదుట కాలనీవాసులు, చిన్నారులు తెలిపారు. ఓ చిన్నారిని కరిచిన కుక్కను తరమబోయిన తల్లిపై దాడి చేసిందని, పరిగెత్తుకుంటూ ఇంట్లోకి వెళ్లినా వెంబడించి మరీ కరిచిందని వారు తెలిపారు. బతుకుదెరువు కోసం వలస వచ్చిన ఓ కార్మికుడి ఐదేండ్ల కూతురు గుడిసె బయట ఆడుకుంటుండగా వీధికుక్కలు కర్కశంగా దాడి చేయగా ముదిరెయ్యి, ముడి కాలు తీసేయాల్సి వచ్చిందని వివరించారు. ఓ బాలుడి ముఖం ప్లాస్టిక్ సర్జరీ చేయాల్సి వచ్చిందని, నడుచుకుంటూ వెళ్తున్న మరో వ్యక్తిపై దాడి చేయగా కుడికాలు తొడభాగాన్ని పీకిన ఘటనలు చోటుచేసుకున్నాయని చెప్పారు. వీధి కుక్కల బెడదపై అనేకమార్లు ఉన్నతాధికారులు, కొంపల్లి మున్సిపాలిటీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ సమస్యపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించి వీధికుక్కల బారి నుంచి కాపాడాలని చిన్నారులు వేడుకుంటున్నారు.

'డబుల్' ఇండ్లల్లోకి ప్రవేశం

- పోలీసులతో గుడిసెవాసుల వాగ్వాదం
- అంబేద్కర్‌నగరలో ఉద్రిక్తత
- తహసీల్దార్ హామీతో ఆందోళన విరమణ

హనుమకొండ, జూలై 21: హనుమకొండ బాలసముద్రం పరిధిలోని అంబేద్కర్‌నగర్‌లో గల డబుల్ బెడ్రూం ఇండ్ల తాళాలు పగులగొట్టి పేదలు అక్రమంగా ప్రవేశించారు. ఆదివారం వారు ఇండ్లను శుభ్రం చేసుకున్నారు. తమకు ఇండ్లు కేటాయించే వరకు ఇక్కడి నుంచి వెళ్లేది లేదని పట్టుబట్టారు. విషయం తెలుసుకున్న సుబేదారి పోలీసులు గుడిసెవాసులకు సర్దిచెప్పే ప్రయత్నం చేసినా వినలేదు. వారిని ఇండ్ల నుంచి బయటకు పంపించడంతో అక్కడే వర్షంలోనే బైఠాయించారు. ఇండ్ల నిర్మించి ఐదేండ్లు అవుతున్నా లబ్ధిదారులకు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఏడు నెలలు గడిచినా ఇప్పటివరకు ఇండ్లు పంపిణీ చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హనుమకొండ తహసీల్దార్ అక్కడికి చేరుకొని విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.



హనుమకొండ అంబేద్కర్ నగర్‌లో డబుల్ బెడ్‌రూం ఇండ్ల ఎదుట ధర్నా చేస్తున్న గుడిసెవాసులు

పీడిత ప్రజావాణి పోరు గర్జన
మహాకవి దాశరథి



తెలంగాణ ఆత్మగౌరవ కవిత్వంతో ఆధునిక తెలుగు సాహిత్యాన్ని తేజోవంతం చేసిన మహా కవి దాశరథి కృష్ణమాచార్యులు. దాశరథి వ్యక్తిత్వం హిమశిఖరం. దాశరథి కవిత్వం ఒక అగ్నిగుండం. ప్రజావిముక్తి ఉద్యమంలో ఉద్భవించిన అగ్నిపర్వతంలా ఆయన కలం మిత్తి గరమిత్తి గర్జించారు. వైతాళికగీతాల ఆతో భూగోళానికి అగ్నిపెట్టి తిమిరంతో సమరం సాగించారు. 'పీడిత ప్రజావాణికి మైక్ అమర్చ' కోటి రత్నాలవీణ శ్రుతితో కావ్యగానం చేశారు.

'ఏ కంటిలోనూ కన్నీటి చుక్క కనిపించని ఆదర్శ సమాజం రావడమే ధ్యేయం కావాలని' పిలుపునిచ్చిన దాశరథి ఈ సమున్నత ఆశయసాధన కోసం తన సాహిత్యాన్ని అంకితం చేశారు. పద్యం, గేయం, వచన కవిత, అనువాదం, రుబాయీలు లాంటి భిన్న ప్రక్రియల్లో దాశరథి మిన్నగా రాణించారు. ప్రాంతదర్శి కావడమే క్రాంతదర్శి కాలేరు అన్నట్టుగా, తన ప్రాంత వైశిష్ట్యం, భౌగోళిక, సాంస్కృతిక వైభవ ప్రాభవాలను కవిత్వంలో దాశరథి రసరమ్యంగా రాశిపోశారు. వాటిగాంచిన తెలంగాణ ప్రతిష్ఠను సగర్వంగా చాటిచెప్పారు.

సంప్రదాయ వైష్ణవ కుటుంబంలో జన్మించిన దాశరథి, సాయుధ విప్లవ పోరాట స్ఫూర్తితో పల మత పరిమితులను ఛేదించుకొని ప్రగతిశీల పథంలో ముందుకు సాగిపోయారు. నిజామాంధ్ర మహాసభ, హైదరాబాద్ రాష్ట్ర కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీ వంటి సంస్థల సాంగత్యంలో ఆనాటి నైజాం రాజ్యంలో జాగీర్దారుల, జమీందారుల దౌర్జన్యాలను, రజాకారుల రక్తదాహాన్ని ఎదిరించి సాంస్కృతిక సమరం చేశారు. నిజాం నియంతృత్వ ధోరణికి, దమననీతికి వ్యతిరేకంగా చిన్నవయస్సు ప్రాయంలోనే దాశరథి పదునైన పద్యాస్త్రాలను సంధించారు. కవి సమ్మేళనం జరుగుతున్న సభా వేదికపై శత్రువుల తలలదిగ్గేలా లెక్కచేయకుండా ఆ నిప్పు రవ్వల నడుమ నిలబడి వీరోచితంగా కవితా పఠనం చేసిన ధీరోదాత్తుడు దాశరథి. జాతీయోద్యమం, తెలంగాణ సాయుధ పోరాటాల ఎదుకతో దేశభక్తిని, నిజాం రాష్ట్ర ప్రజల దాస్య విముక్తిని, శ్రమజీవుల త్యాగాలను దాశరథి అద్భుతంగా కవిత్వీకరించారు. రైతు కూలీల కష్టనష్టాలను వేయి కన్నులతో పరికించి వారి కన్నీటిని కలం గుండెల్లోకి వొంపుకొని కావ్యాలు రాశారు. 'ఆనాడుకికి అగ్ని శ్రీనాథుడికి' అనాదిగా సాగుతున్న అనంత సంగ్రామాన్ని వర్ణించారు. దీవ్యలను దయ్యాలను వేదనను, దనరాజుకు, రారాజుకు ఓడనని, సాహసోపేతంగా దాశరథి ప్రకటించారు. 'దనవంతుల కనక సౌధాలకేనతం వజ్రీ నిర్మిచిన అరుదు గుడిసె గోడను' అని లేమికి ఎదిరించగా దారిచూపు చేశారు. నిరుపేదల స్వేదంలోనే ప్రపంచం ఉన్నదని నిర్ధారించారు. చింతల తోపులో కుసిని దినములను తడిసి ముద్దయిపో తున్న బాలింత ఒడిలోని పసిబిడ్డ కోసం రుద్రవీణపై విద్యుదగ్ని గీతాలను ఆలపించారు. మట్టి తట్ట నెత్తిన పెట్టుకొని మండుటెండలో ప్రయాస పడుతున్న కూలీ తల్లి కోసం ఆరుణ తరుణాక్షరాల పద్యాలు కూర్చారు. ఎంగిలి మెతుకుల్లో ముందుకుపోతే ఆకలి కొక్కులను, చింకి పాతల్లో వేడియున్న దిగంబర దేహాలను సమాదరించి తన అక్షరాల నీడలో సేద తీర్చారు. 'తరతరాల పేదల త్యాగాల పంటను' దిగమింగిన దగాకోరు రాజకీయాలను నిరసించారు. ఈ విధమైన సృజన గరిమతో నిజమైన ప్రజాకవిగా దాశరథి ప్రఖ్యాతిగాంచారు.

ప్రజా పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొనడం వల్ల మిగతా కవుల కంటే దాశరథి ప్రజావేశమైన సాహిత్యాన్ని సృష్టించారు. విభిన్న సామాజిక శ్రేణుల ప్రత్యేక సమస్యలపై కూడా దాశరథి దూఫు సారించి తదనుగుణంగా రచనలు చేశారు. 'కులమతాల సుడిగుండాల' వల్ల సంభవించే సామాజిక ప్రమాదాలను గురించి దాశరథి హెచ్చరించారు. 'నాకులమే ధ్రువమా యేయుగా? నా మతె మెయ్యుంటిమా యేయుగా?... లేక్షరి, ద్వాళిని యే కులంబాకులమే మహిమయు' అని సమానత్వ సందేశాన్ని అందించారు. మిసిసిపీ విశ్వ విద్యాలయంలో తొలి నీగ్రో విద్యార్థుడు జేమ్స్ మెరిడిత్ పై 'నీలి రక్త' కవితతో దాశరథి నీరాజనాలు పలికారు. 'నలుపు లోంచి నవ నాగరికత ఉద్భవిస్తున్నది/ నలుపులోంచి వెలుతురు వెలిస్తుందని' అజరామర వర్ణాల్లో విశ్వజ్యోత్స్నంగా వెల్ల వెత్తుతున్న ప్రతిఘటనాత్మక చైతన్యాన్ని అక్షరబద్ధం చేశారు. 'ఇక్కణ నడుమమ్ములవారు, మనుష్యులోకంచే తెల్లని వాడు', హింసను వదంచిన వాడు, శాంతిపై జన్మినవాడు, తెల్లని విషమ్ముపైన విరుచుకునే వాడు' నీలిరక్త ఆని నల్ల జాతీయుల బహుమతిని ఘనతను పోతన పదృశంలో దాశరథి తీయటిట్టి రేశారు. వర్ణాంతర వివాహాలు ఎంత ఎక్కువగా జరిగితే అంత కులతత్వం నశిస్తుందని, మతాంతర వివాహాలు కూడా ప్రోత్సహించాలని ఉదారంగా జ్యోతి ప్రబోధ ఇచ్చిన మందుగ్యాంలో దాశరథి సైన్యానికలు. స్త్రీలను గౌరవించని జాతి అధోగతి చెందుతుందని ఆయన స్పష్టం చేశారు. మహా బోధి, మహా పరినిర్వాణం అనే రెండు నాటికల్లో దాశరథి బుద్ధుని సమతాదర్శాన్ని, కారుణ్య తత్త్వాన్ని ప్రదర్శించారు. 'మానవతే బుద్ధమూర్తిని మరిచి పోదగునే' అని కీలకంగా ప్రశ్నించారు.

అనవద్యమైన కళాత్మకంతో దాశరథి తెలుగు పద్యాన్ని కదం తొక్కించారు. ఫ్యూడల్ వ్యవస్థకు ప్రతీకగా నిలిచిన పండితుల నిగాఢ సందేశం ఎదురొచ్చిన పద్యాన్ని, తన పెన్ను బలంతో దాశరథి ప్రజాస్వామ్య భావాల ప్రచారానికి వాహికగా మార్చారు. 'గుండెదడలో గడారులు గుబేలుమనని రాయలాలి, కృష్ణ నరులలకు హేతువు చేస్తూనే ఆయన ప్రతి పద్యాన్ని జలజారి వైభవం తోతే తిర్చిదిద్దారు. వచన కవిత్వంలో శ్రీశ్రీ పలికించిన ఒడుపులు మాత్రాచందో పదతిని దాశరథి పద్య కవిత్వంలో ప్రతి బాచంతంగా పలికించారు. వచన కవిత్వంలో ఎక్కువగా కనబడే సౌందర్యోపేతమైన వ్యక్తీకరణలతో తెలుగు పద్యానికి కొత్త సొబగులద్దారు. 'గిరిగిరిన గద్దెపోరే, మత్యులపోచు పాయి/ మన్ను కుదినిన గొర్రెలు, కన్నులనో/ వేడి అశ్రువు గిరిచెను ఛార కలిత్ర ఓడిపోయిను' అంటూ ప్రతీకాత్మకంగా ఆత్మాధునిక అధివ్యక్తితో ప్రజాపోరాట విజయాన్ని దాశరథి అద్భుతంగా కవిత్వీకరించారు. రెండు వందల ఏండ్ల చరిత్ర పుటలు కన్నుకొని యున్న గాడాంధకారం, తూరుపు మిట్ట నుంచి, పారి వచ్చిన వెలుతురు వాగులో కొట్టుకొని పోయిందని స్వేచ్ఛా భారతాన్ని కమనీయంగా కీర్తించారు. ఉర్దూ భాషా పదజాలంతో నాజూకైన కవ్య కాలు ఆయన పద్యానిర్మాణ శిల్పంలో అపురూపంగా ఒదిగిపోయాయి. 'నిష్పా స్పర్తలు' లాంటి నిసర్గ సుందరమైన తెలంగాణ పలుకుబడిని తన పద్య పల్లకిలో దాశరథి ఊరేగించారు.

సమకాలీన కవుల విశిష్టతను, వారి ప్రత్యేక స్థానాన్ని దాశరథి నిజాయితీగా అంచనావేశారు. 'జాషువా గారితో ఖచ్చితమైన కళాఖంలోని తెలుగు సాహిత్యం ఒక కొత్త మలుపు తిరిగింది' (మహాకవి జాషువా వ్యక్తిత్వం కవిత్వం – డాక్టర్ ఆర్.ఆర్ సుందర రావు పరిశోధన గ్రంథం ముందుమాట) అని పలికిన దొడ్డతనాన్ని సత్యసమ్మతంగా ఆవిష్కరించే ఉదాత్త సంస్కారం దాశరథి తప్ప మరెవరికుంటుంది. మఖ్దూమ్ మొహియుద్దీన్, కాళోజీ, వట్టికోట, సి.నారాయణరెడ్డి తదితర కవుల గొప్పతనాన్ని కూడా దాశరథి సమున్నతంగా విశ్లేషించారు.

'తెలంగాణ భవదీయ పుత్రములలో తీయ్యింపు వైద్యవ్య సంచలనమ్మూరక పోవలేదని' సగౌరవ స్వర్ణం సాదపమపుతుందని నాడే దాశరథి ఊహించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర పరాలను సాకారమైనందున కలతరుణంలో ఈ తెలంగాణ సోయికి మూలమైన దాశరథి కవిత్వం అజరామరం.



డాక్టర్ కోయి కోటేశ్వర రావు
94404 80274
(వ్యాసకర్త: తెలుగు శాఖ అధ్యక్షులు, ప్రభుత్వ సిటీ కళాశాల)

'అగ్నిధార'లు కురిపించిన
అక్షర పయోనిధి



నా అచ్చయిన పుస్తకాలలో మొట్టమొదటిది 'అగ్నిధార' సాహితీ మేఖల పక్షాన 1949లో అచ్చయింది. సాహితీ మేఖల చాలామంది కవులను సృష్టించింది. సాహితీ మేఖల సభ్యులు నల్లగొండ ప్రాంతంలో కవి గంచిన సంచలనం ముందునానికి. సభలు, సమావేశాలు, ఉత్సవాలు, ఊరేగింపులు, సన్మానాలు, సత్కారాలు... ఇల్లా వాటికి మరచి నిలల తరలిన కవులు ఆ ప్రాంతాల్లోనే గొప్పలు జరుపుతూ కాల్గేపం చేసేవారు. అగ్నిరాకాల కవులూ ఒకరినొకరు ఆదరించుకో వడం, ఒకరి రచనను విని ఒకరు ఆనందించడం వుండేది. ఒకళ్ల ఆగ్ని కురిపిస్తే, ఒకరు వెన్నెల వెదజల్లేవారు. ఒకరిది గంగా ప్రవాహం అయితే, ఒకరిది సెలయేరు. ఒకరు ఝంఝామారుతం అయితే ఒకరు మలయానిలం... ఒకరు ఇంద్రకార్ముకాన్ని గూర్చి వ్రాస్తే ఒకరు కుసుమశ్రేణి గురించి వ్రాసేవారు. దేవులపల్లి రామానుజరావు చక్కని కవి. అందుకే ఆయన పద్యతోరణమే సాక్షి. నిర్గుణిక భాద్రమరావు ఉత్తమ పద్యాలు వ్రాసే శ్రావ్యంగా చదివేవాడున్నారు. దవళ శ్రీనివాసరావు చాలా రాశారు. పులిజాల హనుమంతరావు ఎప్పుడూ నాతో సాహిత్య చర్చలు చేస్తూ ఉండేవారు. గడియారం రామకృష్ణ శర్మ కంఠం ఎత్తి కావ్యం ఆలపిస్తే వేలాది సభా సదులు మంత్రముగ్ధులై వినేవారు.

– దాశరథి



దాశరథి తన 'అగ్నిధార' కావ్యాన్ని వట్టికోట ఆళ్వారుస్వామికి అంకితమిచ్చారు. ఈ సందర్భంగా దాశరథి వట్టికోట గురించి ఇలా అంటారు.

మిత్రుని కోసం కలము
ఖడ్గముగా
మలచిన పర్వతుడు ఆళ్వార్
ఆతనికే సార్థకమైన జీవితం
ఆతనికే అగ్నిధార అంకితం

దాశరథి, వట్టికోట 1948లో మూడు నెలలు నిజామాబాద్ సెంట్రల్ జైలులో ఉన్నారు. ఆయనతో మైత్రికి చిహ్నంగా ఈ 'అగ్నిధార'ను అంకితం చేశారు. సుప్రసిద్ధ సాహిత్యవేత్త సన్నాని వట్టికోట అన్నారు. అందుకే దాశరథిని 'కవితా పయోనిధి' అని వట్టికోట సంబోధించేవారు.

నల్లగొండ జిల్లా చందుపట్ల ప్రాంతంలో 1934లో అంబటిపూడి వెంకటరత్నం శాస్త్రి స్థాపించిన 'సాహితీ మేఖల' ఎందరినో ప్రభావితం చేసింది. ఈ సంస్థకు పట్టుగొమ్మల్లాంటి వారిలో దవళ శ్రీనివాసరావు, పులిజాల హనుమంతరావు, నిర్గుణిక భాద్రమరావు, మఠ్యల సత్యనారాయణ, పులిజాల గోపాలరావులతో పాటు దాశరథి కూడా ఉన్నారు. దాశరథి 'అగ్నిధార' అయితే దవళశ్రీ 'అమృతధార' అని చెప్పుకొంటారు. సాహితీ మేఖలతో సాన్నిహిత్యం పెంచుకున్న దాశరథి నాడు వెలువడిన మాతృభూమి, ప్రజామిత్ర, గోల్కొండ, సారథి, అభ్యుదయ, విశాలాంధ్ర వంటి పత్రికలలో ప్రచురితమైన కవితలన్నీ సంపుటీకరించి 'అగ్నిధార' పేరుతో సాహితీ మేఖల అచ్చేసింది. ఈ పవిత్ర కార్యానికి ప్రధాన కారకులు దేవులపల్లి రామానుజరావు.

'మునిలీ నిక్కకు రారాజకుబు దక్కునే' అని నిజాంను నిలువెల్లా వణికించిన ఉద్యమకవి దాశరథి. 'తెలంగాణము రైతుదే' అని ఘంటాపథంగా ఎలుగెత్తి చాటిన ధీరుడాయన. రుద్రవీణను మీటి, అగ్నిధారలు కురిపించిన అభ్యుదయ కవి తిమిరంతో సమరం చేసిన దాశరథి ఎప్పటికీ చిరస్మరణీయుడే.



పున్న అంజయ్య
9396610639

విప్లవధార అగ్నిధార జేజేలు

అందరు మెట్టిక్కి సుఖపడాలనుకుంటారు
పూలపడమై వెలసాలనే అనుభవిస్తుంటారు కానీ
పీడితుల కలంగా అవతారాలను వినిచిని
ప్రజాకంటక పీడకులని ఎదిరించిన సాహసి
నవాబుల నిలువెత్తు రావరికాల దాస్యాల
దజ్య రాజులను దేశ్‌ముఖ్ దొరల అకృత్యాలు
దిక్కులదిరేలా పద్యమై గర్జించారు
నా తెలంగాణ కోటి రత్నాల వీణై విప్లవించారు

తెలంగాణ కోసం తపించిన వడిని
ఒరే పీశాచమా! నీ రాచరికం సమాధేనని సవాలిసిరాడు
నిజామునే ఎదిరించిన ఖుద్ధిత్
బంధీఖానాలో హింసలు
హత్యల సన్మానాలైనా
కవన పయోనిధిని మరణం లేదు
చీకటి కారాగారంలో
కదులుతున్న ఉక్కు సంకెళ్లు
బొగ్గే సుద్దముక్కై జైలుగోడల
నిండా సత్యాల్లాని అక్షరాలు
నై తెలంగాణ అంటూ
ఖాన్యమై మండిన ఉద్యాన్యాలు
నిజాం నిరంకుశ గుండెల్లో పెనుమంటలు

తెలుగుకు తావే లేదన్న కత్తుల బోనులో
తెలంగాణ రచయితల సంఘం తొలి పేరుమై
ఊరు వాడలు ఉత్తేజ కవితమై
తెలుగు వెలుగును వేదనికి ఎలుగెత్తి
బహుభాషా సాంస్కృతిక సేవల ప్రవహించాడు
శతకాల రుబాయీలు పద్యాలు నాటికలు
పాటలు పీఠికలు గేయాలు
నేలంతా మేలుకొలుపు
గజల్ ప్రక్రియలో తొలి పాదమై
అనుపజలంలో వెల్లివిరిసిన తేట తెలుగుదనం



వనపట్ల సుబ్బయ్య
94927 65358

అనితర సాధ్యం



తెలంగాణ గడ్డపై చిన్నగూడూరులో
చిగురించిన కవి సింహమా!
నిను బోసిన రాజులేరి
నూనూగు మీసాలపుడే
నిజాం పిశాచాన్నే నిలదీసిన
నిలువుటద్దం నీవు

అగ్నిధారను సృష్టించి
రుద్రవీణ మోగించి
ఆలోచనలు వెలిగించి
పునర్నవం పుట్టించి

నిజామాబాద్ చెరసాలలో
'నా తెలంగాణ కోటి రత్నాల వీణ'
అని అమృతాభిషేకం చేసిన
అక్షర కవి!

రారా కృష్ణయ్య దారా కృష్ణయ్య
తెలంగాణ తేరా కృష్ణయ్య అన్న నీ
సంకల్ప బలం, ఆవేశం, ఆత్మ
మానం, అనితర సాధ్యం...



యెనుగందుల శంకర్
9440747614

కవితా ఖడ్గం

స్వేచ్ఛ ఆకాశపు
నిండా కమ్ముకున్న
నియంతృత్వపు మేఘాలతో
ముసిరి (అ)రాచరికం
జులుం కొరుతున్న వేళ...

అతడు
దిక్కార స్వరంతో
పిడికిలి ధైర్యపు అక్షరాలను
ఈ నేల గుండెల్లో విత్తి,
'అగ్ని ధార'లై కురిసి
తిరుగుబాటు వసంతాలను రచించాడు

ఖైదీ చేసి
కారాగారాలలో ఉంచిన
బొగ్గుతో గోడల మీద
కవితా ఖడ్గాలను దూసి
నేల తనువును ఎరుపు చేసిండు

కలంతో
చీకటి కుటుంబత్తువు పాడిడి
వెలుగు గుమ్మాల ముందు
'రుద్రవీణ'ల తంత్రుల నాదమయ్యిండు

ఆ చల్లని సముద్ర గర్భం
దాచిన బడబానల
గోసను, బాధను,
శ్వాసను వినిపించిండు
కావ్య పరిమళాలను విశ్వాన వెదజల్లిండు
కీర్తి శిఖరాలను అధిరోహించిండు

అభ్యుదయ పథంలో
అలుపెర్గని పాలి,
స్వాప్న పతాకమై నిలిచిండు

'నా తెలంగాణ కోటి రత్నాల వీణ' అంటూ
జాతి జనుల గుండె దివ్వెపై
నిత్యం మార్మోగుతుండు



చిక్కొండ్ర రవి
95023 78992

ఆ చల్లని సముద్ర గర్భం

కలం యోధుడా... కావ్య ధీరుడా...
మహాకవి పయోనిధి దాశరథి.. శరథి.. రథి...!

నీ కల నవలోకం నీ కళ అవలోకనం
నీ వాక్యమే శరం నీ వ్యాఖ్యానమే వరం

ఓ అరాజకాల ప్రభుత్వ ఓ ఆకాంక్షల వాడి ప్రవక్త
నీ చేతిలో బొగ్గు ముక్క నినాదమై మండే అగ్ని చుక్క

నీ జననం తెలంగాణ నీ పయనం రుద్రవీణ
నీ కవనం అగ్నిధార నీ మరణం అశ్రుధార

ప్రగతిబాట నీ ఆకులు జగతికోట నీ గొడుగు
తెలుగుదనపు గిడుగు అక్షరజ్యోతి పిడుగు

ఓ గజల్ కావ్య రుబాయీ గాలిబ్ గీతాల బాబు
మహాంధ్రోదయ తురాయి మహోద్యమ సిపాయి

నీ తిమిరంతో సమరం తేనెబారు తెలుగుదనం
నీ అభిమాన పునర్నవం ఆలోచనల వెలుగు వనం!

ధ్వజమెత్తిన ప్రజాగొంతు కవమెత్తిన శ్రీమంతు
అనవరత నిజాం అహం గర్జించిన కవి సింహం

కవన కవితా పుష్పకం యాత్రాస్మృతుల మస్తకం
మిన్నేటి పొంగుల దీప్తి ప్రబంధ నారసి అక్షర స్ఫూర్తి

నీ బాల గేయాల భవిత దీప సన్నిధి బాధ హృదయ గీతి
నీ ఆలోచనా లోచనాల అగ్ని స్తుతి అమరిత సంకల్ప స్మృతి



డాక్టర్ కటుకోజ్వల రమేష్
99490 83327



పోరుకవికి వందనాలు

వందనాలు వందనాలు
మహాకవికి వందనాలు
దాశరథికి వందనాలు
జోహారు జోహారు
విప్లవ కవి చిరించిన జోహారు
విశాల హృది ధీశాలికి జోహారు
ఉగ్రపాల వంతం
నిగ్రహీయ నైజం
ఆ నిరంకుశ నైజాము
మెడలు వంచు ధైర్యం
పీడితులకు తాడితులకు
అండ నిలుచు స్థైర్యం
భూస్వాముల కక్షలు
తెగటార్చు ఖడ్గం
కవనంతో కదాశు
కల్లోలం జాజులు
గుండుపెరుదు
గుండె నిలుపు తేజం
ప్రాణమంటే తృణము
తన శ్వాసే రణము
మరణమంటే లేదు భయం
అండ నిలుచు అభయం
ఉగ్ర పాల వంతం
నిగ్రహీయ నైజం
నిరంకుశ నైజాం
మెడలు వంచు ధైర్యం
పంచెపొయ్యేళ్ల యువకుడు
సాహిత్య వాల్మీకోత్సవ
ఓరుగల్లు సభలో
గాండ్రించిన వైనం
ఉరితీసి చిరిగతనం
సూదిపోసే ధైర్యం
రణాకార్లలో రండధైర్యం
ఉద్యమానికి ఊపిరైన
గొంతెత్తిన వీరుడు
చరితకెక్కిన మాటలు
సంకెళ్లకు వెరువక
జైలులోని చిగురక
ఉగ్ర పాల వంతం
నిగ్రహీయ నైజం
ఆ నిరంకుశ నైజాము
మెడలు వంచు ధైర్యం
అగ్నిధార నిప్పు కణిక
నిప్పు లేక జగమున
నియంత అంతమిక
రుద్రవీణ తంత్రులు
మీటి హృదయ తంత్రులు
పాడే విప్లవ గీతికలు
తిమిరంతో సమరం
నవోదయ గగనం
ఉషోదయ కిరణం
ఎక్కుపెట్టే రణశరం
చేల పాటల కాకాని
వీసలకెంతో అధిపతి
సాహిత్యపు శిఖరం
లోతైన భావ గర్భితం
పూరించే సమర శంఖం
ఉద్యమ ఉగ్ర సింహం
నల నల మండే రక్తం
ఉగ్ర పాల వంతం
నిగ్రహీయ నైజం
ఆ నిరంకుశ నైజాము
మెడలు వంచు ధైర్యం
ఇదే ఇదే నివాళి
శత జయంతి సంబరానికి
దిగ్విజయ అందారానికి
తెలంగాణ విప్లవకవికి
మానవీయ మహాకవికి
మన దాశరథికి



మర్రి బాల్ రెడ్డి

దాశరథి

నీ కలంతో
అగ్నిధార పలికి
అక్షరాలను ధారపోసి
రుద్రవీణతో
స్వరాలను సృష్టించి
మహాంధ్రోదయంతో
ఉషోదయాన్ని
నీ ఆలోచన లోచనంతో
అమృతాభిషేకం చేసినవ్

కారు చీకట్లలో కమ్ముకున్న
తెలంగాణ ప్రజలను
తిమిరంతో సమరం చేయించినవ్

పునర్నవంతో
పునర్జన్మం చేసిన
మహాకవి దాశరథి



స్రవంతి మహిపాల్
94923 05647


ములుగు జిల్లా వాజేడు-గుమ్మడిదొడ్డి ప్రధాన రహదారిపైకి చేరిన గోదావరి వరద


జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల-రామకిష్టాపేట గ్రామాల మధ్య తెగిన పలివాగు తాత్కాలిక రోడ్డు

వానకాలం

	గరిష్ఠం	కనిష్ఠం
ఆదిలాబాద్	31.9°c	23.5°c
హైదరాబాద్	30.8°c	23.6°c
ఖమ్మం	29.0°c	25.0°c
కరీంనగర్	29.0°c	25.0°c
వరంగల్	27.0°c	23.0°c
నల్లగొండ	27.0°c	21.4°c
మహబూబ్‌నగర్	26.1°c	22.3°c
రంగారెడ్డి	25.7°c	21.5°c
నిజామాబాద్	25.4°c	22.9°c
మెదక్	25.3°c	21.8°c

విడువని వాన

రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు

పొంగుతున్న వాగులు, చెరువులు, చెక్‌డ్యాంలు • లోతట్టు ప్రాంతాలు జలమయం, తెగిన రోడ్లు
గ్రామాల్లో నిలిచిపోయిన ప్రజల రాకపోకలు • సింగరేణి కారిడార్‌లో ఆగిపోయిన బొగ్గు ఉత్పత్తి

న్యూస్‌నెట్‌వర్క్, జూలై 21 (నమస్తే తెలంగాణ): బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా తెలంగాణ వ్యాప్తంగా మూడు రోజుల నుంచి వర్షాలు విడువకుండా కురుస్తున్నాయి. ఆదివారం కూడా పలు జిల్లాల్లో ఎడతెరిపిలేని కుండపోత వర్షం కురిసింది. ఆయా జిల్లాల్లోని చెరువులు, కుంటలు, చెక్‌డ్యాంలు భారీగా వరద నీరు చేరడంతో మత్తళ్లు పోస్తున్నాయి. గ్రామాలు, పట్టణాల్లో వరద దాటికి అంతర్గత రోడ్లు తెగిపోయి ప్రజల రాకపోకలు నిలిచిపోయాయి. లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు చేరి స్థానికులు ఇబ్బందులు పడ్డారు. పలు గ్రామాల్లో వర్షాలకు ఇండ్లు తడిసి కూలిపోయాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో వర్షం దంచికొడుతున్నది. మూడు రోజుల క్రితం మొదలై వదలకుండా కుండపోత పోస్తున్నది. కోనరావుపేట మండలం మామిడిపల్లిలో పాముగారి రమేశ్ పెంకుటిల్లు కూలిపోయింది. మల్లాపూర్ మండల కేంద్రంలో దామెర నరేశ్ ఇల్లు కూలిపోగా తహసీల్దార్ వీర్‌సింగ్ పరిశీలించారు. మంథని మున్సిపాలిటీ పరిధిలోని బోయినిపేట(తెనుగువాడ)లో కుంట సమ్మక్క, సందీప ఇల్లు కూలిపోయింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను ముసురు వాన వీడటం లేదు. కుండపోత వానలతో ప్రాణహిత, గోదావరి నదులకు వరద పోటెత్తుతున్నది. ఓసీపీల్లో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. చింతలమానేపల్లి మండలం డబ్బా గ్రామ పంచాయతీ పరిధిలోని బాలెగూడలో రోడ్డు బురదమయం కాగా.. గ్రామస్తులు వరి నాటు వేసి నిరసన తెలిపారు. చింతలమానేపల్లి మండలంలోని దిందా-కేతిని వాగు ఉప్పొంగడంతో దిందా ప్రజలు మూడు రోజులుగా జలదిగ్బంధంలోనే ఉన్నారు. కొండపల్లి గ్రామంలో గొల్లవాగుపై శివలావుపల్లిలో ఉన్న లో లెవల్ వంతెనలో కోత పడి మృతి చెందింది. సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాల్లో ఎడతెరిపిలేకుండా వర్షాలు పడుతుండటంతో సింగరేణిలోని 20 ఓసీపీల్లో బొగ్గు ఉత్పత్తి, ప్రైవేట్ కాంట్రాక్టు సంస్థలకు అప్పగించిన మట్టి తవ్వకాలు, రవాణా పూర్తిగా నిలిచిపోయాయి. శ్రీరాంపూర్ ఏరియాలో 5 రోజుల్లో రూ.4.5 కోట్ల నష్టం వాటిల్లినట్లు అధికారులు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు జనజీవనం స్తంభించింది. లో లెవల్ కల్వర్టులపై నుంచి వరదనీరు పెద్ద ఎత్తున ప్రవహిస్తుండటంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. గొర్లవీడు, టేకుమట్ల, ఓడేడుతోపాటు బూర్నపల్లి, కిష్టంపేట మధ్య మానేరు వరద ఉధృతికి తాత్కాలికంగా వేసిన మట్టి రోడ్డు కొట్టుకుపోయింది. పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. భూపాలపల్లి మండలం మోరంచపల్లి సమీపంలో మోరంచ వాగు ఉధృతి రోజురోజుకూ పెరుగుతున్నది. మొదటి ప్రమాద హెచ్చరికను దాటి ప్రవహిస్తున్నదని, వరద ప్రవాహం ఇలాగే కొనసాగితే లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురయ్యే అవకాశం ఉందని, ప్రజలు పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి ఓసీ-2, 3 గనుల్లోకి భారీగా వరద నీరు, మట్టి చేరడంతో ఉపరితల గనుల బురదమయమై బొగ్గు ఉత్పత్తికి విఘాతం కలిగింది. తాడిచర్ల జెన్కో ఆధ్వర్యంలో చేపడుతున్న ఏఎమ్మార్ కంపెనీలో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. వరంగల్ బల్దియా ప్రధాన కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు. రెస్క్యూ బృందాలను సిద్ధం చేశారు. డీఆర్‌ఎఫ్ బృందాలను అప్రమత్తం చేశారు. వరంగల్ దేశాయిపేటలోని చిన్న వడ్డేపల్లి చెరువు నిండడంతో లోతట్టు ప్రాంతాల్లో కలెక్టర్ సత్యశారద, అధికారులు పర్యటించి ప్రజలను అప్రమత్తం చేశారు. పశువులను మేపడానికి పొలాల్లోకి వెళ్లి వర్షానికి తడిసి జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం లెంకలగడ్డ గ్రామానికి చెందిన పంతంగి లస్మయ్య(55) మృతి చెందారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. జనగామ జిల్లా వడ్లకొండలో పాత గోడ కూలి గుండె రమ (38) మృతి చెందింది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో చెరువులు, వాగులు అలుగులు పోస్తున్నాయి. నిజామాబాద్ జిల్లాలోని మోర్తాడ్, ధర్పల్లి మెండోరా గులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. గాంధారి శివారులో వరదలాయిన పక్కన పంటలు నీటమునిగాయి. సదాశివ మండలంలోని పద్మనగర్, కామారెడ్డి జిల్లా లింగంపేట మండలం బోనాల్ తండా, కామారెడ్డి జిల్లా కేంద్రంలోని 47వ వార్డులో ఇండ్లు కూలిపోయాయి. ఉమ్మడి మెదక్, నల్లగొండ, ఖమ్మం జిల్లాల వ్యాప్తంగా ముసురు కురుస్తున్నది. పినపాక మండలంలో చేపల వేటకు వెళ్లి చెరువులో మునిగి ఓ వ్యక్తి గల్లంతయ్యారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మూడు రోజులుగా కురుస్తున్న ముసురు వర్షానికి ప్రజలు బయటకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారు.


మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఓసీపీలో నిలిచిన బొగ్గు ఉత్పత్తి

అత్యధిక వర్షపాతం నమోదైన మండలాలు

జిల్లా పేరు	మండలం	సెం.మీ.
నిర్మల్	సారంగాపూర్	12.45
భద్రాద్రి	అశ్వాపురం	8.3
కరీంనగర్	గంగాధర, వెజ్జనాబాద్	7.86
పెద్దపల్లి	ధర్మారంలో	6.77
సంగారెడ్డి	కంగ్టిలో	4.8
సిద్దిపేట	మద్దూరు	4.4
నాగర్‌కర్నూల్	తిమ్మాజిపేట	2.70
నారాయణపేట	మాగనూర్	2.56
మహబూబ్‌నగర్	మహ్మదాబాద్	2.24
వనపర్తి	మదనాపురం	2.15
రాజన్న సిరిసిల్ల	చందుర్తి	1.46
సూర్యాపేట	మద్దిరాల	1.36
యాదాద్రి భువనగిరి	రామన్నపేట	1.20
జోగులాంబ గద్వాల	గద్వాల	0.96
మెదక్	నిజాంపేట	0.92


మంచిర్యాల జిల్లా భీమారంలో 15 కిలోల చేపలు పట్టిన యువకులు


కామారెడ్డి జిల్లా లింగంపేట మండలం బోనాల్ తండాలో కూలిపోయిన ఇల్లు

తెరిపివ్వని వాన

- మరో 3 రోజులు వర్షాలు
- పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

హైదరాబాద్, జూలై 21 (నమస్తే తెలంగాణ): మూడు, నాలుగు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో రాష్ట్రవ్యాప్తంగా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. జనజీవనం స్తంభించింది. రాగల మూడురోజులు తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొన్నది. ఒడిశా పరిసరాల్లో కొనసాగుతున్న అల్పపీడనం వాయువ్య దిశగా కదులుతూ ఛత్తీస్‌గఢ్ మీదుగా కొనసాగుతుందని వాతావరణ కేంద్రం తెలిపింది. ఆదివారం అత్యధికంగా నిజామాబాద్ జిల్లా వేంపల్లెలో 18.5 సెం.మీ., నిర్మల్ జిల్లా మామడలో 13.8, ఖానాపూర్‌లో 11.9, ములుగు జిల్లా మల్లంపల్లిలో 12.7 సెం.మీ. వర్షపాతం నమోదైందని టీజీడీపీఎస్ వివరించింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న-సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్ , మేడ్చల్ -మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్ , కామారెడ్డి జిల్లాలకు వాతావరణ కేంద్రం ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.


సిరిసిల్ల జిల్లా వేములవాడ అయ్యప్ప దేవాలయం వద్ద నిలిచిన వరద


భద్రాద్రి జిల్లా చర్ల మండలం తాలిపేరు ప్రాజెక్టు నుంచి దిగువకు విడుదలవుతున్న వరద


జూరాల ప్రాజెక్ట్ గేట్ల నుంచి దిగువకు విడుదలవుతున్న నీరు

కృష్ణమ్మ పరుగులు..

- జూరాలకు 1.11 లక్షల క్యూసెక్కులు
- శ్రీశైలానికి 96,141..

హైదరాబాద్, జూలై 21 (నమస్తే తెలంగాణ)/నెట్‌వర్క్: ఎగువన విస్తారంగా కురుస్తున్న వర్షాలతో కృష్ణమ్మ పరుగులు తీస్తున్నది. ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టులకు భారీగా వరద వచ్చి చేరుతుండగా దిగువకు విడుదల చేస్తున్నారు. ఆదివారం సాయంత్రానికి జూరాల ప్రాజెక్టుకు 1.11 లక్షల క్యూసెక్కుల వరద వస్తుండగా, శ్రీశైలం ప్రాజెక్టుకు 96 వేల క్యూసెక్కుల వరద వచ్చి చేరుతున్నది. తుంగభద్ర నుంచి స్వల్పంగా వరద శ్రీశైలం ప్రాజెక్టుకు కొనసాగుతున్నది. విద్యుత్తు ఉత్పత్తి ద్వారా జలాలను దిగువన నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు. నిర్మల్ జిల్లాలోని స్వర్ణ, గడ్డెన్న వాగుల్లోకి వరద కొనసాగుతున్నది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కిన్నెరసానిలో ఐదు, తాలిపేరులో 25 గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. మూసీకి వరద ప్రవాహం పెరిగింది. పైనుంచి వస్తున్న వరదతో జూలూరు -రుద్రవెల్లి లోలెవల్ బ్రిడ్జి వద్ద మూసీ వరదనీరు తొక్కుతున్నది.

వివిధ ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో ఆదివారం నాటి నీటిమట్టం వివరాలు

	రిజర్వాయర్	ఎఫ్‌ఆర్‌ఎల్ అడుగుల్లో	ప్రస్తుతమట్టం అడుగుల్లో	పూర్తిస్థాయినిల్వ టీఎంసీల్లో	ప్రస్తుతనిల్వ టీఎంసీల్లో	ఇన్‌ఫ్లో క్యూసెక్కుల్లో	అవుట్‌ఫ్లో క్యూసెక్కుల్లో
కృష్ణా బేసిన్	ఆల్మట్టి	1705.00	1699.15	129.72	99.68	1,24,000	1,50,000
	నారాయణపూర్	1615.00	1613.75	37.64	32.78	1,25,000	1,45,750
	ఉజ్జయిని	1630.00	1604.54	117.24	51.01	7,954	176
	జూరాల	1045.00	1040.58	9.66	6.81	1,11,000	1,19,253
	తుంగభద్ర	1633.00	1624.41	105.79	78.67	1,17,647	4,754
	శ్రీశైలం	885.00	817.70	215.81	41.70	96,141	0
	నాగార్జునసాగర్	590.00	504.50	312.05	122.97	0	9,646
	పులిచింతల	175.00	100.72	45.77	0.83	640	50
గోదావరి బేసిన్	సింగూరు	1717.93	1704.63	29.91	13.63	391	391
	నిజాంసాగర్	1405.00	1387.52	17.80	03.14	0	0
	శ్రీరాంసాగర్	1091.00	1067.10	90.31	16.96	18,518	503
	కడెం	700.00	690.65	7.60	5.42	8,785	14,229
	ఎల్లంపల్లి	485.56	463.32	20.18	07.88	42,314	331
	మిడ్‌మానేరు	1043.31	1001.56	27.50	05.30	178	35
	లోయర్‌మానేరు	920.00	887.30	24.07	05.03	771	204
కాళేశ్వరం ప్రాజెక్ట్	లక్ష్మి (మేడిగడ్డ)	100	92.81	16.17	2.8	5,52,600	5,52,600
	సమ్మక్కసాగర్	83	78.5	6.94	3.2	8,23,450	8,23,450
	సీతమ్మసాగర్	63	51.7	36.57	0.2	9,01,989	9,01,989

భద్రాచలంలో ఉధృతంగా గోదావరి

- ఆదివారం రాత్రి 8 గంటలకు నీటిమట్టం 43.6 అడుగులకు
- మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, జూలై 21: భద్రాద్రి జిల్లా భద్రాచలం వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తున్నది. భద్రాచలం వద్ద దాదాపు 9 లక్షల క్యూసెక్కుల వరద కొనసాగుతున్నది. ఆదివారం రాత్రి 8 గంటలకు నీటిమట్టం 43.6 అడుగులకు చేరింది. దీంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. ఎగువన ఉన్న మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాల వల్ల గోదావరికి వరద పెరుగుతున్నది. ఆదివారం సాయంత్రానికి 41.9 అడుగులుగా ఉన్న వరద రాత్రి 8 గంటలకు 43.6 అడుగులకు పెరిగింది. స్నానఘట్టాలు మునిగిపోయి కల్యాణకట్ట వద్దకు వరద చేరుకున్నది. రాముయ్య దర్శనానికి వచ్చిన భక్తులు మెట్ల వద్దకు వచ్చి కిరుస్తున్న గోదావరి నీళ్లు చల్లుకొని వెళ్తున్నారు. 43 అడుగులు దాటడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ అయింది. విస్తా కాంప్లెక్స్ వద్ద ఉన్న పంప్‌హౌస్ నుంచి పట్టణంలోని వర్షపు నీటిని గోదావరిలోకి వదులుతున్నారు. భద్రాచలంలో 5 రోజులుగా వర్షం కురుస్తున్నది.

వరద ప్రభావిత గ్రామాల జాబితా..

భద్రాచలం వద్ద గోదావరి ప్రవాహం ఉధృతంగా ప్రవహిస్తున్నది. ఆదివారం సాయంత్రానికి 43.88 మీటర్ల మేర పారుతున్నది. అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. గోదావరిలో వరద పెరుగుతూనే ఉన్నది. తాజాగా ఇరిగేషన్ అధికారులు భద్రాచలం డివిజన్‌లో గోదావరి వరద ప్రభావిత గ్రామాలకు సంబంధించి ముందస్తుగా జాబితాను విడుదల చేశారు. చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం, బూర్గంపాడు, అశ్వాపురం, మణుగూరు, పినపాక మండలాల పరిధిలో మొత్తంగా 110 గ్రామాల పేర్లను ప్రకటించారు. గోదావరి 43-48 మీటర్ల వద్ద ప్రవహిస్తే ఆయా మండలాల్లో ఎలాంటి ముంపు ఉండబోదని తెలిపారు. 48-53 మీటర్ల వద్ద చర్ల, దుమ్ముగూడెం మండలాల్లో వరద ముంపు ఉండగా, 53-73 మీటర్ల వరకు అన్ని మండలాల్లో ముంపు ఉంటుందని ఇరిగేషన్‌శాఖ వెల్లడించింది.


భద్రాద్రి జిల్లా భద్రాచలం వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి

కాళేశ్వరం పుష్కరఘాట్ వద్ద ఉధృతంగా..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం పుష్కరఘాట్ వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తున్నది. 9.20 మీటర్ల ఎత్తులో 5.53 లక్షల క్యూసెక్కులుగా లక్ష్మీ బరాజ్ వైపు పారుతున్నది. ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం రామన్నగూడెం పుష్కరఘాట్ వద్ద గోదావరి ప్రవాహం ఆదివారం సాయంత్రం ఐదు గంటల వరకు 14.400 మీటర్లకు చేరుకున్నది. మొదటి ప్రమాద హెచ్చరికను 14.830 మీటర్లకు జారీ చేస్తారు. ప్రస్తుతం గోదావరి వరద పెరుగుతుండటంతో ప్రజలను అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. మంగపేట పుష్కరఘాట్, కమలాపురం లిఫ్ట్ ఇరిగేషన్ వద్ద గోదావరి ప్రవాహం పెరిగింది. వాజేడు మండలంలోని పేరూరు వద్ద ఆదివారం సాయంత్రం ఐదుగంటలకు 15.890 మీటర్లకు (49 అడుగులు) నీటిమట్టం చేరుకున్నది. మహారాష్ట్రతోపాటు ఆదిలాబాద్ జిల్లాలో విస్తారంగా కురుస్తున్న వర్షాలతో ప్రాణహిత నది ఉప్పొంగుతున్నది. ఇంద్రావతి నుంచి సైతం భారీగా వరద వస్తుండటంతో లోయర్ గోదావరి ఉధృతంగా ప్రవహిస్తున్నది. సిర్పూర్(టీ) మండలంలోని సిర్పూర్(టీ)-వెంకట్రావుపేట్ అంతర్రాష్ట్ర వంతెన వద్ద పెన్‌గంగ నది ఉధృతంగా ప్రవహిస్తున్నది.

• ఉప్పొంగిన బొగత


ఎగువన కురుస్తున్న వర్షాలకు గుట్టలపై నుంచి భారీగా వరద వస్తుండటంతో చీకుపల్లి అటవీ ప్రాంతంలో ఉన్న తెలంగాణ నయాగరా బొగత జలపాతంలోకి ఉప్పొంగింది. ఆదివారం సెలవు రోజు కావడంతో పర్యాటకులు పెద్ద ఎత్తున జలపాతాన్ని వీక్షించేందుకు వచ్చారు. సెల్ఫీలు, ఫొటోలు దిగుతూ ఎంజాయ్ చేశారు. - వాజేడు

పెదవాగు గేట్లు ఎందుకు తెరవలేదు?

- పరిస్థితిని ఎందుకంచనా వేయలేదు?
- గండిపడే వరకు ఏం చేస్తున్నారు?
- సమీక్షలో అధికారులపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఫైర్

అశ్వారావుపేట రూరల్, జూలై 21: పెదవాగు వాస్తవ పరిస్థితిని అంచనా వేయకపోవడంపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. 'రైతులు నాకు ఫోన్ చేసే దాకా ఏంచేశారు? అధికారుల సమన్వయంతో పనిచేసి గేట్లను ముందుగానే తెరిచి ఉంటే ప్రమాదం జరిగేది కాదు కదా? హెలికాప్టర్లు తిరిగే వాతావరణం లేకుంటే ప్రాణనష్టం జరిగేది కదా?' అంటూ మండిపడ్డారు. భద్రాద్రి జిల్లా అశ్వారావుపేట మండలం పెదవాగు ప్రాజెక్టుపై స్థానిక గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో భద్రాద్రి కలెక్టర్ జితేశ్ అధ్యక్షతన వివిధ శాఖల జిల్లా అధికారులతో ఆదివారం సమీక్ష నిర్వహించారు. అంతకుముందు ఆయన గండి పడిన ప్రదేశాన్ని, గుమ్మడవల్లి నుంచి ప్రాజెక్టుకు వెళ్లే రహదారిని, దానికి పడిన గండ్లను, పొలాల్లో వేసిన ఇసుక మేటలను, వరదలకు కొట్టుకుపోయిన పొలాలను, వరద వల్ల మునిగిన ఇండ్లను పరిశీలించారు. సమీక్షలో భాగంగా అధికారులతో మాట్లాడుతూ.. ఎగువ నుంచి వచ్చే నీటి గురించి ఆంధ్రా అధికారులతో మాట్లాడి 17న తేదీనే ప్రాజెక్టు గేట్లు తెరిచి ఉంటే ఈ ప్రమాదం జరిగేదికాదని అన్నారు. అధికారుల సమన్వయలోపం వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్పష్టంచేశారు. రైతులు తనకు ఫోన్ చేసి చెప్పిన వెంటనే కలెక్టర్, ఎస్పీని తాను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. ముందుగా ఎస్పీ నారాయణపురం చేరుకొని వరదలో చిక్కుకున్న వారి ప్రాణాలను కాపాడినట్లు ఆయన పేర్కొన్నారు. 'లైటింగ్ తగ్గి హెలికాప్టర్లు తిరగకపోతే ఎంత ప్రాణనష్టం జరిగి ఉండేది?' అంటూ ఐబీ అధికారులను మందలించారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్లు నారాయణపురం చేరుకోవడానికి ఎక్కువ సమయం పట్టే అవకాశం ఉన్నందున ఏపీ ప్రభుత్వంతో మాట్లాడి సత్వరమే రెండు హెలికాప్టర్లను రప్పించినట్లు తెలిపారు. వాటి వల్ల 48 మంది ప్రాణాలను కాపాడగలిగామని అన్నారు. పెదవాగును పరిరక్షించేందుకు ప్రభుత్వపరంగా బాధ్యత తీసుకుంటామని, వచ్చే సీజన్ నాటికి సాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటామని తుమ్మల భరోసా ఇచ్చారు.


అశ్వారావుపేటలో అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలి

- గోదావరి ఉధృతిపై నిరంతరం నిఘా పెట్టండి
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

హైదరాబాద్, జూలై 21 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో విస్తృతంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార-పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశించారు. ఆదివారం హైదరాబాద్‌లో అన్ని జిల్లాల్లో వరద పరిస్థితిని మంత్రి సమీక్షించారు. గోదావరి పరీవాహ ప్రాంతాల ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా చూడాలన్నారు. ఎస్డీఆర్‌ఎఫ్ బృందాలను వినియోగించాలని అధికారులకు సూచించారు. ప్రమాదకరంగా ప్రవహించే వాగుల నుంచి ప్రజలు దాటకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. కలెక్టరేట్లలో కంట్రోల్ రూంలను ఏర్పాటు చేయాలని సూచించారు.

బతికుండగానే మహిళలను పూడ్చే యత్నం

మధ్యప్రదేశ్‌లో వెలుగుచూసిన దారుణం



భోపాల్, జూలై 21: బీజేపీ పాలిత మధ్యప్రదేశ్‌లో మరో దారుణం చోటుచేసుకుంది. తాము లీజుకు తీసుకున్న భూమిలో రోడ్డు నిర్మాణ ప్రాజెక్టును అడ్డుకునేందుకు యత్నించిన ఇద్దరు మహిళలపై కొందరు డంపర్ ట్రక్కు ద్వారా మట్టి పోసి వారిని సజీవ సమాధి చేసేందుకు ప్రయత్నించారు. స్థానికులు వెంటనే వారిని బయటకు తీయడంతో ప్రాణాలతో బయటపడ్డారు. రేవా జిల్లాలోని హినౌతా జోరోత్ గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. తమ భూమి నుంచి రోడ్డు వేయడానికి వీలులేదని మమత పాండే, ఆశా పాండే అనే మహిళలతో పాటు మరికొందరు గ్రామంలో నిరసన వ్యక్తం చేశారు. అయితే వారి నిరసనలు పట్టించుకోకుండా ట్రక్కు ద్వారా మట్టిని పొలంలో వేసేందుకు రాగా, వారు తమ పొలంలోనే బైఠాయించారు. అయితే అవేమీ పట్టించుకోకుండా స్థానికంగా ఉండే కొందరి పెద్దల ప్రోత్సాహంతో ట్రక్కు వెనుక ఉన్న వారిపై డ్రైవర్ మట్టిని అన్‌లోడ్ చేయడంతో వారు అందులో మోకాళ్లోతు కూరుకుపోయారు. చుట్టుపక్కల వారు కేకలు పెడుతూ వచ్చి వారిని రక్షించారు.

వైరల్ ఇన్‌ఫెక్షన్స్‌కు లైఫ్‌టైమ్ వ్యాక్సిన్!

భవిష్యత్తులో వచ్చే వాటిపైనా పనిచేసే టీకాలు

వాషింగ్టన్, జూలై 21: మానవాళిని ఇప్పుడు వేధిస్తున్న పలు వైరస్‌లతోపాటు, భవిష్యత్తులో తలెత్తే మహమ్మారులను ఎదుర్కొనేందుకు 'ఆల్ ఇన్ వన్'.. అనదగ్గ వ్యాక్సిన్ తయారీపై సైంటిస్టుల పరిశోధనలు కీలక దశకు చేరుకున్నాయి. సింగిల్ షాట్.. లైఫ్ టైమ్ వ్యాక్సిన్‌గా పేర్కొంటున్న ఈ టీకాను అభివృద్ధి చేయడంలో 'ఒరేగాన్ హెల్త్ సైన్స్ యూనివర్సిటీ' పరిశోధకులు ముందడుగు వేశారు. ఒకసారి టీకాను తీసుకోవటం ద్వారా జీవితకాలం 'ఇన్‌ఫ్లూయెంజా వైరస్'ల నుంచి రక్షణ లభిస్తుందని పరిశోధకులు చెబుతున్నారు. మరికొద్ది సంవత్సరాల్లో ఈ వ్యాక్సిన్ అందుబాటులోకి వస్తుందని సమాచారం. ఈ వైరస్‌పై తయారుచేసిన వ్యాక్సిన్, బర్డ్ ఫ్లూ వైరస్‌ను కూడా సమర్థవంతంగా అడ్డుకుంటున్నదని పరిశోధనలో తేలింది.

ఉజ్జయినిలోనూ దుకాణాల ముందు నేమ్‌ప్లేట్లు

నగర మేయర్ ఆదేశాలు

భోపాల్, జూలై 21: ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ తరహాలోనే మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినిలోనూ దుకాణాల యజమానులకు ఆ నగర మున్సిపల్ కార్పొరేషన్ కీలక ఆదేశాలు జారీచేసింది. దుకాణం యజమాని పేరు, అతడి మొబైల్ నెంబర్‌తో దుకాణం బయట 'నేమ్ ప్లేట్స్' ఏర్పాటు చేయాలని మున్సిపల్ కార్పొరేషన్ మార్గదర్శకాలు వెలువడ్డాయి. నిబంధనల్ని మొదటిసారి ఉల్లంఘించినట్టు తేలితే, రూ.2వేలు, రెండోసారి ఉల్లంఘించినట్టు రుజువైతే రూ.5వేలు జరిమానా విధిస్తామని ఉజ్జయిని మేయర్ ముకేశ్ తత్వాల్ హెచ్చరించారు. ఉజ్జయిని నగరానికి వచ్చే పర్యాటకుల భద్రత, పారదర్శకత కోసం తప్ప, ముస్లిం దుకాణదారులను టార్గెట్ చేయడానికి కాదని మేయర్ వివరించారు. మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ స్వస్థలం ఉజ్జయిని. ఇక్కడి మహాంకాళి అమ్మవారి దేవాలయాన్ని సందర్శించేందుకు భక్తులు దేశవిదేశాల నుంచి వస్తుంటారు. సోమవారం నుంచి శ్రావణ మాసం ఆరంభం కావటంతో, ఉజ్జయినికి భక్తుల తాకిడి భారీగా ఉంటుంది.

వారణాసిలో మాంసం, పౌల్ట్రీ దుకాణాల మూసివేతకు ఆదేశం

వారణాసి : శ్రావణ మాసంలో కన్వర్ యాత్ర జరిగే మార్గంలోని మాంసం, పౌల్ట్రీ దుకాణాలను మూసివేయాలని వారణాసి నగర పాలక సంస్థ ఆదేశించింది. ఈ మార్గంలోని ఇటువంటి దుకాణాల మూసివేతకు సర్వే నిర్వహించాలని నగర పాలక సంస్థ కమిషనర్ అధికారులను ఆదేశించారు. కన్వర్ యాత్ర జరిగే ప్రాంతాల్లోని హోటళ్లు, దాబాలు, తినుబండారాలు విక్రయించే బండ్ల వద్ద వాటి యజమానుల పేర్లను స్పష్టంగా కనిపించేలా రాయాలని ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ ప్రభుత్వాలు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ యాత్ర నేటి నుంచి ప్రారంభమవుతుంది.



బై డెన్

అమెరికా అధ్యక్ష రేసు నుంచి తప్పుకుంటున్నట్టు జో ప్రకటన

- డెమొక్రటిక్ పార్టీ, దేశ ప్రయోజనాల కోసమేనని వెల్లడి
- పార్టీ నేతల నుంచి ఒత్తిడి పెరగడంతో నిర్ణయం
- పూర్తి కాలం అధ్యక్షుడిగా కొనసాగుతానని స్పష్టీకరణ
- పార్టీ అభ్యర్థిగా కమలా హారిస్ పేరు ప్రతిపాదన
- అధ్యక్ష ఎన్నికల వేళ అనూహ్య పరిణామం



వాషింగ్టన్, జూలై 21: అధ్యక్ష ఎన్నికల వేళ అమెరికా రాజకీయాల్లో సంచలన పరిణామం చోటుచేసుకొన్నది. అధ్యక్ష ఎన్నికల బరి నుంచి ప్రస్తుత అధ్యక్షుడు, డెమొక్రటిక్ పార్టీ నేత జో బైడెన్ తప్పుకొన్నారు. ఈ మేరకు బైడెన్ స్వయంగా ఆదివారం తన ఎక్స్ ఖాతాలో ప్రకటన చేశారు. దేశంతోపాటు డెమొక్రటిక్ పార్టీ ప్రయోజనాల కోసం అధ్యక్ష ఎన్నికల నుంచి తప్పుకొంటున్నట్టు ప్రకటించిన 81 ఏండ్ల బైడెన్.. దేశాధ్యక్షుడిగా 2025, జనవరి వరకు ఉన్న తన పూర్తి పదవీ కాలం కొనసాగుతానని స్పష్టం చేశారు. గత నెల ట్రంప్‌తో జరిగిన డిబేట్‌లో తడబాటు, ఇతరత్రా అంశాల నేపథ్యంలో అధ్యక్ష పోటీ నుంచి తప్పుకోవాలని సొంత పార్టీ నేతల నుంచి ఒత్తిడి పెరగడంతో బైడెన్ ఈ నిర్ణయం తీసుకొన్నట్టు తెలుస్తున్నది. దేశానికి అధ్యక్షుడిగా సేవలు అందించడం తన జీవితంలో గొప్ప గౌరవమని బైడెన్ తన ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. 'తిరిగి ఎన్నిక కావాలనేది నా ఉద్దేశం. అయితే దేశం, పార్టీ ప్రయోజనాల దృష్ట్యా అధ్యక్ష ఎన్నికల బరి నుంచి తప్పుకొంటున్నా, మిగతా పదవీ కాలం అధ్యక్షుడిగా నా బాధ్యతలు నిర్వర్తించడంపై దృష్టి పెడతా' అని అన్నారు.

కమలా హారిస్‌కు లైన్ క్లియర్

ఎన్నికల బరి నుంచి తప్పుకొంటున్న క్రమంలో డెమొక్రటిక్ పార్టీ తరఫున అధ్యక్ష అభ్యర్థిగా ప్రస్తుత ఉపాధ్యక్షురాలిగా ఉన్న కమలా హారిస్ పేరును బైడెన్ ప్రతిపాదించారు. 2020లో ఉపాధ్యక్ష నామినీగా కమలా హారిస్‌ను ఎంపిక చేస్తూ అప్పట్లో నిర్ణయం తీసుకొన్నానని, అది తాను తీసుకొన్న బెస్ట్ నిర్ణయమని బైడెన్ పేర్కొన్నారు. ఆమె ఒక అద్భుతమైన భాగస్వామి అని కొనియాడారు. 'ఈ ఏడాది అధ్యక్ష ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిగా ఈ రోజున కూడా నా పూర్తి మద్దతు, ఆమోదం కమలా హారిస్‌కు ఇస్తున్నాను' అని ఎక్స్‌లో పోస్టు చేశారు. పార్టీ నేతలు, అందరూ కలిసికట్టుగా పోరాటం చేసి, ట్రంప్‌ను ఓడించాలని ఈ సందర్భంగా ఆయన డెమొక్రాట్లకు పిలుపునిచ్చారు. అధ్యక్ష బరి నుంచి తప్పుకోవడంపై తాను జాతినుద్దేశించి తర్వాత ప్రసంగిస్తానని బైడెన్ పేర్కొన్నారు.

తప్పుకోవాలని పెద్దయెత్తున డిమాండ్లు

అధ్యక్ష రేసు నుంచి తప్పుకోవాలని సొంత పార్టీ నుంచే పెద్దయెత్తున డిమాండ్ వస్తున్న నేపథ్యంలో బైడెన్ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. రిపబ్లికన్ పార్టీ నేత, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో జరిగిన డిబేట్‌లో తడబాటు, పలు సందర్భాల్లో వింత ప్రవర్తన, ట్రంప్‌నకు పోటీ ఇవ్వలేరన్న అంచనాల నేపథ్యంలో బైడెన్ అధ్యక్ష పోటీ నుంచి తప్పుకోవాలని డెమొక్రటిక్ పార్టీ నేతల నుంచి ఒత్తిడి, డిమాండ్లు పెరిగిన విషయం తెలిసిందే. ఎన్నికల బరిలో నుంచి తప్పుకొంటున్నట్టు ప్రకటించే కంటే ముందు బైడెన్ ఆదివారం తన ఎన్నికల ప్రచారాన్ని ముగించారు.

వరుసతప్పుతూ బైడెన్ తడబాటు

బైడెన్ ప్రవర్తన శైలి, పలు సందర్భాల్లో మాటల తడబాటు ఇటీవలి కాలంలో చర్చనీయాంశంగా మారింది. ఇటీవల నాటో కూటమి సమావేశంలో ఆయన తన పక్కనే ఉన్న ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీని 'ప్రెసిడెంట్ పుతిన్'గా సంబోధించారు. అయితే వెంటనే తన తప్పు తెలుసుకొని దాన్ని సరిదిద్దుకోవడానికి జెలెన్‌స్కీ ప్రెసిడెంట్ పుతిన్‌ను ఓడించబోతున్నారని తెలిపారు. ఈ సమావేశం తర్వాత జరిగిన మీడియా సమావేశంలో బైడెన్ మళ్లీ తడబడ్డారు. 'ఆమెకు అధ్యక్షురాలయ్యే అర్హత లేదని నేను అనుకొని ఉంటే ట్రంప్‌ను ఉపాధ్యక్షుడిగా ఎంపిక చేసి ఉండను' అని అన్నారు. బైడెన్ మాటలకు తెల్లబోవడం అక్కడున్న డెమొక్రటిక్ పార్టీ అగ్రనేతల వంతయింది. అధ్యక్ష అభ్యర్థిగా ఓ వైపు తనకు వ్యతిరేకంగా గళాలు పెరుగుతున్నప్పటికీ, అధ్యక్ష పోటీ నుంచి తప్పుకొనేలా లేదని బైడెన్ ఇంత వరకూ చెప్పుకొచ్చారు. తనపై వ్యతిరేక ప్రచారానికి ముగింపు పలకాలని ఆయన పార్టీ వర్గాలను కోరారు. ఈ మేరకు ఆయన పార్టీ సహచరులకు రెండు పేజీల లేఖ కూడా రాశారు.

ట్రంప్‌తో డిబేట్ నుంచి మొదలు..

అమెరికా అధ్యక్ష ఎన్నికల నేపథ్యంలో గత నెల 27న జరిగిన ట్రంప్‌తో జరిగిన డిబేట్‌లో బైడెన్ వెనుకబడిన నాటి నుంచి ఆయనపై పార్టీలో వ్యతిరేకత పెరిగింది. బైడెన్ మానసికంగా దృఢంగా లేరని, ట్రంప్‌నకు ఆయన సరైన పోటీ ఇవ్వలేరన్న వాదనలతో బైడెన్ అధ్యక్ష రేసు నుంచి తప్పుకోవాలని డిమాండ్లు పార్టీలో వచ్చాయి. అట్లాంటాలోని సీఎన్ఎన్ హెడ్‌క్వార్టర్స్‌లో దాదాపు 90 నిమిషాలపాటు జరిగిన డిబేట్‌లో ట్రంప్‌దే పైచేయిగా కనిపించింది. బైడెన్ తడబడుతూ మాట్లాడటంతో ఆయన పార్టీ ఇబ్బందికరమైన స్థితిలో పడింది. ఈ డిబేట్‌లో ట్రంప్ ఘాటుగా, సూటిగా మాట్లాడేసరికి, బైడెన్ నోటి నుంచి మాటలు నెమ్మదిగా, నీరసంగా వచ్చాయి. అమెరికన్ ఆర్థిక వ్యవస్థ, విదేశాలతో సంబంధాలు, వలసల గురించి బైడెన్‌పై ట్రంప్ విరుచుకుపడ్డారు. దీనిపై బైడెన్ స్పందిస్తూ, ట్రంప్ వ్యాఖ్యలు అతిశయోక్తులు, అబద్ధాలని చెప్పారు.

1987లోనే అధ్యక్ష పదవికి పోటీ

జో బైడెన్ 1942లో పెన్సిల్వేనియాలో జన్మించారు. డెలావేర్ విశ్వవిద్యాలయం, సిరాక్యూస్ లా స్కూల్‌లో చదువుకున్నారు. మొదట పబ్లిక్ డిఫెండర్‌గా పని చేసి, ఆ తర్వాత రాజకీయ రంగ ప్రవేశం చేశారు. 1972లో 29 ఏళ్ల వయసులో అమెరికా సెనేట్‌కు పోటీ చేశారు. ఆయన కన్నా రెట్టింపు వయసుగల రిపబ్లికన్ అభ్యర్థి జే కెలెబ్ బాగ్స్ చేతిలో పరాజయం చవిచూశారు. అదే సంవత్సరం రిచర్డ్ నిక్సన్ అమెరికా అధ్యక్షునిగా విజయం సాధించారు. ఆయన 37వ ప్రెసిడెంట్ కాగా, 2021లో జో బైడెన్ 46వ అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టారు. ఈ 49 ఏళ్ల కాలంలో 8 మంది దేశాధ్యక్ష పదవిని నిర్వహించారు. ఈ సమయంలో బైడెన్ 36 ఏళ్లపాటు సెనేటర్‌గానూ, ఎనిమిదేళ్లపాటు అమెరికా ఉపాధ్యక్షునిగానూ పని చేశారు. 1987లో మొదటిసారి అమెరికా అధ్యక్ష పదవికి పోటీ చేసి, ఓడిపోయారు. 1972లో క్రిస్మస్ సమయంలో జరిగిన కారు ప్రమాదంలో జో బైడెన్ సతీమణి నెయిలియా బైడెన్, కుమార్తె నవోమీ (1) ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదం నుంచి ఆయన కుమారులు బ్యూ, హంటర్ బయటపడ్డారు. 1977లో ఆయన జిల్ జాకోబ్స్‌ను రెండో పెళ్లి చేసుకున్నారు. నాలుగేళ్ల తర్వాత కుమార్తె ఆష్లే జన్మించారు. అమెరికా అధ్యక్షునిగా డొనాల్డ్ ట్రంప్ పాలనపై తీవ్ర వ్యతిరేకత పెల్లుబికిన సమయంలో జో బైడెన్‌కు నల్ల జాతీయులు గట్టి మద్దతుగా నిలిచారు. అదే సమయంలో కొవిడ్-19 మహమ్మారి రావడంతో ప్రచారం కోసం పరిమితంగానే ప్రయాణాలు చేశారు. అనంతరం 70 లక్షల ఓట్ల ఆధిక్యంతో ట్రంప్‌పై విజయం సాధించారు. అమెరికా అధ్యక్షులైన అత్యంత వృద్ధ నేతగా నిలిచారు.

దేశ చరిత్రలోనే చెత్త అధ్యక్షుడు: ట్రంప్

అధ్యక్ష రేసు నుంచి తప్పుకుంటున్నట్టు బైడెన్ ప్రకటించడంపై మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. 'ఆయన దేశ చరిత్రలోనే అత్యంత చెత్త అధ్యక్షుడు. మన దేశంలో ఆయనో చెత్త అధ్యక్షుడిగా నిలిచిపోతారు. డెమొక్రటిక్ పార్టీ నుంచి ఉపాధ్యక్షురాలు కమలాహ్యారిస్ బరిలో దిగితే బైడెన్ కంటే సులువుగా ఓడించవచ్చు' అని ట్రంప్ పేర్కొన్నారు.

నెట్ రీ-ఎగ్జామ్‌పై స్టే విధించండి

సుప్రీంకోర్టులో పిటిషన్

న్యూఢిల్లీ, జూలై 21: యూజీసీ-నెట్ పరీక్ష రద్దు చేయాలన్న కేంద్ర విద్యాశాఖ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో ఒక పిటిషన్ దాఖలైంది. ప్రస్తుతం లీకేజీపై సీబీఐ విచారణ పూర్తయ్యేవరకు పరీక్ష మళ్లీ నిర్వహించడంపై స్టే విధించాలని పిటిషనర్ అయిన న్యాయవాది ఉజ్వల్ గౌర్ కోర్టును కోరారు. పరీక్షను రద్దు చేయడం వల్ల అభ్యర్థులు ఒత్తిడి, ఆందోళనకు గురవుతారని.. మళ్లీ పరీక్షకు ప్రిపేర్ కావడానికి వారి వద్ద ఉన్న వనరులు అనవసరంగా ఖర్చవుతాయని వాదించారు. ఈ పిటిషన్ త్వరలోనే విచారణకు రానుంది.

నీట్ యూజీలో 11 వేల మందికి సున్నా మార్కులు

న్యూఢిల్లీ: ఈ ఏడాది నిర్వహించిన నీట్-యూజీలో 11,000 మందికి పైగా అభ్యర్థులకు సున్నా, మైనస్ మార్కులు వచ్చాయి. ఈ ఫలితాలను పరీక్షా కేంద్రాల వారీగా ఎన్‌టీఏ శనివారం విడుదల చేసిన సంగతి తెలిసిందే. బీహార్‌లో ఓ విద్యార్థికి మైనస్ 180 మార్కులు వచ్చాయి. ఈ ఏడాది అతి తక్కువ స్కోర్ ఇదే. 2,250 మందికి సున్నా మార్కులు, 9,400 మందికి సున్నా కన్నా తక్కువ మార్కులు వచ్చాయి.

బీజేపీకి యూపీ బుగులు

- రాష్ట్రంపై సడలుతున్న పార్టీ పట్టు
- సీఎం యోగి, డిప్యూటీ సీఎం మౌర్య మధ్య విభేదాలతో పార్టీకి తలనొప్పి
- 27న ప్రధానితో యోగి సమావేశం
- అమిత్‌షా, నడ్డాతోనూ భేటీ
- విభేదాలు చల్లార్చేందుకు రంగంలోకి ఆరెస్సెస్



న్యూఢిల్లీ/లక్నో, జూలై 21: లోక్‌సభ ఎన్నికల ఫలితాల షాక్‌తో ఉత్తరప్రదేశ్ బీజేపీలో బయటపడ్డ నేతల మధ్య అంతర్గత విభేదాలు ఆ పార్టీకి పెద్ద తలనొప్పిగా మారాయి. సీఎం యోగి ఆదిత్యనాథ్, డిప్యూటీ సీఎం కేశవ్ ప్రసాద్ మౌర్య మధ్య వైరం రచ్చకెక్కింది. గత ఆదివారం జరిగిన రాష్ట్ర పార్టీ సమావేశంలో యోగి మాట్లాడుతూ అతి విశ్వాసం వల్లే రాష్ట్రంలో తక్కువ ఎంపీలు సీట్లు వచ్చాయని పేర్కొనగా.. అదే సమావేశంలో పాల్గొన్న మౌర్య మాట్లాడుతూ 'పార్టీ కంటే ఎవరూ పెద్ద కారు. ప్రభుత్వం కూడా పార్టీ కంటే ఎక్కువ కాదు' అని యోగిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలతో పార్టీలో నెలకొన్న విభేదాలు బయటపడ్డాయి. పరిస్థితిని చక్కదిద్దేందుకు బీజేపీ అగ్రనాయకత్వం రంగంలోకి దిగినట్టుగా తెలుస్తున్నది. ఇందులో భాగంగా ఈ నెల 27న ప్రధాని నరేంద్ర మోదీతో సీఎం యోగి ఆదిత్యనాథ్ ఢిల్లీలో సమావేశమవుతారని పార్టీ, ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. నీతిఆయోగ్ కౌన్సిల్ సమావేశానికి హాజరయ్యే నిమిత్తం ఢిల్లీ వెళ్లనున్న సీఎం యోగి.. అక్కడ కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాను కూడా కలుస్తారని తెలిపాయి. యూపీ బీజేపీలో విభేదాల నేపథ్యంలో ఈ భేటీలకు ప్రాధాన్యం సంతరించుకొన్నది. లోక్‌సభ ఎన్నికల్లో యూపీలో బీజేపీ సీట్లు 2019లో వచ్చిన 62 సీట్ల నుంచి 33కు పడిపోయిన విషయం తెలిసిందే. రాష్ట్రంపై బీజేపీ పట్టు క్రమంగా సడలుతున్నట్టు విశ్లేషకులు చెబుతున్నారు.

మోదీని కలిసిన రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు

యూపీ బీజేపీలో అగ్రనేతల మధ్య విభేదాలు ముదిరిన వేళ.. రాష్ట్ర పార్టీ సమావేశం జరిగిన ఈనెల 14కు మూడు రోజుల తర్వాత డిప్యూటీ సీఎం మౌర్య, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు భూపేంద్ర చౌదరి ఢిల్లీలో నడ్డాతో సమావేశమయ్యారు. భూపేంద్ర చౌదరి ప్రధాని మోదీని కూడా కలిశారు. లోక్‌సభ ఎన్నికల్లో పలువురు నేతలు క్రియాశీలంగా పనిచేయలేదని, కొన్ని జిల్లాల్లో ఎంపీలు, ఎమ్మెల్యేల మధ్య సమన్వయం లేదని ఆయన ప్రధానికి ఒక నివేదిక సమర్పించినట్టు తెలిసింది. మరోవైపు జిల్లాల ఇన్‌చార్జి మంత్రులతో సమావేశమైన సీఎం యోగి ఆదిత్యనాథ్.. త్వరలో రాష్ట్రంలో జరిగే 10 అసెంబ్లీ స్థానాల ఉప ఎన్నికలకు సిద్ధమవ్వాలని సూచించారు.

రాష్ట్ర నేతలతో ఆరెస్సెస్ సంప్రదింపులు

యూపీ బీజేపీలో నెలకొన్న విభేదాల మంటలను చల్లార్చేందుకు ఆ పార్టీ సైద్ధాంతిక మాతృసంస్థగా భావించే ఆరెస్సెస్ రంగంలోకి దిగింది. విభేదాలను పరిష్కరించేందుకు అగ్ర నేతలను రంగంలోకి దించినట్టు తెలుస్తున్నది. సీనియర్ వీహెచ్‌పీ ఆఫీస్ బేరర్ రాజీవ్ శ్రీవాస్తవ రాష్ట్ర బీజేపీ, ప్రభుత్వంలోని పలువురు పెద్దలతో సమావేశమైనట్టు సమాచారం. విభేదాలను పరిష్కరించుకోవాలని వారు సూచించినట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. తూర్పు యూపీకి చెందిన ఓ సీనియర్ ప్రచారక్ కూడా కేశవ్ ప్రసాద్ మౌర్యతో ఆయన అధికారిక నివాసంలో సమావేశమయ్యారు. ఆయన ఇతర నేతలతో కూడా మాట్లాడినట్టు తెలిసింది.

కేదార్‌నాథ్ యాత్రలో విషాదం


- విరిగిపడ్డ కొండచరియలు
- ముగ్గురి దుర్మరణం.. 8 మందికి గాయాలు



రుద్రప్రయాగ్, జూలై 21: కేదార్‌నాథ్ యాత్రికులపై కొండచరియలు విరిగిపడిన ప్రమాదంలో ముగ్గురు భక్తులు మృతి చెందగా, ఎనిమిది మంది గాయపడ్డారు. ఉత్తరాఖండ్‌లోని రుద్రప్రయాగ్ జిల్లాలో ఆదివారం సదరుమార్గాన భక్తులు వెళ్తుండగా గౌరీకుండ్-కేదార్‌నాథ్ మార్గంలో చిర్బాసా ప్రాంతంలో వీరిపై కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో ముగ్గురు అక్కడికక్కడే మరణించగా 8 మంది గాయపడ్డారు.

మహారాష్ట్రలో ఆగని రైతు ఆత్మహత్యలు

6 నెలల్లో 1,267 మంది బలవన్మరణం



ముంబై, జూలై 21: బీజేపీ నేతృత్వంలోని సంకీర్ణ కూటమి పాలనతో మహారాష్ట్రలో రైతుల పరిస్థితి అత్యంత దయనీయంగా తయారైంది. ఈ ఏడాది మొదటి ఆరు నెలల కాలంలో 1,267 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. విదర్భ ప్రాంతంలోని అమరావతి డివిజన్‌లో అత్యధికంగా 557 మంది బలవన్మరణానికి పాల్పడ్డారు. ఈ ఏడాది జనవరి నుంచి జూన్ వరకు రైతు ఆత్మహత్యలపై రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాల ప్రకారం, ఛత్రపతి శంభాజీనగర్ డివిజన్‌లో 430 మంది, నాసిక్ డివిజన్‌లో 137 మంది, నాగపూర్ డివిజన్‌లో 130, పుణె డివిజన్‌లో 13 మంది రైతులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. జాతీయ నేర గణాంకాల బ్యూరో నివేదిక ప్రకారం, 2022 ఏడాదికి సంబంధించి దేశంలోనే అత్యధికంగా రైతు ఆత్మహత్యలు మహారాష్ట్రలోనే (37.6శాతం) చోటుచేసుకున్నాయి. 2022లో దేశవ్యాప్తంగా మొత్తం 11,290 మంది రైతులు బలవన్మరణానికి పాల్పడ్డారు. ఇందులో 5,207 మంది రైతులు, 6,083 మంది రైతు కూలీలు ఉన్నారు.

ఎన్డీయే సర్కారు ఎక్కువకాలం సాగదు

బెంగాల్ ర్యాలీలో మమత, అఖిలేశ్

కోల్‌కతా, జూలై 21: బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కేంద్రంలో ఎక్కువకాలం అధికారంలో ఉండలేదని బెంగాల్ సీఎం, తృణమూల్ అధినేత్రి మమతాబెనర్జీ, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ పేర్కొన్నారు. మతశక్తులకు తాత్కాలిక విజయం లభించినా అంతిమంగా అవి ఓటమి పాలవ్వక తప్పదని అఖిలేశ్ అన్నారు. బెంగాల్‌లో ఆదివారం మమత నేతృత్వంలో జరిగిన అమర వీరుల దినోత్సవ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ సర్కారు ఎంతోకాలం అధికారంలో కొనసాగలేదని, త్వరలోనే ఆ ప్రభుత్వం పడిపోతుందని అన్నారు. ఎలాగైనా అధికారంలోనే ఉండాలని అలాంటి మతశక్తులు భావిస్తాయని, కాని వారు అందులో వారు విజయం సాధించలేరని అన్నారు. బీజేపీ కేంద్ర దర్యాప్తు సంస్థలను ఎలా దుర్వినియోగం చేసి అధికారంలోకి వచ్చిందో అందరికీ తెలుసని, అయితే ఎన్డీఏ ప్రభుత్వం పూర్తికాలం అధికారంలో ఉండలేదని మమతా బెనర్జీ అన్నారు. ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో యూపీలో బీజేపీని మట్టి కరిపించిన అఖిలేశ్ యాదవ్‌ను ఆమె ప్రశంసించారు.

కేరళలో నిఫా కలకలం

వైరస్ సోకిన బాలుడి మృతి • రిస్క్‌లో మరో 60 మంది

తిరువనంతపురం: కరోనా వైరస్ కన్నా చాలా ప్రమాదకరమైందిగా భావిస్తున్న 'నిఫా వైరస్' కేరళలో వంజా విసురుతున్నది. వైరస్ బారినపడి వెంటిలేటర్‌పై ఉన్న 14 ఏండ్ల బాలుడు కోజికోడ్‌లో గుండె పోటుతో మరణించాడని కేరళ ఆరోగ్యమంత్రి వీణా జార్జ్ ఆదివారం ప్రకటించారు. ప్రభుత్వ అధికారులు మలప్పురం జిల్లా అంతటా హై-అలర్ట్ ప్రకటించారు. బాలుడితో కాంటాక్ట్ అయిన 240 మందిని క్వారంటైన్‌లో ఉంచినట్టు తెలిసింది. వైరస్ వ్యాప్తి ప్రభావిత గ్రామాల్లో లాక్‌డౌన్ విధించారు. ప్రజలంతా తప్పనిసరిగా మాస్కులు ధరించాలని మంత్రి సూచించారు. బాలుడితో కాంటాక్ట్ ఉన్న వారిలో 60 మందిని హై-రిస్క్ క్యాటగిరీగా గుర్తించిన జిల్లా అధికారులు తగిన చర్యలు చేపట్టినట్టు తెలిపారు.

ఏమిటీ వైరస్?

- ఈ వైరస్‌ను తొలిసారి 1999లో గుర్తించారు. ఇది 'ఫ్రూట్ బ్యాట్' అనే గబ్బిలాల్లో ఉంటుంది. వాటి నుంచి ఇతర జంతువులకు, మనుషులకు సోకుతుంది.
- వైరస్ ఉన్న గబ్బిలాలతో మనుషులు కాంటాక్ట్ అయినా, వాటి లాలాజలం లేదా అవి వాలిన ఆహార పదార్థాల (పండ్లు) ద్వారా వైరస్ వ్యాప్తి చెందుతుంది.
- ఒకసారి మనుషులకు సోకితే.. వారి నుంచి ఇతరులకు వ్యాపిస్తుంది.

లక్షణాలు

- వైరస్ సోకిన వాళ్లలో తొలుత జ్వరం, తలనొప్పి, వాంతులు, కండరాల నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి.
- సరైన చికిత్స అందకపోతే, శ్వాస సంబంధిత సమస్యలు, నిమోనియా ఏర్పడతాయి. రోగి మెదడు దెబ్బ తిని కోమాలోకి వెళ్లిపోతారు.



చికిత్స

నిఫా వైరస్‌ను ఎదుర్కొనే యాంటీ వైరల్ వైద్య చికిత్స ఏదీ ఇప్పటివరకూ లేదు. వైరస్ సోకిన రోగిని ఐసోలేషన్‌లో ఉంచుతూ, రోగ లక్షణాలను అనుసరించి వైద్య చికిత్స అందిస్తుంటారు.

గుజరాత్‌లో 'చాందీపురా' కలవరం

వైరస్‌తో 32 మంది మృతి.. • 84కి చేరిన కేసులు

గాంధీనగర్, జూలై 21: ఉత్తరాదిన పలు రాష్ట్రాల్లో 'చాందీపురా' వైరస్ తీవ్ర కలకలం రేపుతున్నది. ఒక్క గుజరాత్‌లో ఈ వైరస్ బారినపడి 32మంది చనిపోయారని గుజరాత్ ఆరోగ్యమంత్రి రుషికేష్ పటేల్ ఆదివారం ప్రకటించారు. వైరస్ కేసులు 84కి చేరినట్టు చెప్పారు. సబర్‌కాంత జిల్లాలో 14 మంది పరిస్థితి ఆందోళనకరంగా ఉందన్నారు. వేరే రాష్ట్రాల నుంచి వచ్చిన ముగ్గురు వైరస్ బారినపడ్డారని, ఇతర రాష్ట్రాల్లోనూ వైరస్ వ్యాప్తి చెందిందని అన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్య సిబ్బంది తగిన చర్యలు చేపట్టినట్టు తెలిపారు. గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో వైరస్ సంబంధించిన కేసులు వెలుగులోకి వస్తున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.



ఏమిటీ వైరస్?

- 1965లో మహారాష్ట్రలోని చాందీపురాలో తొలిసారి ఈ వైరస్ వెలుగులోకి వచ్చింది. 15 ఏండ్లలోపు ఓ పిల్లాడు ఈ వైరస్‌తో చనిపోయాడు. దీంతో ఈ వైరస్‌కు 'చాందీపురా' అనే పేరు వచ్చింది.
- ఈగలు, కీటకాలు, దోమల నుంచి వ్యాప్తి చెందుతుంది. ఎక్కువగా ఈడిస్ రకం దోమల నుంచి వ్యాప్తి చెందుతున్నదని వైద్య నిపుణులు గుర్తించారు.
- ఈ ఏడాది జూన్ నుంచి గుజరాత్‌లో 15 లోపు పిల్లల్లో 'అక్యూట్ ఎన్సెఫాలిటిస్ సిండ్రోమ్' కేసులు నమోదయ్యాయి.

చికిత్స

- ఈ వైరస్‌కు వ్యాక్సిన్ లేదు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవటం ఒక్కటే పరిష్కారం. దోమలు కుట్టకుండా 'మాలథియాన్ పౌడర్'ను జల్లుకోవాలి.
- ముఖ్యంగా వైరస్‌తో జ్వరం వచ్చిన పిల్లలను వెంటనే వైద్యుల వద్దకు తీసుకుపోవాలి.
- ఐసోలేషన్‌లో రోగ లక్షణాలను అనుసరించి వైద్య చికిత్స అందిస్తారు.

లక్షణాలు

- వైరస్ సోకిన వాళ్లలో జ్వరం, విరేచనాలు ఉంటాయి. ఫ్లూ వంటి లక్షణాలతో తీవ్రమైన మెదడు వాపు వ్యాధికి గురవుతారు.
- ముఖ్యంగా 9 నెలల నుంచి 15 ఏండ్ల లోపు పిల్లల్లో వైరస్ కారణంగా వస్తున్న జ్వరం ప్రాణాంతకంగా మారుతున్నది.

బైక్‌పై రీల్స్ స్టంట్.. విద్యార్థి మృతి

హయత్‌నగర్, జూలై 21 : సోషల్ మీడియాలో రీల్స్ కోసం బైక్‌పై స్టంట్‌కు పాల్పడిన ఘటనలో ప్రమాదవశాత్తు కిందపడి ఓ విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందాడు. మరో విద్యార్థి తీవ్రంగా గాయ పడ్డాడు. ఈ ఘటన హయత్‌నగర్ పోలీ స్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ తెలిపిన వివరాలు.. ఎల్బీనగ ర్‌లోని సెంట్రల్ బ్యాంక్ కాలనీలో మేడ రాజు.. భార్య, కుమారుడు శివ(20), కుమార్తెతో కలిసి నివాసముంటున్నారు. శివ దిల్‌సుఖ్‌నగర్‌లోని సిద్ధార్థ డిగ్రీ కళా శాలలో మొదటి సంవత్సరం చదువుతు న్నాడు. శనివారం సాయంత్రం శివ తన స్నేహితులు సంపత్, పవన్, విజయ్‌తో కలిసి బైక్‌లపై కుంట్లూరుకు బయల్దే రారు. శివ, సంపత్ కేటీఎం(టీఎస్07ఎ ఫెక్స్063)పై, పవన్, విజయ్ మరో(టీ ఎస్ 07జేయూ8042)బైక్‌పై వెళ్తున్నారు. మార్గమధ్యంలో శివ, సంపత్ తమ బైక్‌పై విజయవాడ జాతీయ రహదారిపై రీల్స్ కోసం స్టంట్లు చేస్తుండగా మరో బైక్‌పై ఉన్న పవన్, విజయ్ సెల్‌ఫోన్‌లో వీడియో చిత్రీకరిస్తున్నారు. సంపత్ బైక్ నడుపుతుండగా శివ వెనకాల కూర్చు న్నాడు. ఈక్రమంలో బైక్ అదుపుతప్పి ముందు వెళ్తున్న స్కూటర్‌ను ఢీకొట్టి కిందపడిపోయారు. శివకు తీవ్రగాయాలు పడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. గాయపడిన సంపత్‌ను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. విషయం తెలు సుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించి కేసు దర్యాప్తు జరుపుతున్నారు.

మైటా నూతన కార్యవర్గం ఎన్నిక

హైదరాబాద్, జూలై 21 (నమస్తే తెలంగాణ): మలేషియా తెలంగాణ అసో సియేషన్(మైటా)నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్‌గా సైదం తిరుపతి, వైస్ ప్రెసిడెంట్‌గా చిరుత చిట్టిబాబు, మహిళా ప్రెసిడెంట్‌గా కిరణ్మయి, జనరల్ సెక్రటరీగా సందీప్‌గౌడ్, జాయింట్ సెక్రటరీగా సత్యనారాయణ రావు, ట్రెజరర్‌గా సందీప్‌కుమార్, జాయింట్ ట్రెజరర్‌గా సుందర్‌రెడ్డితో పాటు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

అమెరికాలో రోడ్డు ప్రమాదం తెనాలి వైద్యురాలు మృతి

హైదరాబాద్, జూలై 21 (నమస్తే తెలంగాణ): అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తెనాలికి చెందిన యువ వైద్యురాలు మృతి చెందారు. గుంటూ రు జిల్లా తెనాలి ఐతానగర్‌కు చెందిన జెట్టి హారిక పశువైద్యురాలు. ఎంఎస్ చేయడానికి నిరుడు ఆగస్టులో అమె రికా వెళ్లారు. ఆదివారం ఉదయం అక్కడ జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. మృతదేహాన్ని స్వస్థలా నికి తరలించేందుకు కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఎన్నారైలతో సంప్రదింపులు జరిపారు.

అనుమానంతో భార్య, కూతురు హత్య

అనంతరం రైలు కిందపడి ఆత్మహత్య • అనాథలుగా మారిన ఇద్దరు చిన్నారులు

మారేడ్‌పల్లి, జూలై 21: అనుమానం తో భార్య, కుమార్తెను హత్యచేసిన భర్త ఆ తర్వాత రైలు కింద పడి ఆత్మహత్య చేసు కున్నాడు. ఈ ఘటన బోయిన్‌పల్లి పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మహా రాష్ట్ర బెరుసూర్‌కు చెందిన గణేశ్(35), స్వప్న(30) దంపతులకు త్రివేణి, తనుశ్రీ, నక్షత్ర(11 నెలలు) సంతానం. మహారాష్ట్ర నుంచి మూడేండ్ల క్రితం న్యూబోయిన్‌పల్లి లోని పెద్దతోకట్టకు వచ్చి నివాసముంటు న్నారు. గణేశ్ కూరగాయల ఆటో నడు పుతూ జీవనం సాగిస్తున్నాడు. నక్షత్ర జన్మించాక భార్యపై అనుమానంతో తర చూ గొడవలు జరిగేవి. ఆదివారం తెల్లవారుజామున 4 గంటలకు గణేశ్ తన భార్య, కుమార్తె నక్షత్రను తాడుతో గొంతు నులిమి హత్యచేశాడు. అనంతరం డయల్ 100కు కాల్ చేసి .. భార్య, కుమార్తెను హత్య చేశానని, తాను రైలు కిందపడి ఆత్మ హత్య చేసుకుంటున్నానని సమాచారం అందించాడు. అప్రమత్తమైన బోయిన్‌పల్లి పోలీసులు ఆతని ఇంట్లోకి వెళ్లి చూసేసరికి స్వప్న, నక్షత్ర మృతి చెందిఉన్నారు. గణేశ్ సుచిత్ర సమీపంలో ఉదయం 6 గంటలకు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు.




అనాథలుగా మారిన చిన్నారులు త్రివేణి,తనుశ్రీ

కాంగ్రెస్ సర్కారుపై అసహనం

- ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకత
- అడుగడుగునా అనుభవ రాహిత్యం
- కీలక నిర్ణయాల్లో ప్రభుత్వం తడబాటు
- సొంత పార్టీ నేతల్లోనూ నైరాశ్యం

హైదరాబాద్, జూలై 21 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో వరుసగా చోటుచేసుకుం టున్న పరిణామాలపై అన్ని వర్గాల ప్రజల్లోనూ అసహనం వ్యక్తమవుతున్నది. ఆదరాబాద రాగా నిర్ణయాలు తీసుకుంటున్న ప్రభుత్వం.. ప్రజల నుంచి వ్యతిరేకత రాగానే వెనక్కి తీసు కోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనికితోడు ముఖ్యమంత్రి నుంచి మంత్రుల వరకు ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా వ్యవహరించడంపైనా ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సహా పలువురికి పాలనా అనుభవం లేకపోవడం, కీలక నిర్ణ యాల్లో సైతం తడబాటు వంటివి కాంగ్రెస్ ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నాయని స్వయంగా పార్టీ లోనే చర్చించుకుంటున్నారు. ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి రుణమాఫీ వరకు పథ కాల అమలులో సీఎం రేవంత్ అనుసరించిన తీరు కూడా విమర్శలకు కారణం అవుతు న్నది. ఇటీవల ఒక సామాజిక వర్గంపై రేవంత్ అంతులేని ప్రశంసలు కురిపించడంపైనా విమ ర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి తెలంగాణ సంస్కృతిని అవహేళన చేస్తూ ఒక సామాజికవర్గాన్ని కీర్తిం చటం తమకే నచ్చలేదని కాంగ్రెస్ నేతలే పెద ర్శిస్తున్నారు. శాఖల మధ్య, మంత్రులు, అధి కారులకు మధ్య కొరవడిన సమన్వయ లోపంతో సాధారణ ప్రజానీకం ఇబ్బందు లకు గురవుతున్నది. ఆదర్శ రాష్ట్రంగా తీర్చిది ద్దటంతోపాటు పదేండ్లపాటు కేసీఆర్ తెలం గాణ ప్రతిష్ఠను పెంచటమే కాకుండా అన్ని వర్గాలకు ఆమోదయోగ్యమైన పాలకుడిగా పేరు తెచ్చుకున్నారని, ఈ క్రమంలో కేసీఆర్ మార్క్‌ను పాలనలో మాపాలంటే అంతకన్నా ఎక్కువ పరిణతితో వ్యవహరించాల్సింది పోయి పేలవంగా వ్యవహరిస్తున్నారన్న అభి ప్రాయం నెలకొన్నది. ఇటీవల జరిగిన కలెక్టర్ల సమావేశంలో సీఎం, మంత్రులు, ఆయా శాఖల అధికారుల మధ్య లోపించిన సమన్వ యమే అందుకు నిదర్శనమని చెప్తున్నారు. సీఎంకు పాలనా పరమైన అనుభవరాహిత్యం ఉన్నదనే విషయాన్ని గ్రహించిన అధికారులు క్షేత్రస్థాయిలో నెలకొన్న పరిస్థితులకు భిన్న మైన విషయాలను ప్రభుత్వానికి నివేదిం చటం వల్లే ఇటీవల తాము తీసుకున్న నిర్ణ యాలు బెడిసికొడుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పక్కా కసరత్తు చేయ కుండా అంచనాలపై రైతురుణమాఫీ రూ. 2 లక్షలకు బదులు రూ. లక్షతో ప్రారంభిం చటం రైతాంగంలో తీవ్ర వ్యతిరేకతకు కారణ మైంది. గ్రూప్ 2 పరీక్షను ఉద్యోగార్థులు కోర గానే వాయిదా వేస్తేపోయేదని, తరువాత వేసినా ఫలితం లేకుండాపోయిందని అంటు న్నారు. రుణమాఫీకి రేషన్‌కార్డు నిబంధన, సంక్షేమ పథకాల విషయంలో సర్వే చేస్తామ న్న ప్రకటించి తీరా విమర్శలు వెల్లువెత్త డంతో ఆపియాలని ఉత్తర్వులు ఇవ్వడం వంటి అనేక అంశాల్లో ప్రభుత్వం తొలుత నిర్ణయం తీసుకుని తర్వాత వాయిదా వేయ డమో, రద్దు చేయడమో చేస్తున్నారు. దీంతో ప్రజలు కేసీఆర్ పాలనను గుర్తుచేసుకుంటు న్నారు. రాష్ట్రంలో ఇలాంటి పరిస్థితి ఒకటి వస్తుందని అనుకోలేదని వాపోతున్నారు.



ఆమనగల్‌లో పద్మనాయకుల రేఖాచిత్రాలు

హైదరాబాద్, జూలై 21 (నమస్తే తెలంగాణ): రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండ లం రాంనూతల శివారులోని అనంతగిరి గుట్టల్లోని గుహల్లో 14వ శతాబ్దం నాటి పద్మనాయకుల రేఖాచిత్రాలు (పిక్టోగ్రాఫ్స్) ఉన్నాయని చరిత్రకారుడు ద్యావనపల్లి సత్య నారాయణ తెలిపారు. ఆమనగల్ దగ్గర అయ్యసాగర్ వీరభద్రస్వామి ఆలయానికి సమీపంలోని బ్రహ్మదేవునిగుట్ట, విష్ణుదేవు నిగుట్ట(అనంతగిరి)లను పరిశీలించినప్పుడు ఈ పిక్టోగ్రాఫ్స్ కనిపించినట్టు పేర్కొన్నారు. ఇవి ఉన్న గుహలను స్థానిక గిరిజనులు సున్నం పూశారని, దీంతో చరిత్ర పూర్వయు గపు ఆదిమమానవులు వేసిన ఎరుపు రంగు బొమ్మలు కనుమరుగైనట్టు చెప్పారు. అనం తగిరి గుహలో ప్రస్తుతం మూడుకొట్ల పిక్టో గ్రాఫ్స్ కనిపిస్తున్నాయని, వాటిలో ప్రధాన గుహ, వైరవి గుహ, గుండు పాదం ముఖ్య మైనవి అని వివరించారు. తూర్పునకు అభి ముఖంగా ఉన్న పడగలాంటి కొండ గుహలో గుర్రం, వినాయకుల రేఖాచిత్రాలు ఉన్నట్టు ఆయన పేర్కొన్నారు.

శ్రీచైతన్య విద్యార్థికి ప్రధాని మోదీ ప్రశంసలు

- ఐఎంఓ-24లో స్కూల్ విద్యార్థి ఆదిత్యకు గోల్డ్ మెడల్
- ఆరుగురు విద్యార్థుల భారత బృందానికి నాలుగో ర్యాంక్
- హర్షం వ్యక్తం చేసిన శ్రీచైతన్య విద్యాసంస్థల యాజమాన్యం



ఇంటర్నేషనల్ మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన శ్రీచైతన్య విద్యార్థులు

హైదరాబాద్, జూలై 21: విద్యారంగంలో అ గ్రగామిగా నిలుస్తూ ఎందరో విద్యార్థులను విజే తలుగా తీర్చిదిద్దుతున్న శ్రీచైతన్య విద్యాసంస్థలు మరో మైలురాయిని అధిగమించాయి. ప్రపంచ వ్యాప్తంగా పేరు మంది విద్యార్థులు పోటీపడిన ఇంటర్నేషనల్ మ్యాథ్స్ ఒలింపియాడ్(ఐఎం ఓ)-2024లో భారత బృందం అద్భుతమైన ప్రతిభను చాటి ప్రపంచ వ్యాప్తంగా నాలుగో స్థా నంలో నిలిచింది. దేశానికి చెందిన ఆరుగురు వి ద్యార్థుల బృందం ఐఎంవోలో నాలుగు బంగా రు, రజత పతకం, గౌరవప్రదమైన ప్రస్తావనతో నాలుగో ర్యాంకులో నిలిచింది. ఈ బృందంలో శ్రీచైతన్య టెక్నో స్కూల్ బాచుపల్లి బ్రాంచ్‌కు చెం దిన విద్యార్థి ఆదిత్య మంగుడి ఉత్తమ ప్రతిభ కనబర్చడం విశేషం. ఇటీవల బాత్(యూకే)లో ముగిసిన 65వ ఇంటర్నేషనల్ మ్యాథ్స్ ఒలింపి యాడ్‌లో ఈ ఘనత దక్కింది. ఈ చారిత్రక విజ యాన్ని సాధించడంలో ఉత్తమ ప్రతిభ కనబ ర్చిన శ్రీచైతన్య విద్యార్థి ఆదిత్యతోపాటు భారత బృందాన్ని ప్రధాని మోదీ ఎక్స్(ట్విట్టర్)వేదికగా అభినందించారు. భారతీయ నాలుగో స్థానంలో నిలిచిన విద్యార్థుల బృందానికి శ్రీచైతన్య విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్లు సుష్మ, సీమ అభినం దనలు తెలిపారు. ఆదిత్య తమ స్కూల్‌లో 6వ తరగతి నుంచి చదువుతున్నాడని, ప్రస్తుతం 12 తరగతి చదువుతున్నాడని, ఐఎంవోలో బంగా రు పతకం సాధించడం వెనుక అంకితభావం, కృషి ఉందని కొనియాడారు.

అత్తాపూర్‌లో రౌడీషీటర్ల పాగా

- కోట్ల రూపాయల స్థలం కబ్జాకు యత్నం
- తుపాకులు, కత్తులు, వేట కుక్కలతో పహారా
- 9మంది రౌడీషీటర్ల అరెస్టు

హైదరాబాద్ సిటీబ్యూరో, జూలై 21 (నమ స్తే తెలంగాణ): ఖరీదైన స్థలం కనిపించిందంటే చాలు వారు గద్దల్లా వాలిపోతారు. అవసరమైతే ప్రాణాలు తీసైనా ఆ స్థలాన్ని లాగేసుకుంటారు. వారికి అండగా ఎలాంటి లోక్‌విభాయో తెలి యదు కానీ, ఖాళీ స్థలాల్లో దర్జాగా తిష్టవేసి అక్కడున్న వారిని బెదిరించి, కాదంటే అడ్డు తొ లగిస్తారు. కోట్ల రూపాయల విలువైన స్థలాన్ని చేజిక్కించుకుంటారు. ఈ క్రమంలోనే రాజేం ద్రనగర్ జోన్ అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధి లోని అత్తాపూర్‌లో ఉన్న ఖాళీ స్థలంపై వారి కన్ను పడింది. కోట్ల రూపాయల విలువైన 500 గజాల స్థలాన్ని కబ్జా చేసేందుకు పథకం వేశా రు. కొన్ని రోజుల క్రితం ఆ స్థలంలో తిష్టవేశా రు. తుపాకి, కత్తులు వంటి మారణాయుధా లతోపాటు వేటకుక్కలను జోన్‌లో పెట్టి ఆ స్థ లంలోకి ఎవరూ రాకుండా రాత్రింబవళ్లు పహా రా కాస్తున్నారు. గమనించిన స్థానికులు పోలీ సులకు సమాచారం అందించడంతో ఎస్‌వోటీ బృందం అక్కడకు చేరుకుని వారిని అరెస్ట్ చేసిం ది. 9 మంది రౌడీషీటర్లను అరెస్ట్ చేసి వారి నుంచి ఎయిర్‌గన్, నాలుగు తల్వార్లు, కత్తులు, గొడ్డళ్లు, వేటకుక్కలతో కూడిన బోలెరో స్వా ధీనం చేసుకున్నట్లు రాజేంద్రనగర్ డీసీపీ చింత మనేని శ్రీనివాస్ వెల్లడించారు. ప్రభుత్వ, ప్రైవే టు స్థలాలను కబ్జా చేసి, ప్రజలను భయభ్రాం తులకు గురిచేస్తే ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని డీసీపీ హెచ్చరించారు.

తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

హైదరాబాద్, జూలై 21 (నమస్తే తెలంగాణ): తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతున్నది. వెంకటేశ్వరస్వా మిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులతో 31 కంపార్టుమెంట్లు నిండి పోయాయి. టోకెన్లు లేని భక్తులకు 16 నుంచి 18 గంటల్లో సర్వదర్శనం కలుగుతున్నదని టీటీడీ అధికారులు తెలిపారు. శనివారం భక్తులు సమ ర్పించిన కానుకల ద్వారా రూ. 4.25 కోట్లు ఆదాయం వచ్చినట్టు తెలిపారు. శ్రీవారి ఆలయంలో ఆదివారం తిరు మల పెద్దజీయర్ నేతృత్వంలో చాతు ర్మాస దీక్షా సంకల్పం నిర్వహించారు. ఆలయ మహాద్వారం వద్ద టీటీడీ ఈవో జే శ్యామలారావు, జేఈవో వీర బ్రహ్మం స్వాగతం పలికారు. అన్నప్ర సాదాలకు వాడే సరుకుల్లో లోపాలు గుర్తించినట్టు ఈవో తెలిపారు. తిరు మల లడ్డూ నాణ్యత లేకపోవడానికి అందులో వినియోగించే నెయ్యి కార ణమని స్పష్టం చేశారు. వాటన్నింటినీ సరిదిద్ది ప్రక్షాళన చేస్తామని స్పష్టం చేశారు. గత నెల రోజుల్లో గుర్తించిన లోపాలను మీడియాకు వెల్లడించారు. వాటిని సరిదిద్దేందుకు తీసుకుంటున్న చర్యలను కూడా వివరించారు. లడ్డూ తయారీలో వాడే ముడి సరుకుల పరీ క్షకు తిరుమలలోనే ల్యాబ్ ఏర్పాటు చేసేందుకు ఎఫ్‌ఎస్‌ఎస్‌ఏ ముందుకొ చ్చిందని తెలిపారు.

శాకంబరి దేవిగా శ్రీశైలం భ్రమరాంబ

హైదరాబాద్, జూలై 21 (నమస్తే తెలంగాణ): అష్టాదశ శక్తిపీఠం, జ్యోతి ర్లింగ క్షేత్రమైన శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయంలో శాకం బరి ఉత్సవాలను నేత్రపర్వంగా ప్రారంభమయ్యాయి. మూడురోజుల పాటు జరుగనున్న ఈ ఉత్సవాల్లో ఆషాఢ పౌర్ణమి సందర్భంగా భ్రమ రాంబ అమ్మవారి ఆలయాన్ని కూర గాయలు, ఆకుకూరలతో అలంకరిం చారు. కూరగాయలు, వివిధ రకాల పండ్లతో భ్రమరాంబాదేవి మూల మూర్తితోపాటు ఉత్సవమూర్తి, ఆలయ ప్రాంగణంలోని రాజరాజే శ్వరి అమ్మవారు, అన్నపూర్ణాదేవి, గ్రామదేవతైన అంకాలమ్మ అమ్మవా రిని అలంకరించి విశేష పూజలు నిర్వ హించారు. కార్యక్రమంలో అర్చ కులు, వేదపండితులు ఏఈవో జే స్వాములు, పర్యవేక్షకులు అయ్యన్న తదితరులు పాల్గొన్నారు.

ఆటుపోట్లకు ఆస్కారం

మార్కెట్ పల్స్

దేశీయ స్టాక్ మార్కెట్లలో గత వారం సైతం నూతన రికార్డులు నమోదయ్యాయి. అయితే వరుస లాభాలతో సూచీలు గరిష్ఠ స్థాయిల్లో కదలాడుతున్న వేళ.. మదుపరులు లాభాల స్వీకరణ దిశగా అడుగులు వేశారు. దీంతో ఓవరాల్‌గా స్వల్ప లాభాలతోనే సరి పెట్టుకోవాల్సి వచ్చింది. ఈ క్రమంలోనే అంతకుముందు వారం ముగింపుతో చూస్తే బాంబే స్టాక్ ఎక్స్చేంజ్ (బీఎస్‌ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 85.31 పాయింట్లు పెరిగి 80,604.65 వద్ద నిలిచింది. అలాగే నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ (ఎన్‌ఎస్‌ఈ) సూచీ నిఫ్టీ 28.75 పాయింట్లు అందుకుని 24,530.90 వద్దకు చేరింది. శుక్రవారం భారీ నష్టాలు వాటిల్లకపోతే సూచీలు నయా ఆల్‌టైమ్ హైల్లోనే ఉండేవి. ఇక ఈ వారం కూడా మదుప రులు ఆయా సంస్థల త్రైమాసిక ఆర్థిక ఫలితాల ఆధారంగా తమ పెట్టుబడు లపై నిర్ణయం తీసుకునే వీలున్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2024-25)గాను తొలి త్రైమాసికం (ఏప్రిల్-జూన్) కోసం కంపెనీలు తమ ఫైనాన్షియల్ రిజల్ట్స్‌ను ప్రక టిస్తున్న విషయం తెలిసిందే. అయినప్పటికీ సూచీలు రికార్డుస్థాయి గరిష్ఠాల్లో ఉన్నందున పెట్టుబడులు-ఉపసంహరణల మధ్య ఇన్వె స్టర్లు కొట్టుమిట్టాడేందుకే అవకాశాలు ఎక్కు వగా ఉన్నాయి. కాగా, గ్లోబల్ స్టాక్ మార్కెట్లు, విదేశీ సంస్థాగత మదుపరుల పెట్టుబడులు, అంతర్జాతీయ పరిణామాలు, డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ ఎప్పట్లాగే ఈ వారం కూడా భారతీయ స్టాక్ మార్కెట్ల తీరును నిర్దేశించను న్నాయి. అమ్మకాల ఒత్తిడి ఎదు రైతే నిఫ్టీ 24,200 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకో వచ్చు. దీనికి దిగువన ముగిస్తే 23,900 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని ఆర్థిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఎగువన 24,700-24,900 మధ్యకు నిఫ్టీ చేరుకోవచ్చని కూడా చెప్తు న్నారు.





ఆఖర్లో కాదు..

రుణ చెల్లింపుల్లో లాభం ఇలా



మనలో ప్రతి ఒక్కరూ ఎప్పుడో ఒకప్పుడు బ్యాంకు ల్లో లేదా బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ)ల్లో రుణాన్ని తీసుకోవడం సహజం. అయితే ఆ రుణ భారాన్ని వీలైనంత తర్వగా తీర్చే సుకుందామనుకొని కొన్ని పొరపాట్లు చేస్తుంటారు. దీనివల్ల నష్టాల పాలవు తుంటారు. అందుకే రుణ చెల్లింపుల విష యంలో ఎప్పుడు? ఎలా? అన్నది ఆత్యంత ముఖ్యమైన అంశం. బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు లోన్లు తీసుకున్నప్పుడు.. వడ్డీతో కలిపి ఆ మొత్తాన్ని నెలసరి లేదా రుణగ్రహీత ఎంచుకున్న కాలవ్యవధిలో సమాన ఈఎంఐలుగా పంచుతారు. అయితే ఈ నెలవారీ వాయిదాల్లో మొదట చెల్లిస్తుపోయే వాటిలో ఎక్కువ మొత్తం రుణంపై రుణదాతలు వసూలు చేసే వడ్డీనే ఉంటుం ది. కాలం గడుస్తున్న కొద్దీ చివర్లో ఉండే ఈఎంఐల్లో వడ్డీకన్నా అసలు ఉంటుంది. అంటే.. రుణం తీసు కున్న తొలినాళ్లలో చెల్లించే ఈఎంఐల్లో ఎక్కువ మొత్తం వడ్డీ కిందనే పోతుంది. అసలు రుణంలో మైనస్ అయ్యేది చాలా తక్కువ. అలాగే ఆఖర్లో చెల్లించే ఈఎంఐల్లో వడ్డీకన్నా అసలు రుణమే ఎక్కువగా ఉంటుంది. కాబట్టి రుణ భారం తగ్గించుకోవాలనుకునే వారు మొదట్లోనే వీలైనంత చెల్లించడం మంచిది. ఆఖర్లో ఒకేసారి చెల్లించడం కన్నా ఈఎంఐలకు అదనం గా ఎంతోకొంత చెల్లిస్తుండటం ఉత్తమం.

లోన్ పోర్టబులిటీ

రుణాలపై వివిధ బ్యాంకులు, సంస్థలు రకర కాల వడ్డీరేట్లను అమలుచేస్తుంటాయి. రుణ గ్రహీత సిబిల్ స్కోర్‌తోపాటు మరికొన్ని అంశాలు ఇందులో ప్రధాన పాత్ర పోషిస్తాయి. అయితే మనం తీసుకున్న రుణంపై వడ్డీరేటు ఎక్కువగా ఉందను కుంటే.. ఎందులో తక్కువగా ఉందో తెలుసుకుని ఆ మొత్తం రుణాన్ని అక్క డికి మార్చుకోవడం ఉత్తమం. దీన్నే లోన్ పోర్టబులిటీ అంటారు. దీనివల్ల వడ్డీ భారం తగ్గుతుంది. కానీ ఈ ప్రక్రి యకు కొన్ని ఛార్జీలు వర్తిస్తాయి. వీటన్ని టిని కలిపి లెక్కించి రుణాన్ని ఏ సంస్థ నుంచి మరో సంస్థకు మార్చుకోవడం లాభమా? నష్టమా? అన్నది తెల్సుకోవాలి. లేకపోతే భారం మరింత పెరిగే ప్రమాదం ఉన్నది.



ఐటీఆర్‌లో సెక్షన్‌తో కొడదాం



ఇది ఆదాయ పన్ను రిటర్న్ (ఐటీఆర్)ల కాలం. 2023-24 ఆర్థిక సంవత్సరానికి (2024-25 మదింపు సంవత్సరం) ఈ నెలాఖరులోగా (జూలై 31) ఐటీఆర్‌ను దాఖలు చేయాల్సి ఉంటుంది. దీంతో పన్ను ఆదా కోసం ఉన్న మార్గాలను అంతా వెతుకుతున్నారు. అయితే అందరికీ తెలిసింది సెక్షన్ 80సీ మాత్రమే. కానీ ఐటీ చట్టంలోని వివిధ సెక్షన్ల కింద రకరకాల పెట్టుబడులు, ఖర్చులు, రుణాల చెల్లింపులు, వడ్డీ ఆదాయాలపైనా పన్ను మినహాయింపులను పొందవచ్చు. వాటిని పరిశీలిస్తే..

1. నేషనల్ పెన్షన్ సిస్టమ్

నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పీఎస్)లో పెట్టుబడులకు సెక్షన్ 80సీ కింద రూ.1.5 లక్షలదాకా పన్నును ఆదా చేసుకోవచ్చు. ఇక సెక్షన్ 80సీసీడీ (1బీ) కింద అదనంగా మరో రూ.50,000 ఆదా చేయవచ్చు. మొత్తంగా రూ.2 లక్షల ఆదా అవుతాయి.

2. ఆరోగ్య బీమా

సెక్షన్ 80డీ కింద ఆరోగ్య బీమా ప్రీమి యంను పాలసీ చేసుకోవచ్చు. ఎంత? అన్నది పాలసీ కవరేజీ, వయసుపై ఆధార పడి ఉంటుంది. ఇలా రూ.25,000, రూ.50,000, లక్ష రూపాయల వరకు పన్ను ఆదా చేసుకోవచ్చు.

3. విద్యారుణం

పిల్లల విద్య కోసం రుణం తీసుకున్నట్ట యితే.. దాని చెల్లింపులపైనా పన్ను మినహా యింపును క్లెయిం చేసుకోవచ్చు. సెక్షన్ 80ఈ కింద విద్యా రుణంలోని వడ్డీ భాగంపై పన్ను మినహాయింపును పరిమితి అనేదే లేకుండా పొందవచ్చు. రుణాన్ని చెల్లించేది తల్లిదండ్రులా.. పిల్లలా.. అన్న తేడా లేకుండా ఈ ప్రయోజనాన్ని అందుకోవచ్చు.

4. హోమ్‌లోన్ వడ్డీ

గృహ రుణ చెల్లింపులపై రెండు మార్గాల్లో పన్ను మినహాయింపును క్లెయిం చేసుకోవచ్చు. ఒకటి సెక్షన్ 80సీ కింద అసలుపై రూ.1.5 లక్షల వరకు పన్ను ఆదా చేసుకో వచ్చు. మరొకటి సెక్షన్ 24 కింద వడ్డీ భాగంపై రూ.2 లక్ష లదాకా పన్ను ఆదా కోర వచ్చు. కొన్ని ఇండ్లో మీరున్నా.. లేదా దానిపై అద్దె ఆదాయం పొందు తున్నా.. పన్ను మినహా యింపులను అందుకో వచ్చు.

5. తొలిసారి ఇంటి కొనుగోలుపై

తొలిసారి ఇంటిని కొనుగో లుచేసేవారికి సెక్షన్ 80ఈఈ కింద గృహ రుణ వడ్డీపై కేంద్ర ప్రభుత్వం అద నపు పన్ను ప్రయోజ నాలను కల్పిస్తున్నది. ఈ సెక్షన్‌లో రూ.50,000 వరకు ఎక్స్‌ట్రా ట్యాక్స్ క్లెయిములు చేయవచ్చు. సెక్షన్ 24 కింద వర్తించే మినహా యింపులకు అదనం. దీంతో రూ.2.5 లక్షల వరకు పన్ను ప్రయో జనం ఉంటుంది. అయితే మీ పేరిట ఇంతకుముందు ఏ ఇల్లూ ఉండరాదు. అలాగే కొనే ఇంటి విలువ రూ.50 లక్షలు మించరాదు. తీసు కునే అప్పు కూడా రూ.35 లక్షలు దాట రాదు.

6. హెచ్ఆర్ఏ

ఉద్యోగులకు వారి సంస్థ యాజమా న్యాలు హౌజ్ రెంట్ అలవెన్స్ (హెచ్ఆర్ఏ)ను ఇస్తే.. అద్దెపై పన్ను మినహా యింపును పొందవచ్చు. సెక్షన్ 80జీజీ కింద ఈ అవ కాశం ఉంటుంది.

7. ఎస్బీ అకౌంట్ వడ్డీ

సేవింగ్స్ బ్యాంక్ (ఎస్బీ) అకౌంట్ నుంచి అందుకునే వడ్డీ ఆదాయం పైనా పన్ను మినహాయింపును కోరవచ్చు. వడ్డీ ఆదాయం రూ.10,000 వరకుంటే సెక్షన్ 80టీటీఏ కింద ఎవరైనా వ్యక్తి లేదా హిందూ అవిభాజ్య కుటుంబం (హెచ్‌యూ ఎఫ్) ఐటీ ప్రయోజనాన్ని పొందవచ్చు.

8. దివ్యాంగుల కేర్ టేకర్‌గా..

మీరు దివ్యాంగుల బాగోగులు చూసుకుం టున్నట్టయితే సెక్షన్ 80డీడీ కింద వారి ఖర్చు లపై చేస్తే పన్ను మినహాయింపులను కోరవచ్చు. అంగ వైకల్యాన్నిబట్టి మినహాయింపు ఎంత? అన్నది తెలుస్తుంది. రూ.75,000-రూ.1.25 లక్షల మేర ఉంటుంది.

9. వైద్య ఖర్చులకు..

క్యాన్సర్, నరాల వ్యాధులు, ఎయిడ్స్ వంటి రోగాల వైద్య ఖర్చులపైనా ఐటీ మిన హాయింపును తీసుకోవచ్చు. సెక్షన్ 80డీడీబీ కింద రూ.40,000 వరకు పన్ను తగ్గింపును పొందవచ్చు. సీనియర్ సిటిజన్లకైతే లక్ష రూపాయలదాకా ప్రయోజనం ఉంటుంది.

10. విరాళాలు

విరాళాలపై సెక్షన్ 80జీ కింద పన్ను మిన హాయింపును క్లెయిం చేయవచ్చు. అయితే మొత్తం డొనేషన్‌పై ప్రయోజనం రాదు. అలాగే గుర్తింపు పొందిన ఛారిటబుల్ సంస్థకు విరాళం ఇస్తేనే ఈ సౌకర్యం ఉంటుంది.



పన్ను వర్తించే శ్లాబులో మీ ఆదాయం ఉన్నట్టైతే.. ప్రతి ఆర్థిక సంవత్సరం ఐటీఆర్‌ను తప్పక దాఖలు చేయాల్సిందే. అయితే ఆదాయ పన్ను పరిధిలో మనం లేమ కదా.. అని చాలా మంది ఐటీఆర్‌ను వైల్ చేయ కుంటారు. కానీ ఐటీ పరిధి లోకి రాకున్నా..

నిల్ ఐటీఆర్‌తో లాభాలివి..


ఏటా నిల్ ఐటీఆర్‌ను దాఖలు చేస్తే పలు ప్రయోజనాలున్నాయి. 60 ఏండ్లలోపున్నవా రికి పాత పన్ను విధానంలోనైతే రూ.2.5 లక్షలు, కొత్త పన్ను విధానంలోనైతే రూ.3 లక్షలదాకా వార్షిక ఆదా యం ఉన్నా పన్నులు చెల్లించనక్కర్లేదు. ఇక నిల్ ఐటీఆ ర్‌ను దాఖలు చేస్తే వీసా దరఖాస్తుల కోసం ప్రధాన ఆదాయ ధ్రువీకరణగా ఉపయోగపడుతుంది. అలాగే రుణాలకు దరఖాస్తుచేసుకున్నప్పుడు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ట్యాక్స్ రిఫం డ్లకూ దోహదపడుతుంది.

వైభవంగా లష్కర్ మహంకాళి బోనాలు

అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్‌రెడ్డి • బోనం సమర్పించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్



బేగంపేట, జూలై 21: సికింద్రాబాద్‌లోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. అమ్మవారి జాతర సందర్భంగా లష్కర్‌లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకున్నది. మహంకాళి అమ్మవారి దేవాలయాన్ని బంతి పూలతో అందంగా తీర్చిదిద్దారు. ఆదివారం ఉదయం 3.30 గంటలకు రాష్ట్రమంత్రి పొన్నం ప్రభాకర్ అమ్మవారికి బోనం సమర్పించగా.. 8.30 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి కూడా అమ్మవారికి బోనం సమర్పించారు. జాతరలో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా మాసిందుకు దేవాదాయ శాఖతో పాటు పోలీస్ అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన సాధారణ భక్తులకు 3, బోనాలు సమర్పించే మహిళలకు 2, వీవీఐపీ ఒక క్యూలైన్ ఏర్పాటు చేశారు. దీంతో అనేక మంది భక్తులు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు ప్రశాంతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తుల కోసం జలమండలి అధికారులు తాగునీటి కేంద్రాలను ఏర్పాటు చేశారు. జాతరను తిలకించేందుకు వివిధ ప్రాంతాల్లో ఎల్‌ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేశారు. క్యూలైన్లలోని భక్తులకు జీహెచ్‌ఎంసీ సిబ్బందితోపాటు వివిధ విభాగాల వలంటీర్లు సహాయ సహకారాలు అందించారు.



సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు వస్తున్న భక్తులు

నూలుపోగే.. ఉరితాడు!

> మొదటిపేజీ తరువాయి...

కోవిడ్ కాలంలోనూ చీరల పంపిణీని కొనసాగించింది. ఏటా మహిళలకు కోటి చీరల దాకా కానుకగా అందించింది. 25 నుంచి 30 విభిన్న డిజైన్లలో సుమారు 240 రకాల చీరలను పది రంగుల్లో పంపిణీ చేసింది.

ఇందుకు ఏటా ప్రభుత్వం రూ.320 కోట్ల నుంచి రూ.350 కోట్ల వరకు ఖర్చు చేసింది. వీటిలో 90 శాతం వరకు చీరల తయారీ ఆర్డర్లను జనవరిలోనే సిరిసిల్ల, వరంగల్, కరీంనగర్ చేనేత కార్మికులకు ప్రభుత్వం ఇచ్చేది. చీరల తయారీ ఏప్రిల్ నుంచి అక్టోబర్ దాకా కొనసాగేది. దాదాపు 15 వేల పవర్‌లూమ్స్ కార్మికులకు చేతినిండా పనిదొరికేది. పేద మహిళలు, చేనేత, అనుబంధ కార్మికులు, ఇతరులకు ఈ పథకం ఎంతగానో ఉపయోగపడింది. కాంగ్రెస్ ప్రభుత్వం బతుకమ్మ చీరల తయారీ ఆర్డర్లు నేటికీ ఇవ్వకపోవడంతో ఒక్కసారిగా చేనేత పరిశ్రమ సంక్షోభంలో పడింది. పవర్‌లూమ్స్‌లో పనిలేక, బాధలు తాళలేక నేతన్నలు బలవన్మరణాలకు పాల్పడ్డారు. ఇటీవల పద్మశాలి సంఘం, చేనేత సహకార సంఘం ప్రతినిధులు చేనేత, జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును కలిసి నేత కార్మికుల సమస్యలు, పరిశ్రమ సంక్షోభం గురించి వివరించారు. ప్రభుత్వ పరంగా అండగా నిలవాలని కోరారు. నేతల ఆత్మహత్యలు ఆగాలంటే తక్షణమే బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇవ్వాలని విజ్ఞప్తిచేశారు. కానీ, ఆర్డర్లపై స్పష్టంగా చెప్పకుండా దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు మంత్రి చెప్పారని నేతలు పేర్కొన్నారు.

కరెంట్ యూనిట్ ధర పెంచిన కాంగ్రెస్

బీఆర్‌ఎస్ ప్రభుత్వం 4వ క్యాటగిరీ కింద పవర్‌లూమ్స్‌కు విద్యుత్తును రూ.4కు యూనిట్ చొప్పున సరఫరాచేసింది. ఇందులో రూ.2 సబ్సిడీ పోను రూ.2 మాత్రమే చెల్లించాల్సి వచ్చేది. ఇప్పుడు దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యుత్తును 3వ క్యాటగిరీ కిందకు మార్చడం వల్ల యూనిట్‌కు రూ.8.5 చెల్లించాల్సి వస్తున్నది. 10 హెచ్‌పీ సామర్థ్యం దాటిన పవర్‌లూమ్స్ యాజమానులు యూనిట్‌కు రూ.8.5 చెల్లించాల్సి వస్తున్నందున పది లూమ్స్ ఉన్న యజమాని ఒక్క కార్మికుడితో ఐదు లూమ్స్‌నే నడిపిస్తున్నారు. ఫలితంగా చాలా మందికి పనిలేకుండా పోతున్నది. నేతన్న బీమా, త్రిఫ్ట్, నేతన్న చేయూత పథకాలు కూడా సక్రమంగా అమలుకావడం లేదు. నేత కార్మికులను యజమానులు చేయాలనే ఉద్దేశంతో కేసీఆర్ ప్రభుత్వం రూ.350 కోట్లతో సిరిసిల్లలో 'వర్కర్ టు ఓనర్' పథకాన్ని నిర్మించింది. విద్యుత్తు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించింది. కేవలం లూమ్స్ ఏర్పాటు చేయడమే మిగిలింది. ఈ క్రమంలో ప్రభుత్వం మారడంతో వర్కర్ టు ఓనర్ పెద్ద వ్యవహారం నిలిచిపోయింది. లూమ్స్ రాకపోవడంతో నేత కార్మికుల శాశ్వత ఉపాధికి గండి పడింది. లూమ్స్ వస్తే 1100 మంది కార్మికులకు ఉపాధి లభిస్తుంది.

ఆగిన సంక్షేమ పథకాలు

గత కేసీఆర్ ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమానికి అనేక పథకాలు, ఇతర కార్యక్రమాలు అమలుచేసింది. బడ్జెట్ కేటాయింపులూ పెంచింది. మగ్గాల ఆధునికీకరణకు ఆర్థిక సహాయం అందించింది. రుణాలు మాఫీచేసింది. మార్కెట్ అనుసంధానం వంటి చర్యలు చేపట్టింది. వర్క్ ఆర్డర్లు పెంచింది. బతుకమ్మ చీరల ఉత్పత్తి, స్కూల్ యూనిఫాంల తయారీ వంటి పనులు అప్పగించింది. ఈ చర్యలు చేనేత పరిశ్రమకు పునరుజ్జీవాన్నిచ్చాయి. ఆర్థిక స్థిరత్వాన్ని తీసుకొచ్చాయి. చేతి నిండా పని దొరకడంతో నేతన్నల ఆత్మహత్యలు ఆగిపోయాయి. గతంలో మహారాష్ట్రలోని భీవండి కి ఉపాధి కోసం వలస పోయిన నేత కార్మికులు తిరిగి స్వస్థలాలకు చేరుకున్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ పథకాలను కొనసాగించడంలో రేవంత్‌రెడ్డి సర్కారు విఫలమైంది. ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా వస్త్ర పరిశ్రమ సంక్షోభంలో పడింది.

నేత కార్మికుల కోసం బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలుచేసిన ముఖ్యమైన పథకాలు

చేనేతరంగం

1. పావలా వడ్డీ పథకం
2. మగ్గాల ఆధునికీకరణ
3. చేనేత వస్త్ర ప్రదర్శన
4. చేనేత రంగంలో శిక్షణ, మౌలిక సదుపాయాల కల్పన
5. మార్కెట్ ఇన్సెంటివ్స్
6. హ్యాండ్లూం పార్కు గద్వాల

పవర్ లూం రంగం

1. సిరిసిల్ల టెక్స్ టైల్ పార్కు
2. మినీ టెక్స్‌టైల్ పార్కు వరంగల్
3. టీ-టీఏపీ 2017-2020
4. సిరిసిల్ల అప్పరెల్ పార్కు
5. వర్కర్-టు-ఓనర్ పథకం
6. మరమగ్గాల సేవా కేంద్రం ఏర్పాటు
7. మరమగ్గాలకు వినియోగించే విద్యుత్తు పై 50% సబ్సిడీ
8. మరమగ్గాల ఆధునికీకరణ

గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలుచేసిన పథకాలు

- చేనేత మిత్ర పథకం కింద ముడిసరుకు కొనుగోలుపై 40 శాతం సబ్సిడీ
- నేతన్నకు చేయూత పథకం కింద పొదుపు చేసుకునే 8 శాతం వేతనానికి ప్రభుత్వం 16 శాతం కలిపి ఖాతాలో జమ
- రుణమాఫీ పథకం కింద ఏప్రిల్ 2010 నుంచి మార్చి 2017 వరకు రూ.28.96 కోట్ల రుణాలు మాఫీ. ఫలితంగా ఒక్కొక్కరికి రూ.లక్ష వరకు మాఫీ అయింది. 10,148 మంది చేనేత కార్మికులకు లబ్ధి కలిగింది.
- కార్మికులెవరైనా మరణిస్తే ఆతడి కుటుంబానికి నేతన్న పథకం ద్వారా రూ.5 లక్షల ఆర్థిక సహాయం
- నేత కార్మికుల నైపుణ్యతను గుర్తించి వారికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరిట అవార్డుల ప్రదానం
- పావలా వడ్డీ పథకం, మార్కెటింగ్ ప్రోత్సాహకాలు
- చేనేత సంఘాలకు 49 కామన్ వర్క్ షెడ్ల నిర్మాణం
- ప్రతి సోమవారం ప్రభుత్వ ఉద్యోగులంతా చేనేత వస్త్రాలు ధరించాలనే నియమం
- బతుకమ్మ చీరల ఆర్డర్లు, పిల్లల యూనిఫామ్‌లు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఉపయోగించే వస్త్రాల ఆర్డర్లు

కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలి

> తెలంగాణలో జనవరి నుంచి ఇప్పటి వరకు 12 మంది చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారు. ఇందుకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలి. నేత కార్మికుల ఆత్మహత్యల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలి. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించాలి. చేనేత కార్మికులకు ప్రయోజనం, పని కల్పించే పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసింది. దీనివల్ల నేత సమాజంలో నిరుద్యోగం, పేదరికం పెరిగి కనీసం మందులు కూడా కొనలేని దుస్థితిలో నేత కార్మికులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు.
>
> -శ్రీ తారక రామారావు, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్



ఏడు నెలల్లో ఆత్మహత్య చేసుకున్న నేత కార్మికులు

మృతుడి పేరు	తేదీ	ఘటనాస్థలం
1.గుర్రిల్ల వరేశ్	20.1.2024	యాదాద్రి భువనగిరి
2.తడక శ్రీనివాస్	13.03.2024	సిరిసిల్ల
3.పెంటి వెంకన్న	17.03.2024	ఖమ్మం
4.సిరిపురం లక్ష్మీనారాయణ	07.04.2024	సిరిసిల్ల
5.ఈగ రాజు	25.04.2024	సిరిసిల్ల
6.అదిచెర్ల సాయి	26.04.2024	సిరిసిల్ల
7.బంగారు మల్లేశం	26.04.2024	సిరిసిల్ల
8.వెంకటేశం	16.06.2024	కరీంనగర్
9.కుడిక్యాల నాగరాజు	22.06.2024	సిరిసిల్ల
10.సతీశ్	26.06.2024	సిరిసిల్ల
11.వల్లె యాదగిరి	03.07.2024	సిరిసిల్ల
12.ఏలే శంకరయ్య	12.07.2024	నల్లగొండ



రాష్ట్రంలో నేతన్నల వివరాలు

- యాన్సిలరీ వర్కర్లు సహా చేనేత కార్మికులు : 40,533
- పవర్‌లూమ్స్‌పై ఆధారపడి జీవిస్తున్న కార్మికులు : 35,762
- చేనేత సహకార సంఘాలు : 336
- చేనేత సహకార గ్రూపులు : 615
- పవర్‌లూమ్ సహకార సంఘాలు : 157
- గార్మెంట్ సొసైటీలు : 122

బీఆర్‌ఎస్ హయాంలో బతుకమ్మ చీరల పంపిణీ ఇలా..

2017 95,48,439	2018 96,70,474
2019 96,57,813	2020 96,24,384
2021 96,38,000	2022 96,42,000

2023 **1.02 కోట్లు**

ఆర్డర్లు ఇవ్వక నోటికాడి బుక్కను ఎత్తగొట్టిన్రు

బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇవ్వక నోటికాడి బుక్కను కాంగ్రెస్ నేతలు ఎత్తగొట్టిన్రు. జనతా వస్త్రాలు, ఇందిరమ్మ చీరల పేరుతో అయినా పథకాన్ని కొనసాగించాలి. రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చినట్టే చేనేత రంగానికి కూడా ఇవ్వాలి. కరెంటు సమస్య, బతుకమ్మ చీరలు, బకాయిలు, మార్కెట్ వసతి కల్పన కోసం రాష్ట్రవ్యాప్తంగా పోరాటం చేయాలని నిర్ణయించాం. రాష్ట్ర బడ్జెట్‌లో భారీ బడ్జెట్ కేటాయిస్తామని, నేత కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని రాష్ట్ర చేనేత, జౌళిశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు హామీ ఇచ్చారు. దానిని నిలబెట్టుకోని పక్షంలో ఆగస్టు 7న జాతీయ చేనేత దినోత్సవం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతాం.

-మూశం రమేశ్-పవర్‌లూమ్స్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షుడు

ఈసెట్‌లో 3,511 సీట్లు ఖాళీ

హైదరాబాద్, జూలై 21 (నమస్తే తెలంగాణ): టీజీఈసెట్‌లో అర్హత సాధించిన అభ్యర్థుల అడ్మిషన్ల నిర్వహించిన వెబ్ కౌన్సెలింగ్ ముగిసింది. ఇంజినీరింగ్, ఫార్మసీ కోర్సుల్లో కలిపి మొత్తం 3,511 సీట్లు ఖాళీగా ఉన్నట్టు అధికారులు తెలిపారు. ఈసెట్‌కు 22,365 మంది విద్యార్థులు అర్హత సాధించగా, వారిలో ఈ నెల 17 నుంచి తొలి, చివరి దశల్లో కలిపి 14,212 మంది విద్యార్థులు సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు హాజరయ్యారు. చివరి దశలో 9,646 మందిని ఎంపిక చేసినట్టు అధికారులు తెలిపారు. ఇంజినీరింగ్‌లో 12,785, ఫార్మసీలో 1,180 సీట్లు ఉండగా, 10,454 సీట్లను విద్యార్థులకు కేటాయించారు. ఇంజినీరింగ్‌లో 2,378, ఫార్మసీలో 1,133 సీట్లు ఖాళీగా ఉన్నట్టు అధికారులు తెలిపారు. సీట్లు పొందిన అభ్యర్థులు తప్పనిసరిగా ఆదివారం నుంచి ఈ నెల 24 వరకు ఆయా కాలేజీల్లో రిపోర్టు చేయాలని కోరారు.

సజావుగా సింగరేణి పరీక్షలు

12,045 మంది అభ్యర్థుల హాజరు

హైదరాబాద్, జూలై 21(నమస్తే తెలంగాణ) : సింగరేణి సంస్థలో 272 ఖాళీల భర్తీకి రెండ్రోజులుగా నిర్వహించిన కంప్యూటర్ ఆధారిత పరీక్షలు ఆదివారం సజావుగా ముగిశాయి. శనివారం మూడు షిఫ్టుల్లో నిర్వహించిన పరీక్షలకు 11,724 మంది దరఖాస్తు చేసుకోగా 7,073 మంది, ఆదివారం రెండు షిఫ్టుల్లో పరీక్షలు నిర్వహించగా 6,931 మందికి 4,972 మంది హాజరయ్యారు. మొత్తం 18,665 మందికి హాల్ టికెట్లు జారీ చేయగా 12,045(65శాతం) మంది పరీక్షలు రాసినట్టు అధికారులు వెల్లడించారు.

షోలాపూర్ వ్యాపారి చేతివాటం!

- పట్టీలు కొన్నాడు.. కోట్లకు ఎగనామం పెట్టాడు
- లబోదిబోమంటున్న గద్వాల వ్యాపారులు
- తెలుగు రాష్ట్రాల్లో వంద కోట్లకు పైగా కుచ్చుటోపీ!

గద్వాల అర్బన్, జూలై 21 : ఓ వ్యాపారి కోట్లాది రూపాయల విలువైన పట్టీలు (వెండి నగలు) కొనుగోలు చేసి.. వాటికి డబ్బులు చెల్లించకుండా ఎగనామం పెట్టిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మహారాష్ట్రలోని షోలాపూర్ ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి కొన్నేండ్లుగా పట్టీల వ్యాపారం చేస్తున్నాడు. గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డులోని వ్యాపారుల నుంచి జనవరి, ఫిబ్రవరి నెలల్లో పెద్ద మొత్తంలో పట్టీలను కొనుగోలు చేశాడు. నెలరోజుల్లో డబ్బులు చెల్లించాల్సి ఉండగా కనిపించకుండా వెళ్లిపోయాడు. డబ్బుల కోసం వ్యాపారులు ఫోన్ చేసినా అందుబాటులోకి రాకపోవడంతో వ్యాపారులు షోలాపూర్‌కు వెళ్లి డబ్బులు చెల్లించాలని సదరు వ్యక్తిని నిలదీశారు. 'నా దగ్గర లేవు.. డబ్బులు ఉన్నప్పుడు చెల్లిస్తా' అని నమ్మబలికాడు. నెలలు గడుస్తున్నా.. ఎలాంటి స్పందన లేదు. ఈ క్రమంలో ఆ వ్యక్తి గురించి అసలు విషయం బయటపడింది. ఈ వ్యాపారి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో దాదాపు రూ.100 కోట్లకు పైగా పట్టీలు కొనుగోలు చేసి నగదు చెల్లించకుండా తిరుగుతున్నట్టు తెలిసింది. గద్వాల మార్కెట్‌లో దాదాపు 15 మంది వ్యాపారులకు రూ.5 కోట్ల నుంచి రూ.6 కోట్లు చెల్లించాల్సి ఉన్నది. ఆలాగే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రూ.50 కోట్లు చెల్లించాల్సి ఉన్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. తమ డబ్బులు ఎలాగైనా రాబట్టుకోవాలని వ్యాపారులు రాజకీయ నాయకుల చుట్టూ తిరుగుతున్నారు. తాము అప్పు చేసి వ్యాపారం చేస్తున్నామని, సదరు వ్యాపారి నమ్మి పట్టీలు ఇమ్మితే నిలువునా మోసం చేశాడని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఈ వ్యవహారంలో గద్వాలకు చెందిన ఓ వ్యాపారికి దిక్కుతోచక రూ.1.75 కోట్లు ఇవ్వాల్సి ఉండటంతో తన పరిస్థితి ఏంచేయాలని ఆత్మహత్యాయత్నం చేసుకునేందుకు సిద్ధమైనట్టు తెలిసింది. ఈ ఘటనపై పోలీసులకు వివరణ కోరగా తమ దృష్టికి రాలేదని చెప్పారు.



మంత్రి శ్రీధర్‌బాబుతో మాట్లాడుతున్న 'బాల్' అధినేత గజేంద్ర

700 కోట్లతో అల్యూమినియం టిన్నుల యూనిట్

- 500 మందికి ఉపాధి కల్పించనున్న బాల్ బేవరేజ్ ప్యాకేజింగ్ సంస్థ
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వెల్లడి

హైదరాబాద్, జూలై 21 (నమస్తే తెలంగాణ) : శీతల, శీతల పానీయాలు, పెర్ఫ్యూమ్‌ల పరిశ్రమలకు అల్యూమినియం టిన్నులను సరఫరా చేసే బాల్ బేవరేజ్ ప్యాకేజింగ్ కంపెనీ రాష్ట్రంలో రూ.700 కోట్ల పెట్టుబడితో యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చినట్టు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. దీని ద్వారా 500 మందికి ఉపాధి లభిస్తుందన్నారు. 'బాల్' ఇండియా కార్పొరేట్ వ్యవహారాల అధిపతి గజేంద్ర ఆదివారం సచివాలయంలో మంత్రి శ్రీధర్‌బాబుతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పెట్టుబడుల పూర్తి ప్రణాళికను సమర్పించాలని గజేంద్రను సూచించారు. రాష్ట్రంలో 'బాల్' సంస్థకు అవసరమైన భూమితోపాటు ఇతర మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రానికి టిన్నుల ద్వారా సరఫరా అవుతున్న బీర్లు మహారాష్ట్ర నుంచి వస్తున్నాయని మంత్రి చెప్పారు. రాష్ట్రంలో బీరును టిన్నుల్లో బాట్లింగ్ చేయాలని కంపెనీ నిర్వాహకులతో కొన్ని మార్పులు చేయాల్సి ఉంటుందని, దీనిపై సీఎం రేవంత్‌రెడ్డితోపాటు ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో చర్చిస్తామని చెప్పారు. 500 ఎంఎల్ బీర్ టిన్నులతో ఎక్సైజ్ సుంకం తగ్గి ప్రభుత్వానికి ఏటా రూ.285 కోట్ల ఆదాయం ఆదాయం వస్తుందని తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో బాట్లింగ్ యూనిట్ ఏర్పాటుచేసి కొరకొల కంపెనీ సంసిద్ధత వ్యక్తం చేసిందని, రూ.1000 కోట్లతో ఏర్పాటు చేసే 'బాల్' సంస్థ అల్యూమినియం టిన్నులను సరఫరా చేస్తుందని వివరించారు.

అకౌంట్ల అన్‌ఫ్రీజ్‌పై త్వరలో నిర్ణయం

- బాధితుల వివరాల సేకరణపై సీఎస్‌బీ దృష్టి
- ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసే యోచనలో సీఎస్‌బీ

నమస్తే ఎఫెక్ట్

హైదరాబాద్, జూలై 21 (నమస్తే తెలంగాణ): సైబర్ నేరాల్లో నేరుగా పాల్గొనకపోయినా, నేరస్తుల నుంచి డబ్బులు కోల్పోయినా, ఈ రెండు వర్గాల్లో ప్రత్యక్షంగా ఎలాంటి సంబంధం లేని కొందరు బాధితుల బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ అవుతున్న ఉదంతాలపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో దృష్టి సారించింది. ఎవరో డబ్బులు పంపితే.. ఇంకెవరో పిర్యాదు చేస్తే.. వేరే ఎవరివో బ్యాంకు ఖాతాలు ఫ్రీజింగ్‌కు గురవుతున్నాయి. ఈ కేసులు అధికారులకు ఓ పెద్ద సవాలుగా మారాయి. ఈ మధ్య వెలుగు చూస్తున్నందున వీటి పరిష్కారానికి ప్రత్యేకంగా సెల్‌ను ఏర్పాటు చేయనున్నట్టు సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఉన్నతాధికారులు వెల్లడించారు. ఇటువంటి బాధితుల పక్షాన నమస్తే తెలంగాణ ఆదివారం 'నేరం చేయకున్నా నిందితులే' అనే శీర్షికన ఓ కథనం ప్రచురించింది. దీనిపై వెంటనే స్పందించిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు అకౌంట్ల అన్‌ఫ్రీజ్ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ఈ కథనంలో పేర్కొన్నట్టు ఓ బాధితుడికి స్వయంగా సైబర్ క్రైమ్ పోలీసులే కాల్ చేసి, వివరాలు తీసుకున్నారు. బ్యాంకు ఖాతా అన్‌ఫ్రీజ్ చేసేందుకు తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. దీంతో అనేక మంది బాధితులు నాగరాజు తీరు వేగంగా స్పందించిన 'నమస్తే తెలంగాణ'కు కృతజ్ఞతలు తెలిపారు. క్రెడిట్ కార్డుల ఇన్‌స్టాంట్, ఆన్‌లైన్ బెట్టింగ్, లోన్ యాప్స్, డిస్కౌంట్స్, ఫ్రీ ప్రైజ్, పార్ట్ టైమ్ ఇన్వెస్ట్‌మెంట్స్ పేరిట సైబర్ నేరగాళ్లు వల విసురుతున్నారు. ముగ్గులోకి లాగేందుకు ఎంతోకొంత నగదు ఖాతాల్లో వేస్తున్నారు. ఆలా వచ్చిన నగదును బాధితుల ఖాతాల్లోకి వెళ్తున్నందుకుంటే.. అనుమానాస్పదంగా ఉన్నాయని రిపీట్ చేసిన వెంటనే బ్యాంకులు ఖాతాలను ఫ్రీజ్ చేస్తున్నాయి. తాజాగా ఒక సైబర్ నేరగాడు తన ఖాతాకు వచ్చిన డబ్బును మరొకరి ఖాతాలకు బదిలీ చేయడంతో ఇబ్బందులు తప్పడంలేదు. ఇటువంటి బాధితుల ఫిర్యాదులతో ఒక్కో కేసులో సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు కేసుల వారీగా విచారణ జరిపి అవసరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధమయ్యారు. ఇందుకు సంబంధించి బాధితుల అకౌంట్ల వివరాలు సేకరించే పనిలో పడ్డారు.

విదేశీ విద్యానిధి ఎప్పుడు?

- 7 నెలల క్రితమే ముగిసిన సర్టిఫికెట్ల వెరిఫికేషన్
- ఇప్పటికీ ప్రకటించని లబ్ధిదారుల జాబితా
- బడ్జెట్‌లో రూ.21 కోట్లు కేటాయించినా విడుదల చేసింది మాత్రం రూ.15 కోట్లే
- మార్గదర్శకాల విడుదలలో ఎడతెగని జాప్యం
- విద్యాభ్యాసం ముగుస్తున్నా అందని ఆర్థిక సాయం
- విదేశాల్లో తీవ్ర అవస్థలు పడుతున్న విద్యార్థులు



హైదరాబాద్, జూలై 21 (నమస్తే తెలంగాణ): విదేశీ విద్యానిధి కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు స్కాలర్‌షిప్ ఎప్పుడు అందుతుంది? అని ఎదురుచూస్తున్నారు. అసలు వస్తుందా? రాదా? ప్రభుత్వం ఇస్తుందా? ఇవ్వదా? అని ఆందోళనకు గురవుతున్నారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పూర్తయి 7 నెలలు గడుస్తున్నా, విదేశాల్లో అభ్యాసం పూర్తయ్యేందుకు సమయం దగ్గరపడుతున్నా తమ ఖాతాల్లో స్కాలర్‌షిప్ జమకాకపోవడంతో వారిలో ఆందోళన నెలకొంటున్నది. పీజీ, పీహెచ్‌డీ కోర్సులను అభ్యసించేందుకు వీలుగా గతంలో కేసీఆర్ ప్రభుత్వం జ్యోతిబా పూలే విదేశీ విద్యానిధి పథకాన్ని ప్రవేశపెట్టింది. ప్రతి సంవత్సరం జనవరి (ఫాల్ సీజన్)లో 150 మంది, ఆగస్టు (స్ప్రింగ్ సీజన్)లో 150 మందికి కలిపి మొత్తంగా 300 మందికి రూ.20 లక్షల చొప్పున ఆర్థిక సాయాన్ని అందజేయడంతోపాటు వీసా ఛార్జీలు, ప్రయాణ ఖర్చుల నిమిత్తం గరిష్ఠంగా రూ.50 వేల చొప్పున అందజేసేది. స్కాలర్‌షిప్‌ను ఐదు విడతల్లో ఇస్తారు. ఇక, బీసీ ఓవర్సీస్ పథకం కింద గత ఫాల్ సీజన్‌కి 2,665 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారిలో 2,023 మంది బీసీలు, 642 మంది ఈబీసీ కులాలకు చెందిన అభ్యర్థులున్నారు. వారి సర్టిఫికెట్ల వెరిఫికేషన్ జనవరిలోనే పూర్తయినప్పటికీ స్కాలర్‌షిప్‌నకు ఎంపికైన అర్హుల జాబితా మాత్రం ఇప్పటికీ ప్రకటించలేదు.

విద్యార్థులు, తల్లిదండ్రులు ఇబ్బందులు

కుటుంబ వార్షికాదాయం రూ.5 లక్షలకు మించని విద్యార్థులకు విదేశీ విద్యానిధి పథకం వర్తింపజేస్తున్నారు. అకడమిక్ మార్కులు 60%, జీమ్యాట్/జీఆర్ఈ 20%, టోఫెల్, ఐఈఎల్ట్స్, పీటీఈ పరీక్షల్లో వచ్చిన మార్కులకు 20% వెయిటేజీ ఇచ్చి, ఆ మెరిట్ ఆధారంగా విద్యార్థులకు ఆర్థిక సాయం అందిస్తున్నారు. దీంతో ఆయా అర్హతలున్న విద్యార్థులు తమకు తప్పకుండా స్కాలర్‌షిప్ వస్తుందన్న ధీమాతో విదేశీ విద్యనభ్యసించేందుకు వెళ్లారు. అదే ధీమాతో పలువురు తల్లిదండ్రులు అప్పులు తెచ్చి తమ పిల్లలను విదేశాలకు పంపించారు. ఇక గత ఫాల్ సీజన్‌కు దరఖాస్తు చేసుకుని విదేశాలకు వెళ్లిన విద్యార్థుల్లో పలువురు ఇప్పటికే 2 సెమిస్టర్లను పూర్తిచేసుకోగా.. మరికొందరు త్వరలో మూడో సెమిస్టర్ కూడా పూర్తిచేసుకోనున్నారు. అయినా ప్రభుత్వం ఇప్పటికీ ఆర్థిక సాయం ప్రకటించలేదు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ ఏడాది బడ్జెట్‌లో రూ.21 కోట్లు కేటాయించినప్పటికీ రూ.15 కోట్లను మాత్రమే విడుదల చేసింది. ఆ నిధులను గతంలో ఎంపికైన లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందించేందుకు సైతం సరిపోని పరిస్థితి నెలకొన్నట్టు అధికార వర్గాలు చెప్తున్నాయి.

గత ఫాల్ సీజన్‌కు 2,665 మందికి దరఖాస్తు

పేదింటి బీసీ బిడ్డలు విదేశాల్లో మాస్టర్స్

కొత్త మార్గదర్శకాలు వచ్చేదెప్పుడు?

వాస్తవానికి సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పూర్తవగానే మెరిట్ జాబితాను రూపొందించి స్టేట్ లెవల్ స్క్రీనింగ్ కమిటీకి పంపుతారు. ఆ కమిటీలోని సంబంధిత విభాగం అధికారులతోపాటు, హయ్యర్ ఎడ్యుకేషన్, జేఎన్‌టీయూకు చెందిన సభ్యులు అర్హులను ఎంపిక చేయాల్సి ఉంటుంది. కానీ, ప్రస్తుతం ఫాల్ సీజన్‌కు సంబంధించి మెరిట్ జాబితానే అధికారులు ఇంకా రూపొందించలేదని తెలుస్తున్నది. ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం మార్గదర్శకాలను మార్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సమాయత్తమైనట్టు అధికారులు వెల్లడించారు. ఏటా 300 మందికి కాకుండా అంతకంటే ఎక్కువ మంది విద్యార్థులకు ఆర్థిక సాయం అందించాలని, క్యూఎస్ ర్యాంకింగ్ టాప్-500 యూనివర్సిటీల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఈ పథకాన్ని వర్తింపజేయాలని, పలు నిబంధనలను సడలించాలని సర్కారు యోచిస్తున్నది. అయితే ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలపై ప్రభుత్వం ఇప్పటికీ స్పష్టత ఇవ్వలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకుని మెరిట్ జాబితాను ప్రకటించాలని, పెండింగ్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

బాత్‌రూంలో 3 శవాలు!

> మొదటిపేజీ తరువాయి...

దోటు చేసుకున్నది. నగరంలోని సైనిక్‌పురి కంపెనీ బిజినెస్ హెడ్ ఆర్ వెంకటేశ్ (59) తన భార్య మాధవి (52), కుమారుడు హరి (28)తో కలిసి జెక్ కాలనీలోని ఆర్య ప్రెసిడెన్సీ అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్ నెంబర్ 204లో నివాసం ఉంటున్నారు. హరికి మానసిక స్థితి సరిగా లేకపోవడంతో తల్లిదండ్రులే కుమారుని సపర్యలు చేస్తుంటారు. ఆదివారం ఉదయం కూడా యథావిధిగా తమ కుమారుని స్నానం చేయించేందుకు బాత్‌రూమ్‌లోకి తీసుకెళ్లిన వీరు సాయంత్రం వరకు బయటకు రాకపోవడంతో సమాచారం అందుకున్న నేరేడ్‌మెట్ పోలీసులు అపార్ట్‌మెంట్‌లో ఇతర నివాసితుల నుంచి వివరాలు సేకరించారు. క్లూస్ టీమ్ కూడా రంగంలోకి దిగి ఆధారాలను సేకరించి పనులు చేపట్టింది.

పనిమనిషికి అనుమానం రావడంతో..

పనిమనిషి ఎప్పటిలాగే ఉదయం 11 గంటలు వెంకటేశ్ ఇంటికి వచ్చి కిచెన్‌లో పనులు చేసుకొని వెళ్లిపోయింది. యజమానులు కనిపించకపోవడంతో ఇంటి ఆరుబయట దగ్గరకు వెళ్లి చూడగా.. స్టీల్ బాక్స్ ఇవ్వడంతో సాయంత్రం 4 గంటలకు వెళ్లగా, ఫ్లాట్‌లో ఎటువంటి అలికిడి లేకపోవడంతో అనుమానం వచ్చింది. ఆ తర్వాత 6.30 గంటలకు స్థానిక మహిళ రావడంతో విషయం తెలిసి వెళ్లి చూసినా తలుపు కనిపించలేదు. మాస్టర్ బెడ్‌రూమ్‌లోని బాత్‌రూమ్ తలుపులు తెరిచి చూసేందుకు ప్రయత్నం చేసినా ఆది తెరుచుకోలేదు. వెంటనే నేరేడ్‌మెట్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారొచ్చి తలుపులు బద్దలుకొట్టి చూడగా మగ్గురూ మృతి చెంది కనిపించారు. కార్బన్ మోనాక్సైడ్ వల్లనే మరణించినట్టు ప్రాథమికంగా గుర్తించారు. ఇది చాలా బాధాకరమైన ఘటన అని ఆ ప్రాంత వాసులు విచారం వ్యక్తం చేశారు. కొద్దిరోజులుగా విదేశీ ప్రయాణం చేయాలనుకుంటున్న వెంకటేశ్ అవసరమైన సర్టిఫికెట్లను సిద్ధం చేసుకున్నారు. వీరి మరణానికి దారితీసిన పరిస్థితులపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



వెంకటేశ్, మాధవితో కుమారుడు హరి (ఫైల్)

దిన ఫ్లాట్‌లో మాత్రం గీజర్ గ్యాస్ సిలిండర్ ఆధారంగా నడుస్తుండటంతో విద్యుదాఘాతం జరిగే అవకాశం లేదని తెలుస్తున్నది. పోస్ట్ మార్టం తర్వాత గానీ మృతికి గల కారణాలు తెలిసే వీలులేదని భావిస్తున్నారు. ఘటనాస్థలాన్ని బాలానగర్ డీసీపీ సురేశ్‌కుమార్, ఏసీపీ హనుమంతరావు పరిశీలించారు.

హితోపదేశం

శుభప్రదం.. శంఖనాదం

హిందువుల వేడుకలు, సంస్కారాలు, పూజలు, శుభ సందర్భాల్లో శంఖాన్ని పూరించడం ఆనాదిగా కొనసాగుతున్నది. దీనివల్ల దేవుడి ఆశీస్సులు అందుతాయని విశ్వసిస్తారు. శ్రీమహావిష్ణువు చేతిలో పాంచజన్యం అనే శంఖం ఉంటుంది. మహాభారత యుద్ధానికి ముందు శ్రీకృష్ణభగవానుడు పాంచజన్యాన్ని పూరిస్తారు. అలా అధర్మం మీద యుద్ధం ప్రకటించడానికి శంఖం పూరించడం అనేది ఓ సంకేతంగా మారిపోయింది. ఇక ఆయుర్వేదం ప్రకారం శంఖాన్ని ఊదడం శరీరంలో వాత, కఫ దోషాలను సమతూకంలో



ఉంచుతుంది. శ్వాసను నియంత్రించడం ద్వారా ఇది మన శరీర శక్తిని సమన్వయపరుస్తుంది. దీంతోపాటు శంఖనాదం పరిసరాలను శుద్ధిచేస్తుంది. సానుకూల శక్తి తరంగాలను ఉత్పత్తి చేసి ప్రతికూలతలను తొలగిస్తుంది.

ప్రయోజనాలు

- శంఖనాదంతో ఆరోగ్య ప్రయోజనాలు పొందడానికి సరైన పద్ధతిలో, దాన్ని తగిన విధంగా ఉపయోగించాల్సి ఉంటుంది.
- మొదటగా శంఖాన్ని మీరు బాగా ఉపయోగించే చేతితో గట్టిగా పట్టుకోవాలి. గాలి ప్రవాహాన్ని నియంత్రించేలా పట్టు ఉండేలా చూసుకోవాలి. రెండో చివరను పైకి ఎత్తి ఉంచాలి.
- తర్వాత ముక్కుతో ఊపిరితిత్తులు పూర్తిగా నిండిపోయేలా దీర్ఘంగా శ్వాసించాలి. ఇది మీకు శంఖాన్ని పూరించేందుకు తగిన గాలిని సమకూరుస్తుంది.
- ఆ తర్వాత మొదటి కొనను పెదవులకు ఆనించి ఊదడం ప్రారంభించాలి. అయితే గాలి ఊదే క్రమంలో గాలిని మీ బుగ్గల నిండా నింపడం వద్దు. ఊపిరితిత్తుల నుంచి శంఖంలోకి వెళ్లేలా చూసుకోవాలి.
- ఇలా నెమ్మదిగా, స్థిరంగా ఊదుతూ శంఖనాదాన్ని పెంచుతూ పోవాలి. ఈ క్రమంలో ఊపిరితిత్తులు, ముఖం కండరాల మీద ఒత్తిడి పడకుండా చూసుకోవాలి.
- శంఖం ఊదేటప్పుడు స్థిరమైన లయ, దీర్ఘమైన శ్వాస కొనసాగేలా చూసుకోవాలి. ఇలా చేస్తే నాదంలో నాణ్యత ఉంటుంది. మనసుకు ప్రశాంతత చేకూరుతుంది.
- ఇలా రోజూ సాధన చేస్తే ఊపిరితిత్తుల సామర్థ్యం పెరుగుతుంది. శ్వాస ప్రవాహం తంగా ఉంటుంది. మానసిక ఆరోగ్యం సమకూరుతుంది.
- ఇక శంఖాన్ని పూరించేటప్పుడు నోటిద్వారా శ్వాసించకూడదు. ముక్కు ద్వారానే శ్వాసించాలి.

జాగ్రత్తలు

- చిన్నపిల్లలు తమంతట తాముగా శంఖనాదం చేయకూడదు. పెద్దల నుంచి నేర్చుకున్న తర్వాతే శంఖం ఊదాలి. సరిగ్గా చేయకపోతే దయాఫ్రం (ఉదర వితానం), కర్ణభేరి మీద ప్రతికూల ప్రభావం పడుతుంది.
- అంతేకాకుండా హెర్నియా (వరిబీజం) సమస్య ఉన్నవాళ్లు, అధిక రక్తపోటు ఉన్నవాళ్లు కూడా సుదీర్ఘకాలం పాటు శంఖనాదం చేయకూడదు.

...✍ శ్రీ

ఇరుగు పొరుగు

'**పొరుగున** ఉన్న బంధువులు, అపరిచితులైన పొరుగువారు, పక్కనున్న మిత్రులు, బాటసారులు, మీ అధీనంలో ఉన్న దాసదాసీ జనం పట్ల ఉదారబుద్ధితో వ్యవహరించండి' అంటుంది ఖురాన్. ఈ వాక్యం మన పొరుగువారితో సాన్నిహిత్యంగా, సత్సంబంధాలను కలిగి ఉండాలని బోధిస్తుంది.



ఇరుగుపొరుగు వారు ఏ మతానికి చెందినవారైనా సత్సంబంధాలు కలిగి ఉండాలని ఖురాన్ ఉద్బోధ. 'అతను విశ్వాసి కాదు, దైవసాక్షిగా అతను విశ్వాసి కాదు' అన్నారు దైవప్రవక్త. 'ఎవరు?' అని అడిగారు అక్కడున్నవారు. 'పొరుగువారికి అశాంతి కలిగించే వాడు' అని ప్రవచించారు.
'జిబ్రీల్ (అస్సలాం) పొరుగు వారిపట్ల మంచిగా ప్రవర్తించాలని ప్రతినిత్యం నాకు తాకీదు చేసేవారు. చివరికి ఇరుగుపొరుగు వారిని వారసత్వం వారసులుగా ప్రకటిస్తారేమో అని నాకు అనుమానం కలిగేది' అని ముహమ్మద్ ప్రవక్త చెప్పారు. 'అబూజర్ నువ్వు ఎప్పుడైనా కూర వండినప్పుడు అందులో కాస్త నీళ్లు ఎక్కువ పొయ్యి, పొరుగువారిని కూడా కలుపుతూ ఉండు' అని పేర్కొన్నారు. ఒకవ్యక్తి ముహమ్మద్ (స) దగ్గరికి వచ్చి 'ఫలానా స్త్రీ ఎన్నెన్నో నమాజులు చేస్తుంది, ఉపవాసాలు పాటిస్తుంది. దానధర్మాలు చేస్తుంది. చాలా ఖ్యాతి పొందింది కూడా. అయితే ఆమె నోటి మాట ద్వారా పొరుగు వారిని కష్టపెడుతుంది' అని చెప్పాడు. దానికి మహాప్రవక్త (సఅసం) 'ఆమె నరకానికే పోతుంది' అని పలికారు. తిరిగి ఆ వ్యక్తి 'దైవప్రవక్తా, మరో మహిళ జకాత్ అదుగా నఫిల్ రోజాలు పాటిస్తుంది. అతి స్వల్పంగానే నఫిల్ నమాజులు ఆచరిస్తుంది. పాలజున్ను ముక్కలు కొన్ని మాత్రం దానం చేస్తుంది. కానీ, తన మాటతో పొరుగువారిని ఏనాడూ కష్టపెట్టదు అని చెప్పుకొంటారు' అన్నాడు. ఇది విని మహాప్రవక్త (సఅసం) 'ఆమె స్వర్గ నివాసి' అని సెలవిచ్చారు. ఒకవేళ ఇరుగుపొరుగుతో సంబంధాలు చెడితే వెంటనే వాటిని సరిదిద్దుకోవాలి. వాటిని పునరుద్ధరించుకోవాలి. ఇరుగుపొరుగు విషయంలో తమవల్ల జరిగిన పొరపాట్లకు, తప్పులకు వారిని క్షమాపణ కోరాలి.

...✍ ముహమ్మద్ ముజాహిద్
96406 22076

వేద పురాణేతిహాసాల పుట్టిల్లు భారతదేశం. ఈ దేశంలో జన్మించిన ప్రతి మనిషి ఎప్పుడో ఒకప్పుడు ఏదో ఒక రీతిన వేద పురాణేతిహాసాలలోని కథలను, జ్ఞానాన్ని మననం చేసుకుంటూ ఉంటాడు. ఆ జ్ఞానంతో మంచిచెడులను విశ్లేషించుకుంటాడు. ఆయా పాత్రలను తలచుకుని.. అలా ఉండకూడదు, ఇలా ఉండాలి అని అనుకుంటాడు. అనుకున్నది ఎంతవరకు ఆచరిస్తాడంటే కాలధర్మానికి కట్టుబడి మాత్రమే మనిషి జీవించగలుగుతాడు. కానీ, అనుకున్నదంతా ఆచరించి.. ఆ ఆనందంతో జీవించలేడు. ఈ నేపథ్యంలో వేదాలు ప్రభు సమ్మితాలని, శాస్త్రాలు మిత్ర సమ్మితాలని, కావ్యాలు కాంతా సమ్మితాలని పండితులు చెప్పారు. ఆ దృష్టితోనే వాటిని చదివితే బాగుంటుందని అన్నారు. అనడం వరకు బాగానే ఉంది కానీ అందరి దృష్టి ఒకే విధంగా ఉండదు. ఒకే విధంగా ఉందామన్నా కాలం ఉండనివ్వదు. ఇది జగమెరిగిన సత్యం.



కల్కి కలి కర్ణుడు

"భాగవత ప్రియులు విష్ణుమూర్తి పదో అవతారం కల్కి అవతారం అంటారు. కొంచెం భాగవతాన్ని అధ్యయనం చేసినవారు కపిలుడు, యజ్ఞుడు వంటి అవతారాలను కలిపి విష్ణుమూర్తి 21 అవతారాలను ధరించాడని చెబుతారు. ఇంకా వేద పురాణేతిహాసాల మూలాల్లోకి వెళ్లినవారు విష్ణుమూర్తి రకరకాల 45 అవతారాలను ఎత్తి దుష్ట శిక్షణ చేశాడని వివరించారు. కలియుగాంతంలో కల్కి అవతరించి దుష్టశిక్షణ చేస్తాడని పురాణాలు చెబుతున్నాయి."

సరం కోసం కర్ణుడిని తన దగ్గరకు తీసుకున్న కలి అంశ అన్న ద్వాపరయుగ సంతార రారాజు సుయోధనుడు.

ఈ సృష్టిలో ఎనభై నాలుగు లక్షల జీవరాశులు ఉన్నాయని, అందులో మానవ జన్మ అతి పవిత్రమైనదని పండితులు అంటారు. అన్ని రకాల జీవరాశులను అందరూ చూశారా? అంటే ఏడు లక్షల జీవుల రూపాలు భూమ్మీద, ఏడు లక్షల జీవుల రూపాలు నీటిలో, ఏడు లక్షల జీవుల రూపాలు అగ్నిలో, ఏడు లక్షల జీవుల రూపాలు గాలిలో అంటూ లెక్కలు చెబుతారు. అందరూ అన్నీ చూడలేరు అన్నది ఎంత నిజమో గతమంతా అజ్ఞానం, కాలక్షేప పురాణం అనుకోవడం తప్పు అన్నది అంతే నిజం.
వేదపురాణ ఇతిహాసాలు అనగానే మనకు ముందుగా వాల్మీకి రామాయణం, వ్యాసుని మహాభారతం, భాగవత కథలు గుర్తుకువస్తాయి. అవి అందులోని పాత్రలు కండ్ల ముందు కదలాడతాయి. మానవ జీవన కుటుంబ చదరంగ రూపమే రామాయణం. అది స్వార్థ నిస్వార్థ త్యాగ ఆధ్యాత్మికతల సుందర సమ్మిళితం అని రామాయణం గురించి కొందరంటే, మానవ జీవితమే ఒక మహాభారతం.. అది మంచి చెడుల రెంటి నడుమ నిత్య ఘర్షణం అని మరికొందరు అన్నారు.

పూర్వజన్మ... పునర్జన్మ

రామాయణ భారతాల్లోని పాత్రలు ఏయే సుర రాక్షసాది అంశలతో జన్మించారో కూడా ఆయా పురాణ ఇతిహాసాల్లో చెప్పడం జరిగింది. ఇలా చేయడం వల్ల పునర్జన్మల మీద నమ్మకం పెంచడం ఒక ఎత్తయితే, ఆయా పురాణ పురుషులు గత జన్మలో ఎలాంటివారో తెలియడం వల్ల ఆ కాలంలో వారివారి గుణగణాలు ఎలాంటివో కొన్ని అంచనా వేసే అవకాశం ఉంటుంది. గత జన్మ వాసనల ప్రభావంతో వారు అలా ప్రవర్తించారు, ఇలా ప్రవర్తించారు అనుకోవడానికి అవకాశం ఉంటుంది. రామాయణంలో సూర్యుడి అంశతో సుగ్రీవుడు జన్మిస్తే, ఇంద్రుడి అంశతో వాలి జన్మించాడు. అదే భారతంలో సూర్యుడి అంశతో కర్ణుడు జన్మిస్తే, ఇంద్రాంశతో అర్జునుడు జన్మించాడు. విష్ణువు శ్రీరాముడిగా అవతరించి సుగ్రీవుడిని కాపాడాడు. అదే విష్ణువు శ్రీకృష్ణుడిగా ఇంద్ర అంశతో జన్మించిన అర్జునుడికి అండగా ఉన్నాడు. కృష్ణార్జునులే నరనారాయణులుగా పేరుగాంచారు.

మన కోణంలో చూడొద్దు

ద్రోణునికి కామక్రోధాలు కలగలిసిన అశ్వత్థామగా జన్మించాడని మహాభారతంలోని ఆదిపర్వం తృతీయ ఆశ్వాసంలో ఉంటే, రుద్రుడి అంశతో అశ్వత్థామ జన్మించాడని మరోచోట ఉంది. ఏదేమైనా అశ్వత్థామ మనసులో కామక్రోధాలతో కూడిన రుద్రత్వం ఉంటుంది. ఇలా మన వేద పురాణేతిహాసాలు ఆయా పురాణపాత్రలు అలా ప్రవర్తించడానికి గల కారణాలను స్పష్టంగా వివరించాయి. ఆ తర్వాత కర్మల కదిలించేవిలు పురాణ కథలను, పురాణ పాత్రలను అన్నికోణాల్లో పరిశీలించి వాటిని విశ్లేషించకుండా పురాణపాత్రల గుణగణాలను తమతమ భావజాలానికి అనుగుణంగా మార్చేశారు. పురాణపాత్ర గుణాలను మార్చడం వల్ల సమాజానికి అది దూరమవుతాయి తప్పించి వారు గొప్ప అనుకున్న పురాణ పురుషుడు.. సమాజానికి ఏ మేలూ చేయడు.

ఎవరికి వారే గొప్ప

ఇక పురాణపాత్రలలో ఎవరు గొప్ప అంటే... నిజం చెప్పాలంటే ఎవరికి వారే గొప్ప! ఈ సృష్టిలో ఆది నుంచి అంతం వరకు కర్మఫలమే మనిషిని నడిపిస్తుంది. అయితే సామాజిక బాహ్య జీవితంలో పలు మనిషి తనను తానే మరిచిపోతుంటాడు. ఏది మరిచిపోయినా, ఏది గుర్తున్నా మనిషి తన కర్మఫలాన్ని అనుభవించక తప్పదు. రాక్షస వంశానికి చెందిన రావణుకుంభకర్ణ విభీషణులు ముగ్గురూ వేద వేదాంగాలు చదువుకున్న వారే. ధర్మం తెలిసిన వారే. కానీ ఎన్ని సమస్యలు వచ్చినా, ఎన్ని నిందలు మీదపడినా ధర్మం తప్పనివాడు విభీషణుడు ఒక్కడే. మిగతావారు తమ వ్యసనాలకు, తమ అలోచనలకు ప్రాధాన్యమిచ్చి తాము చేసే పనుల్లోనే ధర్మం ఉందని దర్ప వక్రీకరణ చేస్తూ కడకు కాలగర్భంలో కలిసిపోయారు. అందుకే అతి బలమైనది విధి అని అంటారు. దాని ముందు దైవ నిందా చేసినవారు సహితం తలవంచాల్సిందే.

ద్వాపరంలో కలి అంశ

ద్వాపరయుగం అంశతో శకుని జన్మిస్తే, కలి అంశతో దుర్యోధనుడు జన్మించాడని మహాభారతం చెబుతున్నది. సుయోధనుడి ప్రాణ స్నేహితుడు కర్ణుడు. సూర్య భగవానుడి అనుగ్రహంతో కుంతీ కుమారికి కానీనుడిగా కర్ణుడు పుడితే, గాంధారి గర్భంలో కాకుండా వ్యాస భగవానుని నేతి సంరక్షణ పొందిన గాంధారి గర్భ పిండంలో మొదటి పిండం నుంచి కలి అంశతో దుర్యోధనుడు జన్మించాడు. సూర్య భగవానుక్షి సూర్య నారాయణుడు అని అంటారు. వ్యాసుడు వ్యాసో నారాయణో హరిః అంటారు. అంటే సుయోధనకర్ణుల పుట్టుకలో ఏదో ఒక రీతిన నారాయణుడి ప్రమేయం ఉందని వారి జన్మ మూలాల్లోకి వెళితే తెలుస్తుంది. ఇక నర నారాయణులే అర్జున, కృష్ణులు అని తెలిసిందే. కాల ధర్మాన్ని, యుగధర్మాన్ని బాగా తెలుసుకుని కష్ట నష్టాలను, సుఖశాంతులను, దీరదోషణులను సమానంగా స్వీకరించిన వారు పాండవులు. కలి అంశతో ద్వాపరయుగంలో జన్మించిన యుగధర్మాన్ని, తదితర ధర్మాలను అనుసరించక తన అవ

యుగధర్మం కాలధర్మం

"ఈ సృష్టిలో మనిషిని పోలిన మనుషులు ఏడుగురు ఉంటారంటారు. కానీ, ఒకే రకం కలిగిన మనుషులు ఏడుగురు ఉంటారని ఎవరూ అనరు! అయితే వేద పురాణేతిహాసాల ధర్మం మీద అభిమానం ఉన్నవారు సహితం కొందరు నువ్వు అలా ఉండాలి, నువ్వు ఇలా ఉండాలి అంటూ ఉంటారు. అది అసాధ్యమని మన పురాణ లెక్కలే చెబుతున్నాయి. ఎలాగంటే సత్యయుగంలో ధర్మం నాలుగు పాదాల మీద నడిచేది. త్రేతాయుగంలో మూడు పాదాల మీద నడుస్తుందంటారు. అదే ద్వాపరయుగంలో రెండు పాదాల మీద నడిస్తే కలియుగంలో ధర్మం ఒంటి పాదం మీద కుంటుతుందని పురాణాలే చెబుతున్నాయి. మూడు పాదాల ధర్మం ఉన్న త్రేతాయుగంలో శ్రీరాముడు ఉన్నాడు కాబట్టి సీతమ్మను అగ్నిప్రవేశం చేయమన్నాడు. అదే నాలుగు పాదాల ధర్మం ఉన్న సత్యయుగంలో ఉండి ఉంటే, సీతమ్మను అగ్నిప్రవేశం చేయమనేవాడు కాదు. తన అగ్నిదేవుని నడుమ నిలబడేవాడు అన్న ధర్మసూక్ష్మాన్ని ఎవరికి తెలుసు? ఇది తెలియకుండా రాముడు సీతమ్మను ఎందుకు అగ్నిలోకి దూకమన్నాడు? సీతమ్మ ఎందుకు అగ్నిలోకి దూకాలి నరేదు? వంటి నిందలు వేస్తే ప్రయోజనం శూన్యం. యుగధర్మాన్ని బట్టి కాలధర్మం నడుస్తుంది. కాలధర్మాన్ని అనుసరించి మనిషి నడవాలి. అంతే!"

కర్ణుడు మహావీరుడా?

తన మనుగడ కోసం తనని ఆదరించిన రారాజు దుర్యోధనుడి కోసం ద్యూతసభయగ ధర్మాన్ని విస్మరించాలని అనుకున్నాడు కర్ణుడు. ఇక గాడు ద్రౌపది వస్త్రాపహరణ సందర్భంలో ద్రౌపదిని పట్టుకోవడం, ఏకవస్త్ర అయితేనేమి? వివస్త్ర అయితేనేమి? అని అంటాడు. అలా అనడం ద్వాపరయుగ ధర్మం కాదు. కలియుగ ధర్మం. కలి అంశ గల దుర్యోధనుడి ప్రభావం వల్ల అతను అలా అన్నాడు. నాలుగు రోజుల స్నేహం చేస్తే వారు వీరవుతారంటారు కదా? కర్ణుడు తనకు దుర్యోధనుడు ప్రాణ స్నేహితుడూ ఉన్నాడన్న అహంకారంతోనే నిండు సభలో ద్రౌపదిని అంతమాట అనగలిగాడు. ఇక వ్యాసభారతం చదివితే కర్ణుడు మహావీరుడు అనిపించదు. కర్ణుడు ఉత్తర గోగ్రహణ సమయంలో ఓడిపోవడమే కాదు, తన తలకుచ్చులు ఉత్తర కుమారుడు కోసుకుపోతున్నా ఏం చెయ్యలేక పోయాడు. ఇక మహాభారత యుద్ధంలో అభిమన్యుడి చేతిలోనూ, భీమసేనుడి చేతిలోనూ నాలుగు దెబ్బలు తిని పారిపోయి మళ్లీ కొంత సమయం ఆయుధం యుద్ధానికి వచ్చాడు. బాగా మధువు తాగి సమరానికి వచ్చాడని కొందరంటారు. రెండు పాదాల మీద ధర్మం నడిచే ద్వాపరయుగంలో కర్ణుడు ఉన్నను దుశ్శాసనుడు అతను మిత్రధర్మాన్ని అనుసరించి మంచి అయినా చెడైనా ఇంతే అంటూ దుర్యోధనుడి దగ్గరే ఉండి చివరి సమరంలో ప్రాణం విడిచాడు. అతను అలా చేయడానికి ప్రధాన కారణం అతను ఉన్న ద్వాపరయుగ ధర్మం.


అవసరమే రారాజు ప్రాణం

ఇక దుర్యోధనుడు కర్ణుడిని అవసరానికి ఉపయోగించుకోవాలని అనుకున్నాడు, కానీ కర్ణుడు తన ప్రాణ స్నేహితుడుగా భావించాడు. కర్ణుడు ఒకసారి యుద్ధరంగంలో ఓడిపోయి పుడు దుర్యోధనుడు ద్రోణుడి ముందు కర్ణుణ్ని నిందిస్తాడు. అతనిలోని కలి అంశ అతనికి ఆ పని చేయించింది. రెండు పాదాల మీద ధర్మం నడిచే ద్వాపరయుగంలో పుట్టి రమారమి 128 ఏండ్ల వయస్సు ఉన్న దుర్యోధనుడు చెయ్యరాని తప్పులెన్నో చేశాడు. 80 ఏండ్ల ప్రాయంలోనే చనిపోయాడు అని కొందరు అంటారు. ఏదిఏమైనా కలి అంశతో ఉన్న దుర్యోధనుడికి తాను ప్రాణ స్నేహితుడిని భావించాడు కర్ణుడు. కానీ, దుర్యోధనుడు మాత్రం అలా అనుకోలేదు. అదే అతనిలోని కలి అంశ ప్రభావం. ఏదేమైనా కొందరు కర్ణుడు జ్ఞానంలో గొప్ప అనుకుంటే... కోతలు కోయడంలో, మతిమరుపులో మహాగొప్ప అని చెప్పారు. అయినా శాస్త్ర విజ్ఞానం ప్రకారం శాపాలు వరాలు తీసే పక్షాన పెడితే అతడాయడు మతిపరుపును పెంచడమే కాదు ఆయుష్షును తగ్గిస్తుంది అన్న సత్యం కలి ప్రాణ స్నేహితుడు కర్ణుడిలో కనిపిస్తుంది.

...✍ వాగుమూడి లక్ష్మీ రాఘవరావు
98494 48947

మీరు ఎవరికైనా గురువుగా ఉన్నారా?

మాతృభావన, పితృభావన ఉన్నట్టే, మనలో ప్రతి ఒక్కరిలోనూ కొంత గురుభావం కూడా ఉంటుంది. తెలిసో, తెలియకో మీరు ఎవరో ఒకరికి గురువుగా ఉంటున్నారు. మీరు సలహాలు ఇచ్చారు, ప్రజలకు మార్గనిర్దేశం చేశారు. వాటికి మీ ప్రేమను, అభిమానాన్ని అందించారు. ఇంతకూ (జీవితంలో) గురువు పాత్ర ఏమిటి?



గురువుగా ఉండటం అంటే, ఏ ప్రతిఫలమూ ఆశించకుండా ఇతరుల ఎదుగుదలకు, అభివృద్ధికి మీరు చేయగలిగినదంతా చేయడం. మీ మనసులో స్పష్టత తో, స్వార్థమైన హృదయంతో వేరేదీ ఒక్కరికైనా మీరు ఈ విధంగా సహాయం చేశారా? గురువుగా మీ పాత్రను పోషించారా? ఏమరపాటుగా అంతే ప్రతిఫలమూ ఆశించకుండా వారికి మార్గం చూపుతున్నపుడు, గురుతత్వం మీద్వారా పనిచేస్తున్నదని గుర్తించండి. పరమాత్మ, ఆత్మ, గురువు– వీరి మధ్య భేదం లేదు. అందుకు ఒక్కటే.
లౌకికమైన కోరికలను తీర్చడం గురువు పని కాదు. మీ అసలైన లక్ష్యం ముక్తి. దానిని చేరేది దృష్టి ఉంచి వినడమే స్వస్వరూపం ఈ లౌకిక అవసరాలన్నీ ఏమాత్రం భారం పడకుండానే సమకూరుతాయి. ఆ లక్ష్యాన్ని చేరుకునేందుకు గురువు లేనిదే సాధ్యం కాదు. గురువు మాత్రమే మీలోని అంతఃసామర్థ్యాన్ని, అంతర్జ్యోతిని గుర్తించేలా చేయగలడు.

ఉపనిషత్తుకు అసలైన అర్థం

గురువు జ్ఞాన స్వరూపుడు. సంస్కృతంలో, ఉపనిషత్ అంటే గురువుకు దగ్గరగా కూర్చోవడం, ధ్యానం పూర్తిగా గురువుపైనే ఉండటం. పరిమితమైన (జ్ఞానం) అనంతత్వానికి దగ్గరగా చేరడం. తెలిసిన (పరిమితమైన) జ్ఞానం, తెలియని (అపరిమితమైన) జ్ఞానాన్ని చేరుకోవడం. నిజమైన జ్ఞాన మార్గంలో నడిచిన అనేకమంది మహాత్ములు శరణాగతితో, భక్తితో జీవితపు అత్యున్నత లక్ష్యాన్ని చేరుకోవడం సాధ్యమని మనకు నిరూపించారు. వారి జీవితాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తున్నాయి. గురుశిష్యుల మధ్య తరతరాలుగా జరుగుతున్న సంభాషణలే ఉపనిషత్తులు. విశ్వంలో అనేక స్థాయిలలో వైరుధ్యాలు ఉన్నాయి. ఈ వైరుధ్యాల నేపథ్యంలో, జ్ఞాన స్వరూపుడైన గురువును మానసికంగా దగ్గరకు చేర్చడం ఎవరికైనా ఎలా సాధ్యం?

మూడు రకాలైన శాంతి

ఇందుకోసం మొదటగా మనం శాంతిని ఆవాహన చేస్తాం. శాంతి ఉన్నప్పుడే విద్యార్థులు జ్ఞానానికి చేరువ అవుతారు. అవమానం, సందేహం అంటే, (గురుశిష్యుల మధ్య) జ్ఞానం ప్రసరించలేదు. కాబట్టి ఉపనిషత్తులన్నీ మూడు రకాలైన శాంతిని కోరే ప్రార్థనతో ప్రారంభమవుతాయి. 'ఓం శాంతి, శాంతి, శాంతి'– మనం భౌతిక స్థాయిలో, ఆలోచనలు, భావోద్వేగాల్లో, చివరకు అంతరంగంలో శాంతిని పొందుతాం. పరమాత్మ మనలను రక్షించి, జ్ఞానాన్ని ప్రసాదించుగాక. మనం ఒకరినొకరు ద్వేషించుకోకుండా, శాంతిగా కలిసి ఉందుము గాక.

దేవుడికి నువ్వు కావాలి

భగవంతుడికి కన్నా భక్తుడు ఉన్నతుడు. నిజానికి, గురు శిష్యులు ఇద్దరూ భగవత్ స్వరూపాలే. భక్తుని కీర్తిని గానం చేయడానికి, తద్వారా భక్తుని స్థాయిని పెంచేందుకు భగవంతుడే స్వయంగా దిగివస్తాడు.
తండ్రి తన కొడుకును తన కంటే ఎత్తుగా భుజంపై ఎక్కించుకుని చూసుకున్నట్లుగా ఆనందిస్తాడు. హనుమంతుడు... శ్రీరాముడికంటే బలవంతుడని కాకపోతే, శ్రీరాముడికి ఎలా సహాయం చేసేవాడు? కాబట్టి, హనుమంతుడు శ్రీరాముడికి సహాయం చేశాడు, కానీ తాను శ్రీరాముడికి సహాయం చేస్తున్నాననే గర్వానికి ఎన్నడూ లోనుకాలేదు. అలాంటి భావనలు కేవలం భ్రమ మాత్రమేనని, తనకున్న బలం శ్రీరాముడి నుంచే వచ్చిందని హనుమకు తెలుసు. అదే విధంగా, దేవుడు కూడా మీ సహాయాన్ని కోరుకుంటున్నాడు. భగవంతుడికి పనిచేసేవారు సమాజహితం కోసం పనిచేస్తారు. అలా పనిచేసేవారి కోసం భగవంతుడు చింత పడతాడు. భగవంతుడికి సేవ, సమాజ శ్రేయస్సు కోసం పనిచేయడం అనేది మీలో దైవత్వం ఉందన్న చిరునామాని సూచిస్తుంది. దీన్ని గుర్తించడం, మీ జీవితంలో మీకు లభించిన వాటన్నిటికీ కృతజ్ఞత ఉండటం... ఈ ఎరుకకు, ఈ జ్ఞానాన్ని సంరక్షించే గురు పరంపరకు కృతజ్ఞతలు సమర్పిస్తూ, చేయగలిగే ఉత్తమమే గురు పూర్ణిమ.

...✍ గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్

క్రైస్తవ సందేశం

ప్రేమించి చూడు

'**నీవలె** నీ సాటి మనిషిని ప్రేమించాలి' అంటాడు ప్రభువు. మనిషి మనం ఎంత ప్రేమగా చూసుకోగలమో, అంతే ప్రేమతో పక్కవారిని చూడాలి అనేది దాని అర్థం తెలిపే మాట. ఇతరులతో చాలా కష్టం. అయితే ప్రేమ ఒకటే దాన్ని కుదిర్చే తప్పక నెరవేరేలా చేయగలదు. ప్రేమ ఉంటే సాధ్యం కానిది ఏముంది? ప్రేమగా కోరితే ప్రేమతోనే మనిషిని చూడాలి. మనిషిలో దేవుణ్ని చూసినప్పుడు, ప్రతి మనిషిలోనూ దేవుణ్ని చూడగలిగితే నమ్మినప్పుడు, అదే దేవుడు నీలో కూడా ఉన్నాడని నీవు నమ్మినప్పుడు.. తోటి మనిషి ఓ శత్రువుగా ఎందుకు కనిపిస్తాడు? అందరిలోనూ ప్రేమమయుడైన దేవుడు ఉన్నాడన్న భావన కలిగితే, ఒకరు మరొకరిని ద్వేషించలేరు, హింసించలేరు. ఒకరు మరొకర్ని దోచుకోలేరు. అత్యాచారాలు, అక్రమాలకు తావుండదు. నిర్భయంగా చూసే మనసు భయపడదు. పొరుగువానికి మనిషి అంతటి భయము ఉండదు. ఇలాంటి మనిషిని ఎవరు ద్వేషిస్తారు? అయితే మనిషి మనిషితో సఖ్యత లేదు, కాబట్టి ఏదో ఒక కారణంగా మనిషిని ద్వేషిస్తాడు. కారణం మనం ఆలోచించని లోపమే. అక్కడ ఒక జంతువు, ఒక మనిషి. ఇక్కడ కలిసి జీవిస్తున్నప్పుడు ఒక మనిషి మరో మనిషితో భయపడుతుంటాడు. కేవలం ప్రేమ లోపమే కారణం. అహంకారం, సొంతభావ ద్వేషం మానవత్వం కాదని అందరు అంగీకరిస్తారు. అందుకే ప్రభువు 'నీ దేవున్ని ఆరాధించు, పక్కవారిని ప్రేమించు, దైవారాధన ప్రేమమార్గంతోనే' అని బోధించాడు.

...✍ ప్రొ॥బెర్నార్డ్ రాజు, 98667 55024